www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 26- 11 - 2024 | సంపుటి : 21 | సంచిక : 68 | పేజీలు : 12 + 12 వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

ఇటీవల వెల్గటూరులోని సదరు మిల్లులో అన్‌లోడ్ అవుతూ కెమెరాకు చిక్కిన రేషన్ బియ్యం

సర్కారు సొమ్ము లూటి

అక్షరాల కోటి

రేషన్ మిల్లు.. మళ్లీ మొదలు

- వెల్గటూరులో ఓ మ్యాజిక్ మిల్లర్
- ఎస్కేఇల బాకీని రేషన్ బియ్యంతో భర్తీ
- ఏవైతేనేం లెక్క నింపితే చాలన్నట్లుగా అధికారులు

జగిత్యాల నవంబరు 25(నినాదం):

ఆసక్తిలేని పిల్లాడిని బలవంతంగా బడికి పంపినట్లుగా మారింది జగిత్యాల జిల్లా సివిల్ సప్లై అధికారులతీరు. జిల్లాలో జరుగుతున్న రేషన్ అక్రమాలను అరికట్టే ఎన్ని అవకాశాలు వచ్చినా తగిన ఆసక్తి చూపటంలేదు. మిల్లుల్లో రేషన్ బియ్యాన్ని స్మగ్లింగ్ చేస్తన్నట్లు పలుమార్లు స్పష్టమైన ఆధారాలు లభించినా పూర్తిస్థాయి చర్యలకు మొగ్గుచూపకపోవటమే పై వాదనకు ఊతమిస్తోంది. పోలీసులు,విలేకర్లు మొదలగు ఎవరో ఒకరి ద్వారా సమాచారమందితేతప్ప సంబంధిత బాధ్యులు చొరవచూపటంలేదు. సొంత శాఖ అధికారులు స్వతాగా సదరు దందాను పట్టుకున్న సందర్భాలు చాలా అరుదనేది అక్షరసత్యం. కొద్దిరోజుల క్రితం జిల్లాలోని వెల్గటూరు,జగిత్యాల కేంద్రాల్లోని ఘటనలే దీనికి తార్కానంగా నిలిచాయి. ఆయా ప్రాంతాల్లోని పలు మిల్లుల్లో రేషన్ బియ్యం స్మగ్లింగ్ జరుగుతున్నట్లు స్పష్టమైన టెక్నికల్ ఆధారాలు లభించినా వాటి ఆధారంగా విచారణ చేయకపోవటం,వారిపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవటం పలు ఆరోపణలకు తావిస్తోంది.

పూర్తి స్థాయి విచారణ లోపంతోనే .....

వెల్గటూరు కేంద్రంనుండి కల్లెడకు వెళ్లే దారిలో గల ఓ రైస్ మిల్లు పూర్తి రేషన్ మిల్లుగా మారింది. బాహాటంగా రేషన్ స్మగ్లింగ్ చేస్తూ మీడియా కెమెరాకు చిక్కింది. సదరు ఆధారాలు అందుకుని మరుసటిరోజు సంబంధిత శాఖ అధికారులు సదరు మిల్లును తనిఖీ చేసి అక్కడ ఏమీ లేవని చేతులుదులుపుకున్నారు. దీంతో ఆ మిల్లు యజమాని నాలుగు రోజులు సైలెంటుగా ఉండి రెండురోజుల క్రితం దందా మళ్లీ మొదలెట్టినట్లు తెలిసింది.

ఎస్కేఇల చెల్లింపు.. రేషన్ బియ్యం మళ్లింపు....

అత్యంత విశేషమేమంటే పైన చెప్పుకున్న సదరు మిల్లు యజమానికి స్థానికంగా గల మరో మిల్లుకు సంబంధించి సివిల్ సప్లై కి సుమారు 45 ఎస్కేఇలు బాకీ ఉన్నాడు. ఇదే తరహా కారణంతో ఆ మిల్లు గతంలో ఓసారి సీజ్ కాగా, పెద్దమొత్తంలో ఫెనాల్టీ సైతం విధించినట్లు తెలిసింది. అయినా బాకీ ఉన్న ఎస్కేఈలు,రేషన్ అక్రమ రవాణాకు సంబంధించి తన మరో మిల్లులో లభించిన ఆధారాల దిశగా ఇప్పటికీ అధికారులు ఎటువంటి విచారణ చేపట్టకపోవటం గమనార్హం.

నినాదంలో ప్రచురించిన కథనం

రూ కోటి సంపాదనకు ప్లాన్ .....

ఇక అసలు విషయానికొస్తే ఒక ఎస్కేఇ అంటే 290 క్వింటాళ్లు. సదరు మిల్లరు అక్రమంగా అమ్ముకున్న 45 ఎస్కేఇలకు గాను క్వింటాలుకు రూ 3,500 ల ధరతో ప్రభుత్వానికి కట్టియ్యాల్సివస్తది. కనుక దానికి బదులు రేషన్ బియ్యం కిలో రూ 2000 లకే కొని అప్పజెపితే ఒక్కో క్వింటాలుకు రూ 1500 ల లాభం చేకూరుతుంది. గోనె సంచులు తదితర చిన్నాచితక ఖర్చులు క్వింటాలుకు రూ 02 పోనూ మిల్లర్ కు ఒక్కో ఎస్కేఇ పై అక్షరాల రూ 2,90,000 లాభం మిగులుతుంది. ఈ లెక్కన 45 ఎస్కేఇలకు గానూ కోటీ 30 లక్షల సర్కారు సొమ్మును సదరు మిల్లరు జేబులో వేసుకునే అవకాశముంది. అందులో భాగంగానే దందా మళ్లీ షురూచేసినట్లు తెలిసింది. ఇక సంబంధిత శాఖ అధికారుల మాటకొస్తే ఏ బియ్యమిస్తేనేమి మా లెక్క మాకు అప్పజెబితే చాలన్నట్లుగా ఉందనేది స్పష్టమవుతోంది.

స్కిల్ వర్సిటీ విరాళం

వందకోట్లు వెనక్కి

అదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం
ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం

కెటిఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా

విమర్శల నేపథ్యంలో సిఎం రేవంత్ ప్రకటన

హైదరాబాద్ (నినాదం):

అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.

అదాని గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని ఆ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు.

➢ 2వ పేజీలో..

జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం స్పందించారు.

అదే రీతి.. ఆగని అవినీతి

- ఏసీబీకి చిక్కిన మరో అధికారి
- దాడులు జరుగుతున్నా అదనపు రుచి వదలని వైనం

పెద్దపల్లి ప్రతినిధి, (నినాదం):

ఏసీబీ వలలో మరో అవినీతి చేప చిక్కింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయం ఎదురుగా రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఇరిగేషన్ ఏఈ ఓంకారం నర్సింగరావు ఏసీబీ అధికారులకు సోమవారం అడ్డంగా దొరికిపోయారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాలు ప్రకారం.. ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన తమ్మడవేన శ్రీనివాస్ కాంట్రాక్టర్ గా పని చేస్తున్నాడు. జూలపల్లి మండలం కాచాపూర్ సమీపంలో వరదలకు దెబ్బతిన్న డి 83 కాలువ మరమ్మతు పనులు చేసిన శ్రీనివాస్ ఎంబి రికార్డు కోసం ఏఈ నర్సింగ రావును సంప్రదించారు. కాగా దీని కోసం ఏఈ నర్సింగరావు రూ. 20 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో శ్రీనివాస్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

2

రాష్ట్రంలో అంబర్- రెసోజెట్
భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

- రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు
- వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి
- ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి

2

వర్మ అరెస్టుకు రంగం సిద్ధం

అమరావతి, (నినాదం):

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ అరెస్ట్‌కు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది.

2

రేవంత్ మాట మార్చాడు..

- డిస్కంలను అప్పజెప్పేందుకు కుట్ర
- దావోస్‌లో అదానితో రేవంత్ ఒప్పందం
- ఎమ్మెల్యే తన్నీరు

సిద్దిపేట: అదానీకి తెలంగాణలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న కుట్రల మాటేమిటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని ఎద్దేవా చేశారు.

2

రక్తికట్టిస్తున్న రాజకీయం

- వేగంగా కండువాలు మార్చేస్తున్న లీడర్లు
- స్థానిక సమరానికి సిద్ధమౌతున్న పార్టీలు

కాంగ్రెస్ బిఆర్ఎస్‌ల నడుమ పొలిటికల్ గేమ్

" భద్రాచలం కేంద్రంగా రాజకీయం రంగులు మారుతోంది. నాయకులు తమ అవసరాల కోసం వేగంగా కండువాలు మార్చేస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల నడుమ స్టార్ట్ అయిన పొలిటికల్ గేమ్‌ని రాజకీయ పరిశీలకులు, నియోజకవర్గ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు "

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం) :

భద్రాచలం కేంద్రంగా నాయకులు పొలిటికల్ గేమ్ స్టార్ట్ చేశారు. ఫలితంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నడుమ రాజకీయం రక్తికట్టిస్తోంది. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, లోకల్ ఎలక్షన్స్, ఇసుక ర్యాంపులు లక్ష్యంగా రాజకీయం శరవేగంగా రంగులు మారుతోంది. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో తన బలం (వర్గం) పెంచుకునేలా అడుగులు వేస్తున్నారు. అందుకోసం భద్రాచలం నియోజకవర్గంలో ప్రత్యర్థి పార్టీగా ఉన్న బిఆర్ఎస్‌ని బలహీనపర్చే ప్రయత్నాలు ఆరంభించారు. మండలాల్లో బిఆర్ఎస్ పార్టీకి సమర్థ నాయకత్వం లేకుండా గులాబీ ముఖ్య నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి తమ వెంట తిప్పుకోవడానికి ఎమ్మెల్యే వెంకట్రావు వ్యూహాలు అమలు చేస్తున్నారు. బెల్లం చుట్టూ ఈగలు చేరినట్లు అధికారం చెంతకు నాయకులు పరుగులు తీస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి వచ్చి కాంగ్రెస్‌లో చేరే నాయకుల రాజకీయ భవిష్యత్తు, వారి ఆర్థికాభివృద్ధికి తెల్లం భరోసా ఇస్తుండటంతో గులాబీ నేతలు గోడ దూకుతున్నారు. భద్రాచలంలో ఒకవైపు బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్, మరోవైపు కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు రోజురోజుకి రసవత్తరంగా మారుతోంది.

05

అండమాన్ తీరంలో
భారీగా డ్రగ్స్ పట్టివేత

- ఫిషింగ్ బోట్ నుంచి దాదాపు 5 టన్నుల డ్రగ్స్
- కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే ఇదే తొలిసారి

2

చీరెలు కట్టుకొని
వికలాంగుల నిరసన

- బస్సుల్లో సీట్లు దొరకడంలేదని ఆవేదన
- ప్రభుత్వం స్పందించాలంటూ వేడుకోలు

02

మృత్యువుతో పోరాడి ..

కుమ్రం భీం ఆసిఫాబాద్ : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కి గురై గత కొన్ని రోజు లుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి చెందింది. అక్టోబర్ 30న వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగగా 64 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురు పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చేర్పించారు. వీరిలో ఇద్దరు కోలుగా శైలజ పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించారు. దాదాపు 20 రోజులుగా చికిత్స పొందిన ఆమె చివరకు మృత్యువాత పడ్డారు. శైలజ మృతితో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

సీఎం రేవంత్‌రెడ్డికి
రోజులు దగ్గరపడ్డాయ్

మహారాష్ట్రలో తగిన బుద్ధి చెప్పారు

- రాళ్లలో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు
- బీఆర్ఎస్ మీదే కేసులా... కాంగ్రెస్ మీద కేసులుండవా.?
- మహబూబాబాద్ మహాధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడ ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు.

వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్)

తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు.

➢ 2వ పేజీలో..

నేటి నుంచి కాళేశ్వరం..
కమిషన్ విచారణ పునఃప్రారంభం..

Kaleshwaram

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ విచారణ ఊపందుకుంది. కొన్నిరోజులుగా ఆగిపోయిన విచారణ నేటి నుంచి పునఃప్రారంభం కానుంది. సోమవారం 14మంది ఇంజినీర్లను జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారించనుంది. విచారణలో భాగంగా డీఈ, ఏఈలు కమిషన్ ఎదుట హాజరుకానున్నారు. మంగళవారం మరో 14మంది ఇంజినీర్లను కమిషన్ విచారించనుంది. ఈసారి మొత్తం 52మంది ఇంజినీర్లను ఘోష్ కమిషన్ ప్రశ్నించనుంది. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని రకాల డాక్యుమెంట్లు కమిషన్‌కు చేరాయి. ఇంజినీర్ల తర్వాత ఐఏఎస్ అధికారులను విచారించనున్నారు. వారి తర్వాత కాంట్రాక్టర్ల పిలిచి పలు ప్రశ్నలు సంధించనున్నారు.

➢ 2వ పేజీలో..

నెతన్యాహుకు మరణశిక్ష విధించి ఉండాల్సింది : ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ

Israel

ఇజ్రాయెల్: ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, మాజీ రక్షణ మంత్రి యోవ్ గ్యాలెంట్‌లపై ఇటీవలే ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) అరెస్టు వారెంట్ జారీ చేసింది. దీనిపై స్పందిస్తూ ఇరాన్ సుప్రీంనేత ఆయతుల్లా అలీ ఖమేనీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమానుష దాడులతో గాజాలో 44వేల మందిని బలిగొన్నందుకు నెతన్యాహు, యోవ్ గ్యాలెంట్‌లకు ఐసీసీ మరణ శిక్ష విధించి ఉండాల్సిందని ఆయన కామెంట్ చేశారు.

➢ 2వ పేజీలో..

సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్..

సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్మ్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.

తెలంగాణ ఉద్యమంలో మానుకోట కీలకం

ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైం దని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబుతే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవ ర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజ కవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు.

ఫార్మా విలేజ్ ఎవరి కోసం.....

ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్య

మంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూ బాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

వర్మ అరెస్టుకు రంగం సిద్ధం

అమరావతి, నవంబర్ 25 (నినాదం): ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ అరెస్ట్‌కు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది. అయితే ఈ కేసులో పోలీసుల విచారణకు వర్మ డుమ్మా కొడుతూ వస్తున్నారు. ఈరోజు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. రాలేసంటూ లాయర్ ద్వారా పోలీసులకు సమాచారం పంపారు. దీంతో రంగంలోకి దిగిన ఒంగోలు పోలీసులు సరాసరి హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి వెళ్లారు. ఆయన్ని అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా ఈ కేసులో నవంబర్ 19 (మంగళవారం)న విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. డుమ్మా కొట్టాడు. సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్ల విచారణకు రాలేనని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ బాబుకు వాట్సాప్‌లో రాంగోపాల్ వర్మ మెసేజ్ పెట్టాడు. విచారణకు సహకరిస్తానని, వారం రోజులు గడువు ఇవ్వాలని పోలీసు లను కోరాడు. దీంతో పోలీసులు వర్మకు మరోసారి నోటీ సులు జారీ చేశారు. సోమవారం విచారణకు హాజరుకావా లని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, ఈ సారి కూడా డుమ్మా కొట్టడంతో పోలీసులు నేరుగా వర్మ ఇంటికి వెళ్లారు.

కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్: కులగణనకు చట్టబద్ధత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి డెడికేటెడ్ కులగణన కమిషన్‌కు 35 పేజీలతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్ వెంకటే శ్వరరావుకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు. కులగణకు బీజేపీ వ్యతిరేకమని విమర్శిం చారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎన్నో హామీలు ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నెతన్యాహుకు మరణశిక్ష ..

అలాంటి క్రూరమైన నేరగాళ్లకు అరెస్టు వారెంట్ ఒక్కటే సరిపోదన్నారు. సోమవారం ఇరాన్‌లోని తెహ్రాన్‌లో బసిజ్ పారా మిలిటరీ ఫోర్స్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు. "మన శత్రువు (ఇజ్రాయెల్) గాజా, లెబనాన్‌లలో విజయం సాధించలేదు. ఆ రెండుచోట్లా సామాన్య ప్రజల ఇళ్లపై బాంబులు జారవిడిచి ఇజ్రాయెల్ విజయం సాధించినట్టుగా చెప్పుకుంటోంది. వాళ్లు మూరు?లు. ప్రజల ఇళ్లు, వైద్యశాలలు, కమ్యూనిటీలపై బాంబులు వేస్తే గెలిచినట్టు కాదు.. నేరం చేసినట్టు. ఈ నేరానికి అరెస్టు వారెంట్ సరిపోదు. నెతన్యాహు, గ్యాలెంట్‌లకు కచ్చితంగా మరణశిక్ష విధించాలి" అని ఖమేనీ వ్యాఖ్యానించారు. కాగా, ఇటీవలే ఐసీసీ జారీ చేసిన అరెస్టు వారెంట్‌ను ఇజ్రాయెల్ తిరస్కరించింది. తాము గాజాలో యుద్ధనేరాలకు పాల్పడలేదని తెలిపింది.

ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు 3.8 లక్షల మందికి పైగా దరఖాస్తు

జనవరి 22 నుంచి జేఈఈ మొదటి సెషన్ పరీక్షలు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీల్లో బీటెక్, బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) 2025 జనవరి సెషన్ దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. గడువు సమయం ముగిసే నాటికి సుమారు 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్ 28న ప్రారంభమైన దరఖాస్తు ప్రక్రియలో మొదటి రెండు వారాల్లో కేవలం 5.10 లక్షల మందే దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఈసారి దరఖాస్తుల సంఖ్య తగ్గిపోవచ్చని అనుకున్నా, చివరికి అంచనాలను అధిగమిస్తూ 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తులు అందాయి. నవంబర్ 22 నాటికి దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. రెండవ సెషన్ ఏప్రిల్ 1 నుంచి 8 వరకు ఉంటుంది. అడ్మిట్ కార్డులు 2025 జనవరి 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది జేఈఈ పరీక్షలో కొన్ని మార్పులు చేసారు. 2020 కోవిడ్ సమయంలో జేఈఈ సెక్షన్ %దీ%లో ఉన్న ఐచ్ఛిక ప్రశ్నల విధానాన్ని తొలగించి, 10 ప్రశ్నలకు బదులుగా 5 ప్రశ్నలు మాత్రమే ఇవ్వడం ప్రారంభించారు.ఇప్పుడు 12వ తరగతి అర్హత ఉన్న ఎవరైనా వయసుతో సంబంధం లేకుండా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఏడాది, జేఈఈ పరీక్షా నగరాల సంఖ్యను 300 నుంచి 284కు తగ్గించారు. అంతేకాక, ఇతర దేశాల్లోని పరీక్ష కేంద్రాల సంఖ్యను 24 నుండి 14కు కుదించారు. ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, హాంకాంగ్‌లోని పరీక్ష కేంద్రాలు తొలగించి, బహ్రెయిన్, జర్మనీ, ఇండోనేషియా, యుఏఈ లలో కొత్త కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతున్నార న్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లిన వా ళ్లు సీఎం అయ్యేదుంటే.. ముం దు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందిం చారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్ల మెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు. అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళాల్లనని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడా నికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభు త్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యం లో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్ట బద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడు లు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచిప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుం ది. అం బానీ, అదానీ, టాటా.. ఎవ రికైనా తెలంగాణలో వ్యాపారం చేసు కొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పం తో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు. అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళా న్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్

రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

హైదరాబాద్, : తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు మరో వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చనట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్- రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని శ్రీధర్ బాబు చెప్పారు. దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్‌ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, సిఇఓ మధుసూదన్, డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ డా. ఎస్ కె శర్మ, అంబర్, రెసోజెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏడాదిలోనే అభివృద్ధి ఘనం : మంత్రి పొన్నం

హుస్నాబాద్: తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రైసింగ్ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు - 2024 సాంస్కృతిక కార్యక్రమాలు హుస్నాబాద్ లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద 80 మంది కళాకారులతో అట్టహాసంగా నిర్వహించారు. కళాకారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ నాటికల రూపంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో అమలు చేస్తున్న పథకాలు సంక్షేమం, అభివృద్ధి చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హుస్నాబాద్ లో జరిగిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సభకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభకు హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో కళాబృందాలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. వంతడ్పుల నాగరాజు బృందం హుస్నాబాద్ లో చేసిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలు గత 11 నెలలుగా రాష్ట్రంలో నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాల భర్తీ, గద్దర్ కు జ్ఞాపకంగా గద్దర్ అవార్డ్స్, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పాటల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఏడాది క్రితం రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా మంత్రి గా అయ్యానని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు.

ఏడాది కాలంగా ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు చెప్పడానికి ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు పేరుతో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుందని తెలిపారు.మొదటి సంవత్సరంలోనే ఇంత అభివృద్ధి జరిగిందని వచ్చే 4 సంవత్సరాల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో ముందించుతానని తెలిపారు. తనని గెలిపించిన ఏడాదిలోనే ఇంత అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ ప్రజలు ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. మీ ఎమ్మెల్యే గా మంత్రిగా ప్రజల పక్షాన అండగా ఉంటున్నానని హుస్నాబాద్ గౌరవాన్ని మరింత పెంచుతానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు పడుతున్నాయని తెలిపారు. రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి అయిందని రూ. 2 లక్షల పైన ఉన్న వారి రుణమాఫీ కూడా అవుతుందన్నారు .10 ఏళ్లలో గురుకుల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తమ ప్రభుత్వంలో 40 శాతం డైట్ ,కాస్మొటిక్ చార్జీలు పెంచామన్నారు.

కుర్చీ వేసుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టు కడతామన్నారని వారు ఇచ్చిన హామీని మరిచినా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలనే సంకల్పంతో కాలువల నిర్మాణం కోసం రూ.430 కోట్లు కేటాయించి భూసేకరణ జరుగుతుందని తెలిపారు. హుస్నాబాద్ లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.త్వరలోనే హుస్నాబాద్ పట్టణంలో 150 పడకల ఆసుపత్రి కి శంఖు స్థాపన జరుగుతుందన్నారు. హుస్నాబాద్ నుండి కరీంనగర్ రోడ్ల విస్తరణ జరుగుతుందని ,ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి సెట్విన్ కేంద్రాన్ని తెచ్చామని గుర్తు చేశారు. టామ్ కాం కంపెనీ ద్వారా విదేశాలకు వెళ్ళే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుందనీ అందరూ సమాచారం ఇవ్వాలని కోరారు.

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ...

తెలంగాణ పోరాట స్ఫూర్తి ,త్యాగాలు ,మన భాష, మన సంస్కృతి తెలంగాణ పండగలు చాటి చెప్పే విధంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 3 లక్షల 25 వేల కుటుంబాలకు 3 లక్షల 15 వేల కుటుంబాలు సర్వే పూర్తైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు,ముఖ్య నేతలు పాల్గొన్నారు.

అదే రీతి.. ఆగని అవినీతి

ఈ క్రమంలో పెద్దపల్లి డీసీపీ కార్యాలయం ఎదురుగా శ్రీనివాస్ నుంచి రూ. 20 వేలు తీసుకుంటున్న నర్సింగ రావును రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ఏఈని ఏసీబీ కోర్టులో హాజరు పర్చనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ఈనెల 19న అంతర్గాం తహసిల్దార్ ఉయ్యాల రమేష్, ఆర్ఐ శ్రీధర్ లు ట్రాక్టర్ యజమాని నుంచి రూ.12 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన మరిచిపోక ముందే ఏఈ నర్సింగరావు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కడం చర్చనీయాంశమైంది. అలాగే ఆగస్టులో కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ జాహెద్ పాషా తో పాటు మరో ఇద్దరు రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.

ఆగని అవినీతి..

ప్రభుత్వ శాఖల్లో అవినీతి వేళ్లూనుకుంది. వివిధ శాఖల అధికారులు ఏసీబీకి పట్టుబడుతున్న తీరే ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ప్రజలకు అందించే సేవలకు ప్రభుత్వం వేతనం ఇస్తున్నా అదనపు ఆదాయం కోసం కొందరు అధికారులు, ఉద్యోగులు లంచావతారమెత్తి ప్రజలను జలగల్లా పీడిస్తున్నారు. అదనపు ఆదాయానికి రుచిమరిగి ప్రతి పనికి లంచం ఆశిస్తున్నారు. అవినీతి పిశాచులుగా మారి ప్రజలను పీడిస్తున్నారు. అడిగినంత ఇవ్వకుంటే సుదీర్ఘకాలం కార్యాలయాల చుట్టు తిప్పుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సహనం నశించిన బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తున్నారు.

అదనపు ఆదాయమే పరమావధి

ప్రభుత్వ శాఖల్లో లంచావతారులు పెరుగుతున్నారు. ఉద్యోగ ధర్మం కంటే సంపాదనే పరమావధిగా వీరి పనితీరు ఉంటుంది. అవినీతి సొమ్ముతో ఆర్థికంగా ఎదగటమే లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. అవినీతి మా రీతి అన్నట్లు వ్యవహరిస్తున్నారు. పైసలు ఇవ్వనిదే ఏ పని చేయ లేమన్నట్లు కొందరు అధికారులు, ఉద్యోగులు వ్యవహరిస్తున్నారు. ప్రజల ఇబ్బందులు ఎలా ఉన్నా తమ జేబులు నిండితే చాలన్నట్లు వీరి నిర్వాకం ఉంటుంది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో..

వివిధ శాఖల అధికారుల 'అవినీతి' వెలుగు చూసింది. 2021లో 9 కేసుల్లో 16 మంది, 2022లో 12 కేసుల్లో 16 మంది, 2023లో 6 కేసుల్లో 9మంది, 2024 ఆగస్టు వరకు ఏడు కేసుల్లో 12మంది చిక్కారు. వీరిలో ఎలక్ట్రికల్, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, తూనికలు కొలతలు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, వ్యవసాయమార్కెటింగ్,ఫిషరీస్,టౌన్‌ప్లానింగ్,ఇరిగేషన్, పరిశ్రమల శాఖలకు చెందిన అధికారులు,ఉద్యోగులున్నారు.

అర్ధరాత్రి శ్మశానంలో కోడిని బలిచ్చిన అఘోరీ

కేసు నమోదు చేసిన వరంగల్ పోలీసులు

వరంగల్: నాగసాధు అఘోరీ .. ఈ పేరు ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో మార్మోగుతోంది. తన వికృత చేష్టలతో అటు మీడియా, ఇటు సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేసింది. తాజాగా, అఘోరీ ఊహించని వివాదంలో చిక్కుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోడిని చంపినందుకు గానూ ఆమెపై కేసు నమోదైంది. ఈ నెల 19వ తేదీన వరంగల్ నగర శివారులోని బెస్తంచెరువు శ్మశాన వాటికలో పూజలు చేసిన అఘోరి వికృత చేష్టలకు పాల్పడింది. రెండు రోజులు శ్మశానంలో విడిది చేసి అక్కడ విచిత్ర పూజలు చేసి బహిరంగంగానే కోడిని బలిచ్చింది. ఇది చూసిన స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తాజాగా వైరల్ అయ్యింది. శ్మశానంలో కోడిని బలివ్వడంపై కరీంనగర్ జిల్లాకు చెందిన జంతు ప్రేమికులు, లా విద్యార్థులు కసిరెడ్డి రోహన్ రెడ్డి, సౌమిత్ పటేల్‌లు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని మామునూరు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి వీడియోలను పోలీసులకు సమర్పించారు. బహిరంగంగా కోడిని బలిచ్చి రక్తార్పణ చేయడం నేరమని.. కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో అఘోరీపై సెక్షన్ 325 కింద కేసు నమోదు చేశారు. కాగా, పోలీసులు అఘోరికి ఎఫ్ఐఆర్ అందజేయడంతో పాటు స్టేషన్ బెయిల్ మంజూరు చేయరని పిటిషనర్ రోహన్ రెడ్డి తెలిపారు. రెండు నెలల్లోపు ఛార్జ్ షీట్ నమోదు చేస్తారని చెప్పారు. కేసు నిరూపణ

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA
OS.NO. 1085 OF 2024
Between:
Telugu Sudarshan and others ... Plaintiffs
AND
The Tahsildar Cum Sub-Registrar and others ....Defendants
To
All Concerned,
Whereas the plaintiffs herein above have filed the above Suit for Declaration of legal heirs to declare plaintiffs are legal heirs of deceased Telugu Sudarshan Premalatha who died on 19.09.2024, Anyone having any objection has to appear either in person or through pleader with defense if any on 05.12.2024 at 10:30 am on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.
(BY ORDER OF THE HON'BLE COURT)
(B.Y.GIRI)
P.Sri Chandra Teja
Advocates

తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

- ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పెరిగిన చలి తీవ్రత
- పలుచోట్ల 10 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు

హైదరాబాద్,(నినాదం న్యూస్): తెలంగాణ చలి తీవ్రత బాగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదు అవుతున్నట్టు తెలుస్తోంది. ఏపీలో వర్షాలు పడే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని అంటున్నారు. హైదరాబాద్‌లో కూడా చలి పిడుగు భయపెడుతోంది. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు రెండూ దారుణంగా పడిపోయాయి. రాత్రి చలి వణికిస్తుంటే ఉదయం పొగమంచు మరింత భయపెడుతోంది. వాహనదారులు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. చలి, పొగమంచు కారణంగా కాలుష్య తీవ్రత కూడా హైదరాబాద్‌లో విపరీతంగా పెరిగిపోయింది. కాగా తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షావరణం ఉంటే తెలంగాణలో మాత్రం ఎముకలు కొరికే చలి ఇబ్బంది పెడుతోంది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం చలి తీవ్రత పెరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారనుంది. అనంతరం ఇది వాయవ్య దిశగా కదులుతుంది. తమిళనాడు శ్రీలంక తీరం వైపునకు వెళ్లి అక్కడ మరింత బలపడబోతోంది. ప్రస్తుత అల్పపీడన ప్రభావం కొంత వరకు కోస్తా ఆంధ్రపై కనిపిస్తోంది. ఆకాశం మబ్బులు పట్టి ఉంది. ఇది వాయుగుండంగా మారితే బుధవారం నుంచి శని వారం వరకు వివిధ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. శ్రీలంక సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్న అల్పపీడనం దక్షిణ కోస్తాపై ప్రభావం చూపబోతోంది. ఈ సాయంత్రం నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. దక్షిణ కోస్తాతోపాటు రాయలసీమపై కూడా ప్రభావం ఉంటుంది. వర్షపు జల్లులు కురిసే అవకాశం ఉంది. వర్షాలతోపాటు బలమైన గాలులు కూడా వీస్తాయి. దీంతో చలి తీవ్రత మరింతగా పెరగొచ్చు. సముద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులు కారణంగా మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు. నాలుగు రోజుల పాటు సముద్రంపై అల్పపీడన ప్రభావం తీవ్రంగా ఉంటుందని అందుకే జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. రైతులు కూడా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

మార్మోగిన శివనామస్మరణ...

భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం): కార్తీకమాసం ఆఖరు సోమవారం శైవ క్షేత్రాలు శివ నామస్మరణతో మార్మోగాయి. అత్యంత పవిత్ర మాస మైన కార్తీక మాసం ముగియనున్న క్రమంలో ఆఖరు సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి, గణపురం కోటగుళ్లు ఆలయాలకు భక్తుల తాకిడి మరింత పెరిగింది. త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరంలోని త్రివేణి సంగ మంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసం ప్రారంభం నుంచే కాళేశ్వర క్షేత్రానికి భక్తుల తాకిడి మరింత పెరిగింది. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉసిరి చెట్టు కింద పూజలు, దీపాలు వెలగించడం, గంగమ్మ తల్లికి పూజలతో పాటు దీపాలు వదిలారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలతో పాటు తెలంగాణ, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటున్నారు. వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప, కోటి లింగాల ఆలయాలు సైతం భక్తులతో కిటకిటలాడాయి.

యూనియన్ బ్యాంక్ Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచ్
నెం. 249/ఆర్‌టీ, 1వ అంతస్తు, ఎస్.ఆర్. నగర్, మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500038.

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువవారికి: రుణగ్రహీత(లు): 1. మెస్సర్స్ ఎస్.పి కన్‌స్ట్రక్షన్ ప్రతినిధిగా మేనేజింగ్ పార్ట్నర్ శ్రీమతి యాతం సూర్య కుమారి మరియు పార్ట్నర్ శ్రీ సవరం రాజ శేఖర్, షాపు నెం. ఎస్-5, ఎస్‌వీఎం ఎస్టేట్, ఫ్లాట్ నెం. 9 & 10, గ్రౌండ్ ఫ్లోర్, 3వ ఫేజ్, కెపిహెచ్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. పార్ట్నర్స్/కో-అప్లిగెంట్స్/గ్యారంటార్స్: 2(ఎ) శ్రీమతి యాతం సూర్య కుమారి భర్త: వై నగేష్ బాబు, ఫ్లాట్ నెం. 502, ఎంఐజి-515,516,517, చైతన్య రెసిడెన్సీ, 3వ ఫేజ్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 మరియు శ్రీమతి యాతం సూర్య కుమారి భర్త: వై నగేష్ బాబు, ఎన్.ఆర్ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 403, 4వ అంతస్తు, బాచుపల్లి గ్రా॥, కుత్బుల్లాపూర్ మం॥, రంగారెడ్డి జిల్లా. 2(బి) శ్రీ సవరం రాజ శేఖర్ తండ్రి: సవరం సుబ్బారాయుడు, శ్రీ వెంకట సత్య నివాస్, ఫ్లాట్ నెం. 301, ఇంటి నెం. 2-22-310/100-సి/301, అడ్డగుట్ట కో-ఆపరేటివ్ సొసైటీ, కూకట్‌పల్లి, హైదరాబాద్- 500072 మరియు శ్రీ సవరం రాజ శేఖర్ తండ్రి: సవరం సుబ్బారాయుడు, ఆర్.కె. నివాస్, ఫ్లాట్ నెం. 203, అరుణ కో-ఆపరేటివ్, హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, కూకట్‌పల్లి, బాలానగర్, రంగారెడ్డి జిల్లా.

సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
మీలోని చిరునామా నెం. 1, 2(ఎ) & 2(బి) వారు మా e-AB అమీర్‌పేట్ బ్రాంచ్ (తదనంతరం భాతాను అస్సెట్ రికవరీ బ్రాంచ్, హైదరాబాద్‌కు బదిలీ చేయడం జరిగింది) నుండి పొందిన క్రింద తెలిపిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు/వాయిదా/వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మరియు ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున ఇన్‌కం రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ విధానాలు, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి మీ ఖాతా 27.11.2018 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. బకాయి మొత్తం తేది: 31.10.2024 నాటికి రూ. 2,31,08,052.25 (రూపాయలు రెండు కోట్ల ముప్పై ఒక్క లక్షల ఎనిమిది వేల యాభై రెండు మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే)లను మీరు చెల్లించవలసి ఉన్నది.
పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీలో నెం. 1,2(ఎ) & 2(బి) నుండి బ్యాంక్‌కు చెందిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

సదుపాయ రకం	ఖాతా నెం.	తేది నాటికి రావలసిన బకాయి మొత్తం (రన్నింగ్ లెడ్జర్ బ్యాలెన్స్) (రూ.)	31.10.2024 వరకు లెక్కించిన వడ్డీ (రూ.)	బ్యాంకు ద్వారా అయిన ఖర్చు/ఛార్జీలు (రూ.)	మొత్తం బకాయిలు (రూ.)
SODGN	022231100000496	1,26,52,733.00	1,04,26,227.25	29,092.00	2,31,08,052.25
మొత్తం బకాయిలు					2,31,08,052.25

బ్యాంకు నుండి పొందిన నగదు బకాయి మొత్తం తిరిగి చెల్లించడానికి హామీగా శ్రీమతి యాతం సూర్య కుమారి భర్త: వై. నగేష్ బాబు మరియు శ్రీ సవరం రాజ శేఖర్ తండ్రి: సవరం సుబ్బారాయుడు గార్లు క్రింద తెలియజేసిన స్థిరాస్తులను షెడ్యూల్ ఆస్తి 1, 2 మరియు 3 & 4లలో తెలిపినవి బ్యాంకుకు తనఖా పెట్టి తేది: 26.08.2016 & 07.06.2017న డాక్యుమెంట్లు అమలు చేసినారు.

షెడ్యూల్ ఆస్తి-1
శ్రీమతి యాతం సూర్య కుమారి భర్త: శ్రీ వై. నగేష్ బాబు పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, బాచుపల్లి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెంబ. 348/ఎ-బి, 350, 392 మరియు 393/ఎ-బిలలో ఫ్లాట్ నెంబ. 219, 220, 239 & 240లలో నిర్మించబడిన "ఎన్.ఆర్. రెసిడెన్సీ" అను పేరు గల భవనము నందు 1550 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో కలుపుకొని) విస్తీర్ణము కలిగిన 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 403, మొత్తం భూమి నుండి 28.00 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా (మొత్తం 800.0 చ॥గ॥ల) కలిగిన యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: స్టైయిర్‌కేస్ మరియు కారిడార్.

షెడ్యూల్ ఆస్తి-2
శ్రీమతి వై. సూర్య కుమారి భర్త: శ్రీ వై. నగేష్ బాబు పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద బాలానగర్ మం॥, కూకట్‌పల్లి గ్రా॥, కెపిహెచ్‌బి కాలనీ వద్ద ఎం.సి.కె బ్లాక్ నెం. 25లోని కూల్చివేసిన ఇంటి నెంబ. 515, 516 మరియు 517/ఎంఐజి లలో 30 చ॥గ॥ల భూమి అవిభావాటా (మొత్తం 882.92 చ॥గ॥లలోనిది)తో పాటు "చైతన్య ఎస్టేట్స్" అను భవనము నందు 1050 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో కలుపుకొని) కలిగిన 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 502 గల మున్సిపల్ నెం. 15-24-515 నుండి 517/502 యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం & లిఫ్ట్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: స్టైయిర్‌కేస్ మరియు కారిడార్. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం & లిఫ్ట్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: స్టైయిర్‌కేస్ మరియు కారిడార్.

షెడ్యూల్ ఆస్తి-3
శ్రీ ఎస్. రాజ శేఖర్ తండ్రి: సవరం సుబ్బారాయుడు పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మం॥, కూకట్‌పల్లి గ్రా॥ మరియు మున్సిపాలిటీ, అరుణ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ వద్ద సర్వే నెంబ. 135/1,2,3,4 లలోని ఫ్లాట్ నెం. 137లో 18 చ॥గ॥ల లేదా 15.04 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతోపాటు (మొత్తం 400 చ॥గ॥లలోనిది) "ఆర్.కె. నివాస్" నందు 574 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం. 203 (రెండవ అంతస్తులోని ఇంటి నెం. 2-22-204/11 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కారిడార్, తూర్పు: ఫ్లాట్ నెం. 204, పడమర: ఖాళీ ప్రదేశం.

షెడ్యూల్ ఆస్తి-4
శ్రీ ఎస్. రాజ శేఖర్ తండ్రి: సవరం సుబ్బారాయుడు పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి, బాలానగర్ మం॥, కూకట్‌పల్లి గ్రా॥ అడ్డగుట్ట కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ వద్ద సర్వే నెం. 177లోని మొత్తం 311 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 100-సిలో నిర్మించబడిన "శ్రీ వెంకట సత్య నిలయం" నందు 38.87 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి 1056 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, 100 చ॥అ॥లతో ఒక కార్ పార్కింగ్‌తో కలుపుకొని 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301 యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 109సి, దక్షిణం: 30" వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. 101సిలోని గృహము, పడమర: ఫ్లాట్ నెం. 99సి లోని గృహము. ఫ్లాట్ నెం. 301 యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 302, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్ మరియు స్టైయిర్‌కేస్, పడమర: ఖాళీ ప్రదేశం.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం రూ. 2,31,08,052.25 (రూపాయలు రెండు కోట్ల ముప్పై ఒక్క లక్షల ఎనిమిది వేల యాభై రెండు మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే)లను వడ్డీ మరియు చార్జీలతో కలుపుకొని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా అమలు పరిచిన రుణ పత్రములలోని అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం మరియు నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.
ఈ నోటీసు స్వీకరణ తరువాత సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/నిరోధించడమైనది.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.
రిమార్క్స్: "సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: 12.11.2024 ద్వారా ఇంతకు ముందు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: 17.12.2018 రద్దు చేయబడినదని గమనించగలరు.

తేది: 12.11.2024, అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాగులు గుర్తించిన అధికారులకు షాక్..

ప్రయాణికుల వద్ద విష సర్పాలు

హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులను చెక్ చేసిన అధికారులు షాక్‌కు గురయ్యారు. ఎయిర్ పోర్టులో పాములు పట్టుబడటంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. సోమ వారం ఉదయం బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన విమాన ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఇద్దరు మహిళల వద్ద విష సర్పాలను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వాటిని ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నిస్తున్నారు. బ్యాంకాక్ నుంచి పాములు తీసుకొస్తున్న వారిని సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు గుర్తిం చలేకపోయారని అనుమానం వ్యక్తమవుతున్నది. వారిద్దరు పథకం ప్రకారంమే పాములను తీసుకొచ్చారా అనే కోణంలో దర్యాప్తుచేస్తున్నారు.

వేములవాడ రాజన్నకు పోటెత్తిన భక్తులు

వేములవాడ: వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రాజన్న సన్నిధిలో కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు బారులు తీరడంతో గర్భాలయంలో ఆర్జిత, అన్న పూజల సేవలను అధికారులు రద్దు చేశారు. స్వామివారి దర్శనానికి 3 గంటలకుపైగా సమయం పడుతున్నది. భద్రాచలంలో గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. నదిలో కార్తిక దీపాలు వదిలారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.

కామారెడ్డి డెయిరీ కాలేజీకి తోడ్పాటు

ప్రభుత్వ డైరీ టెక్నాలజీ కళాశాలకు బాసట - రూ. 4 కోట్ల విరాళం ఇచ్చిన దొడ్ల డైరీ

హైదరాబాద్: పీవీ నరసింహ రావు తెలంగాణా పశువైద్య విశ్వవిద్యాలయ పరిధిలోని కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధికి దొడ్ల డైరీ యాజమాన్యం రూ. 4 కోట్ల విరాళాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించిన దొడ్ల డైరీ బోర్డు ఆమోద పత్రాన్ని సంస్థ ప్రతినిధి బీ.వీ.కే. రెడ్డి విశ్వవిద్యాలయ ఉప కులపతి అయిన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యాసాచి ఘోష్‌కు సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అందించారు. ఈ విరాళం ద్వారా కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల భవన మొదటి అంతస్తు నిర్మాణం, ఎన్ హెచ్ 44 నుండి కళాశాల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల నుండి బాలుర , బాలికల వసతి గృహాల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల భవనానికి మరమ్మత్తులు, రంగులు వెయ్యటం కళాశాల ప్రాంగణం లో సుందరీకరణ, మినీ డైరీ ఏర్పాటు , ఇతర అవసరమైన పరికారాలను ఏర్పాటు చేస్తామని అఇక్ష శ్రీ బీ. వీ, కే రెడ్డి తెలిపారు. ఈ పనులకు సంబంధించిన వివరాలను తెప్పించుకొని కావలసిన విశ్వ విద్యాలయ ఆమోదాన్ని ఇవ్వవలసిందిగా ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్రను ఆదేశించారు . ఈ సందర్భం గా విశ్వవిద్యాలయ ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, మాట్లాడుతూ కళశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన దొడ్ల డైరీ యాజమాన్యం ను, చైర్మన్ శ్రీ సునీల్ రెడ్డి,సంస్థ బి .వీ. కే రెడ్డి లను అభినందించారు. ఈ వసతుల కల్పనతో రాబోయే కాలంలో కళాశాలలో కోర్సును ప్రారంభించే అవకాశం ఉంటుందని విద్యా ప్రమాణాలు మెరుగుపడి విద్యార్థుల నైపుణ్యము కూడా పెరుగుతుందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్ తెలిపారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం

హైదరాబాద్, నవంబర్ 25 (నినాదం): లగచర్లలో దళిత, గిరిజన రైతులపై రాష్ట్ర ప్రభుత్వం అమానుషంగా వ్యవహరించిన తీరును నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మహాధర్నా నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ధర్నా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ రోడ్డు మార్గాన మానుకోటకు బయల్దేరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కొత్తగూడెం ఎక్స్ రోడ్స్ వద్ద మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఈ నెల 21న మహాధర్నా నిర్వహించాలని పార్టీ తలపెట్టినా, కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులపై ఒత్తిడి తెచ్చి అనుమతి నిరాకరించేలా చేసింది. దీంతో జిల్లా నేతలు హైకోర్టును ఆశ్రయించి ఈనెల 25న మహాధర్నా నిర్వహించేందుకు అనుమతి పొందారు.

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తా..

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. జి.లక్ష్మీశ

విజయవాడ: అత్యంత కీలకమైన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని.. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేస్తానని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమ వారం ఉదయం డా. జి.లక్ష్మీశ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్‌కు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా అవకాశమిచ్చినందుకు ముఖ్య మంత్రి, గౌరవ ఉపముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొ న్నారు. జిల్లాకు గతంలో కలెక్టర్లుగా పనిచేసిన వారి బాటలో నడుస్తూ, ప్రజా ప్రతినిధుల సహకారంతో, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని విధాలా ప్రగతి దిశగా నడిపించేందుకు కృషిచేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా, ప్రణాళికాయుతంగా పనిచేస్తూ, సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల అమల్లో జిల్లా ముందు వరుసలో నిలిచేలా కృషిచేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టర్ లక్ష్మీశకు జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ ప్రతినిధులు ఆర్‌వీ రోహిణీదేవి, జాహ్నవి, సూర్యారావు, జిల్లా సంఘ ప్రతినిధులు డి.శ్రీనివాస్, రామకృష్ణ, అప్పారావు, రవి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఏపీఆర్‌వో వీవీ ప్రసాద్‌తో పాటు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రీడలకు వయసుతో సంబంధం లేకుండా ఉండాలి

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, మాజీ ఎంఎల్ సీ రామచందర్

హైదరాబాద్, (నినాదం న్యూస్): ఆదివారం నాగార్జున వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ సిటిజన్ క్రీడ వెల్ఫేర్ అసోసియేషన్‌లో ముఖ్య అతిథిగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ దంపతులు మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, మాజీ ఎంఎల్‌సీ రామచందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ యొక్క కార్యక్రమం ద్వారా క్రీడ ఏర్పాటు చెయ్యడం ద్వారా సీనియర్ సిటిజన్ లకు మంచి ఆరోగ్యం లభిస్తుంది అని డిప్యూటీ మేయర్ తెలిపారు, క్రీడలకు వయసుతో సంబంధం లేకుండా ఉండాలి, ఎంత వయసు వచ్చిన యువత కు దీటుగా ఉండే ల ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరణంలో వీడని బంధం.. ఒకేరోజు భార్యాభర్తల మృతి

నూతనకల్: భార్యాభర్తలుగా వారు ఎంతో అన్యోన్యంగా జీవనం సాగించారు. వృద్ధాప్యంలో ఒకరికొకరు తోడుగా ఉన్నారు. అనారోగ్యం కారణంగా వారిద్దరూ ఒకేరోజు మృతి చెందారు. మరణంలోనూ వీడని బంధంగా ఈ సంఘటన నిలిచింది. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన కొమ్ము వీరయ్య(75), కొమ్ము ఎల్లమ్మ(70) భార్యాభర్తలు. వీరికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. కొడుకులు వేరుగా ఉండడంతో వంతుల వారిగా వృద్ధ తల్లిదండ్రుల ఆలనాపాలనా చూస్తున్నారు. వృద్ధ భార్యాభర్తలు వేరుగా ఒక ఇంట్లో ఉంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి ఇద్దరు మృతి చెందారు. కొన్ని రోజులుగా వారు మంచానికే పరిమితం కాగా కుటుంబ సభ్యులు సపర్యలు చేస్తున్నారు. అన్యోన్యంగా ఉండే భార్యాభర్తలు ఒకే రోజు మృతి చెందడంతో పలువురిని కంట తడి పెట్టించింది. సోమవారం మిర్యాల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

SMFG Grihashakti Nayi Asha. Naya Vishwas.
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
**(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ ల

సంపాదకీయం

వ్యవసాయంపై రైతులకు
తగ్గుతున్న ఆసక్తి..

నిత్యావసర ధరలు, వైద్య ఖర్చులపై కేంద్రం తాజాగా నివేదిక వెల్లడించింది. ధరల జాతీయ సగటు దాదాపు వంద శాతం నుంచి 200 శాతం వరకు పెరిగినట్లు 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 నివేదిక వెల్లడించింది. చాలా రాష్ట్రాలలో సరైన సాగు పద్ధతులు లేకపోవడంతోపాటు పెట్టుబడి కూడా ఎక్కువ కావడంతో ధరల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోంది. గతంలో ప్లలె జనాభాలో 70శాతానికిపైగా రైతు కుటుంబాలు ఉండేవి. ఆ కుటుంబా ల్లోనూ దాదాపుగా అందరూ వ్యవసాయంలో భాగస్వాములు అయ్యేవారు. కానీ, ఇప్పుడు ప్లలెల్లో రైతులు 50శాతం కూడా లేరు.నిజానికి ప్లలెల్లో వ్యవసాయం ఇప్పుడు ప్రధాన వృత్తి కాదు. రియల్ ఎస్టేట్, రిటైల్ షాపులు సహా బట్టల దుకాణాలు, చికెన్ షాపులు ఇలా ఎన్నో ఉప వృత్తుల వైపు రైతు కుటుంబాలు దృష్టి సారిస్తున్నాయి. ఫలితంగా వ్యవసాయం, అంతరపంటలపై ఎవరికీ పెద్దగా ఆసక్తి ఉండటం లేదు.

గతంలో ప్రతి ఇంటికీ కూరగాయల పాదులు, కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, బర్రెల పెంపకం ఉండేది. కానీ, ఇప్పుడు వాటి పెంపకం రైతు కుటుంబాల జీవనశైలికి ఆటంకంగా మారింది. ఏదైనా పెళ్లి పేరంటానికి వేరే ఊరికి వెళ్లాల్సి వస్తే కోళ్లు, మేకలు, గేదెల కోసం ఎవరో ఒకరు తప్పక ఉండాల్సి వస్తుంది. అందుకు చాలామంది సిద్ధంగా లేకపోవడంతో వాటి పెంపకమే తగ్గిపోయింది. ప్లలెల్లోకి కూడా ప్యాకెట్ పాలు వస్తుండటంతో ఆవులు, బర్రెలను పెంచాల్సిన అవసరం ఏమున్నది? అనే ప్రశ్నలు వస్తున్నాయి. గతంలో అంతరపంటలు సహా ప్రధాన పంటలకు విత్తనాలు సొంతంగా అభివృద్ధి చేసుకునేవారు. ఇప్పుడు కంపెనీలే విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుండటం.. అంతరపంటల విత్తనాలు నాసిరకంగా ఉంటుండటంతో చాలామంది రైతులు శ్రద్ధ చూపడంలేదు. ఫలితంగా గ్రామాల్లో ఆదాయం చాలా తగ్గిపోయింది. ఒకప్పుడు బోడకాకరకాయ ప్లలెల్లో పెంటలపై మొలిచేది. వాటిని చాలామంది తినేవారు కూడా కాదు. కానీ, ఇప్పుడు పట్టణాల్లో దాని ధర కిలో 200పైమాటే.

పూర్వం రైతులు వరి, పెసర, కంది సజ్జలు, నువ్వులు, ఉలవలు, రాగులు, మినుములు పజ్జొన్నలు, ఎర్ర జొన్నలు, తెల్ల జొన్నలు, మక్కజొన్న, బుడ్డ శనగలు, అలసంద, గోధుమ తదితర పంటలు సాగు చేసేవారు. ఈ సంప్రదాయ వ్యవసాయం వల్ల ప్లలెల్లో గ్రామీణ స్వయం పోషక విధానం ఉండేది. కానీ.. ఇప్పుడు చిరుధాన్యాలు, ఆరుతడి పంటల సాగు తగ్గిపోయింది. దీంతో మనం చిరుధాన్యాలు, పప్పు దినుసులు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ఫలితంగా ధరలు పెరుగుతున్నట్లు సర్వేలు చెబుతుండగా.. సామాన్యుడు బతకలేని పరిస్థితికి వచ్చింది. వ్యవసాయం చేయడం దండుగ అని ఇప్పటికే చాలామంది రైతులు అభిప్రాయపడుతున్నారు. తమ పిల్లలను మాత్రం ఈ రొంపిలోకి దింపొద్దని బలంగా అనుకుంటున్నారు. చాలామందిలో ఈ అభిప్రాయం ఉండటంతో అసలు వచ్చే కొన్నేళ్లలో వ్యవసాయంలోకి కొత్త తరం వస్తుందా? అనే భయాలు నెలకొన్నాయి. గతంలో ప్రతి రైతు తమకు ఉన్న నైపుణ్యాలతో సాగు మెళకువలు పెంచుకుంటూ కొత్త ప్రయోగాలు చేస్తూ దిగుబడి పెంచుకునేవారు. రకరకాల ఉపయోగకరమైన చిరుధాన్యాలు సహా పప్పు దినుసులు సాగు చేసేవారు. కానీ, ఇప్పుడు ప్లలెల్లో ప్రధానంగా వరి.. తర్వాత మొక్కజొన్న, పత్తి తప్ప మిగతా పంటలపై దృష్టి పెట్టడంలేదు. వరికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుండటంతో పంటకు మినిమం గ్యారంటీ అన్న కోణంలో రైతులు ఆలోచిస్తున్నారు. కానీ, చిరుధాన్యాలు, పప్పుదినుసులు పండిస్తే అంతకుమించి లాభం వస్తుందని రైతులకు తెలిసినా.. ధైర్యం చేయలేకపోతున్నారు. అకాల వర్షాలకు ఇతర పంటలు నష్టపోతే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వదని.. దిగుబడి అనుకున్నంత రాకపోతే ఎలా అన్న భయాలు వారిని కొత్త పంటల దిశగా ఆలోచించనీయడంలేదు. ప్రభుత్వాలు, ముఖ్యంగా వ్యవసాయ అధికారులు చొరవ తీసుకుని రైతులకు తగిన సలహాలు ఇస్తే పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉంటుంది.మరోవైపు, పిల్లల చదవుల కోసం చాలా మంది యువ రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. ప్లలెల్లోని మౌలిక వసతుల లేమి వల్ల పట్టణాలు నగరాలకు వలసపోతున్నారు. వాచ్‌మన్ ఉద్యోగాలు, లేబర్ పనులు కూడా చేయడానికి వెనుకాడటం లేదు. చాలా రైతు కుటుంబాలు వ్యవసాయం నుంచి తప్పుకుంటుండటంతో రాబోయే రోజుల్లో కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంలోకి అడుగుపెడతాయి. రైతులనుంచి భూమి లీజుకు తీసుకుని వ్యవసాయం చేస్తాయి. పూర్తి యాంత్రీకరణతో ఆహార ఉత్పత్తులపై పూర్తి ఆజమాయిషీ సాధిస్తాయి. అప్పుడు కిలో రూ. 1000 అయినా ఆశ్చర్యం ఉండదు. పైగా కార్పొరేట్ కంపెనీలు అగ్రదేశాలకు ఎగుమతి చేయడానికే ఎక్కువ ఆసక్తి చూపుతాయి.. కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంపై ఆజమాయిషీ సాధిస్తే దేశంలో ఆహార లభ్యత సహా ఆహారపుటలవాట్లు కూడా వారే నిర్దేశిరచే పరిస్థితి వస్తుంది. దేశంలో సగటున వ్యక్తి ఆదాయం 12 ఏళ్లలో రెట్టింపైనా.. జీవన ప్రమాణాల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. సామాన్యుల రోజువారీ జీవనానికి కావాల్సిన నిత్యావసర వస్తువుల నుంచి వైద్యం వరకూ ఖర్చులు అంతే స్థాయిలో పెరిగాయి. 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగ దారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 ఆగస్టు నివేదికను ఎన్ఎస్ఎస్ఓ సంస్థకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది తయారు చేశారు. వీరు దేశవ్యాప్తంగా 1,114 పట్టణాల్లోని మార్కెట్లు, 1,181 గ్రామాల నుంచి సేకరించిన ధరల వివరాలతో సిద్ధం చేశారు. దాని ప్రకారం ఈ ఆగస్టు నివేదికను విడుదల చేశారు. ఇందులో ప్రధానంగా కీలకమైన నిత్యావసర సరుకుల ధరల్లో వ్యత్యాసం, సరుకుల వారీగా, రాష్ట్రాల వారీగా పేర్కొంది. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంపై దృష్టి సారించి..వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

సినీ కార్మిక పక్షపాతి ప్రభాకర్ రెడ్డి

సినీ నటుడు మందాడి ప్రభాకర రెడ్డి వర్ధంతి

తెలుగు చిత్ర సీమలో క్యారక్టర్ ఆర్టిస్టుగా పేరొందాడు ప్రభాకర్ రెడ్డి. మూడున్నర దశాబ్దాలకు పైగా చిత్ర రంగంలో ఉంటూ, అగ్ర హీరోలతో నటించి, 450కి పైగా సినిమాలలో విలన్ తో పాటు విభిన్న పాత్రలు పోషించిన తెలుగు సినిమా నటుడు ప్రభాకర రెడ్డిగా ప్రసిద్ధులైన డాక్టర్ మందాడి ప్రభాకర రెడ్డి (అక్టోబర్ 8, 1935 – నవంబర్ 26, 1997) సినీ కార్మికుల బ్రతుకు వెతలు సంపూర్ణంగా అవగాహన కలిగి ఉన్న క్రమంలో నిత్యం కార్మికుల కష్టాల గురించే ఆలోచించే వారు. అందుకే ఆయన కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందారు. ఒకప్పుడు మద్రాస్‌లోనే ఉండే తెలుగు సినీ పరిశ్రమను 90వ దశక ఆరంభంలో దాన్ని హైదరాబాద్‌కు తెచ్చేందుకు ఎన్టీఆర్, ఏఎన్నార్ సహా చాలా మంది ఎంతో కృషి చేసారు. అందులో ప్రభాకర్ రెడ్డి పాత్ర చాలా ముఖ్య మైనది. సినీ కార్మికులను సొంత మనుషుల్లా చూసుకునే వారు. ఎందరికో తన ఇంట్లోనే ఆశ్రయం ఇచ్చేవారు. పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చాక ఆయన సినీ కార్మికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ సినీ కార్మికుల సమాఖ్యను ఏర్పాటు చేసి దానికి అధ్యక్షుడిగా పనిచేశారు. సినిమాలనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న సినీ కార్మికులకు గూడు కల్పించాలన్న ఆలోచనతో ఒక కాలనీ ఏర్పాటు చేయడంపై తీవ్ర కృషి సల్పారు. చిత్ర పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్ వచ్చినప్పుడు అప్పటి హీరోలతో పాటు సినిమా ఇండస్ట్రీలో స్థిరపడిన చాలా మంది హైదరా బాద్‌లో స్థలాలు కొనుగోలు చేశారు. ప్రభాకర్ రెడ్డి కూడా గచ్చిబౌలి సమీపాన స్థలం కొన్నట్లు చెపుతారు. ప్రభాకర రెడ్డి మాత్రం పేద సినీ కళాకారుల కోసం తాను కొనుగోలు చేసిన (నేటి 10 కోట్ల విలువైన) స్థలాన్ని ఉచితంగా ఇచ్చినట్లు, అందులోనే కళాకారుల ఇళ్ళ నిర్మాణాలు జరిగినట్లు, అందుకే దానికి ప్రభాకర్ రెడ్డి స్మారకార్థం చిత్రపురి కాలనీ అంటారని ఇటీవల విస్తృత ప్రచారం జరిగింది. ఈ విషయంలో భిన్న కథనాలు, ప్రచారాలు ఉన్నా, కాలనీ నిర్మాణానికి కార్మిక నేతగా ఆయన చేసిన కృషి మాత్రం మరిచి పోలేనిది. చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు పొందిన సినీ కార్మికులంతా ఇళ్లను నిర్మించుకొని ఇంటి అద్దెల బాధను తప్పించు కున్నారు. సంపాదించే డబ్బులతో కుటుం బాలను పోషించు కుంటున్నారు. ఇక ప్రభాకర్ రెడ్డి స్వతహాగా వైద్యుడు అయినా నటన పై గల అనురక్తితో చాలా తెలుగు చిత్రాలలో నటించాడు. ఎక్కువగా ప్రతి నాయక పాత్రలలో నటించాడు. 37 ఏళ్ల కెరీర్‌లో దాదాపు 500 సినిమాల్లో నటించడం సామాన్య మైన విషయం ఏమీ కాదు. అయన రచయిత, నటుడు, దర్శకుడు, నిర్మాత కూడా. ఎన్టీఆర్, ఏఎన్నార్ సహా చిరంజీవి వరకు కూడా చాలా మంది సినిమాల్లో విలన్‌గానే కాకుం డా అనేక పాత్రల్లో నటించాడు ప్రభాకర రెడ్డి. ప్రభాకరరెడ్డి, సూర్యాపేట జిల్లా, తుంగతుర్తిలో లక్ష్మారెడ్డి, కౌసల్య దంపతులకు 1935, అక్టోబర్ 8 న జన్మించాడు. తుంగతుర్తిలో ప్రాథమిక విద్యాభ్యాసం తర్వాత హైదరాబాదులోని సిటీ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివాడు. 1955 నుండి1960 వరకు ఉస్మానియా వైద్య కళాశాలలో వైద్యవిద్యను అభ్యసించాడు. 1960లో గుత్తా రామినీడు దర్శకత్వం వహించిన చివరకు మిగిలేది సినిమాతో చిత్రరంగ ప్రవేశం చేశాడు. ఆ సినిమాలో ఒక మానసిక వైద్యుని పాత్ర పోషించాడు. ఈయన సినీ ప్రస్థానంలో మొత్తం 472 సినిమాల్లో నటించాడు. మంచి విజయాలను సాధించిన పండంటి కాపురం, పచ్చని సంసారం, ధర్మాత్ముడు, గృహప్రవేశం, గాంధీ పుట్టిన దేశం, కార్తీకదీపం, నాకు స్వతంత్రం వచ్చింది వంటి సినిమాలతో పాటు మొత్తం 21 తెలుగు సినిమాలకు కథలను అందించాడు. ప్రభాకర రెడ్డి 1997, నవంబరు 26వ తేదీన తన 62వ యేట హైదరాబా దులో మరణించాడు.1981 – నంది ఉత్తమ నటుడు – పల్లె పిలిచింది చిత్రం లోని నటనకు1980 – నంది ఉత్తమ నటుడు – యువతరం కదిలింది చిత్రంలోని నటనకు 1990లో చిన్నకోడలు సినిమాలో ఉత్తమ సహాయ నటుడిగా నంది పురస్కారం అందుకు న్నాడు. ఉత్తమ కథా రచయితగా గృహప్రవేశం, గాంధీ పుట్టిన దేశం సినిమాలకు నంది పురస్కారాలను అందుకున్నాడు.

-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

నవ్వుల పూలంగి రేలంగి

కమెడియన్‌గా, విలన్‌గా, క్యారెక్టర్ నటుడిగా, తన ప్రతిభను అన్ని కోణాల్లో ఆవిష్కరించిన హాస్య చక్రవర్తి రేలంగి. తెలుగు సినీ హాస్య నటుల్లో తొలి పద్మశ్రీ పురస్కారం అందుకున్న కామెడీ కింగ్. తెలుగు సినీ హాస్య సామ్రాజ్యాన్ని దాదాపు రెండు దశాబ్దాలు ఏకఛత్రాధి పత్యంగా ఏలిన హాస్యపు రారాజు రేలంగి. తెలుగు ప్రజల ఆదరాన్ని చూరగొన్నారు. 'మా రేలంగోడు' అని అభిమానంగా పిలిపించు కున్నారు. చెప్పులు లేకుండా నడచిన పాండీ బజారులో ఏనుగు అంబారీమీద ఊరేగాడు. పుట్టి పెరిగిన నేలమీద ఆయన గజారోహణం చేయించు కున్నారు. అసాధ్యాలను సాధ్యాలుగా మలుచు కున్నారు. అగ్రశ్రేణి హీరో రామారావు చేత బావా' ' అని ప్రేమతో, ఆదరంగా పిలిపించు కున్నారు. నటీనటుల చేత, జర్నలిస్టుల చేత సత్కారాలు పొందారు. దేశాధ్యక్షుని చేతి మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకొని తొలి హాస్యనటుడిగా చరిత్ర పుటల కెక్కారు... పుట్టిన నేలతల్లిని మరవకుండా చివరి దశలో అక్కడే తనువు చాలిం చారు. అంతటి గొప్ప పాత తరం నటుడైన రేలంగి వెంకట రామయ్య (13 ఆగస్టు 1910 – 26 నవంబర్ 1975) వర్ధంతి సందర్భంగా ఆయన జీవన ప్రస్థానంలో ప్రత్యేకతల గురించి తెలిపే చిరు ప్రయత్నం ఇది.

హాస్య చక్రవర్తి రేలంగి వర్ధంతి

రేలంగి తొలిరోజుల్లో తనపాటలు తనే పాడు కునేవారు. 'పాతాళ భైరవి'లో 'వినవే బాలా నా ప్రేమ గోలా', 'తాళలేనే నే తాళలేనే అమ్మలారా ఓయమ్మలారా', పాటలుబీ విప్ర నారాయణ సినిమాలో 'ఆడది అంటే లయంలయం ఆ నీడంటేనే భయం భయం' పాటబీ మిస్సమ్మ సినిమాలో 'ధర్మం చెయ్ బాబూ కాణీ ధర్మం చెయ్ బాబూ', ' సీతారాం సీతారాం, సీతారాం జై సీతారాం'బీ ఎత్తుకు పైఎత్తు చిత్రంలో 'ఎవడను కున్నావు' పాటలు వాటిలో కొన్ని మాత్రమే. సినిమాలన్నిటి లోనూ వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ, పాత్రోచితంగా సంభాషణలు నొక్కి వక్కాణించడం హాస్యనటుడిగా ఒక్క రేలంగికే సాధ్యమైంది. అందుకే హీరోతో సమాన ప్రాధా న్యంగా ఉండేలా రచయితలు రేలంగి పాత్రలను తీర్చిదిద్దారు. ఒక హీరో మరియు హీరోయిన్‌కు లభించే జీతం వలె రేలంగి వెంకట రామయ్యకు భారీ మొత్తాన్ని అందించారు. జెమినీ వారు నిర్మించిన 'బాల నాగమ్మ' (1942) చిత్రంలో తలారి రాముడు పాత్ర పోషించిన రేలంగి మళ్ళీ పదిహేడు సంవత్సరాల తరువాత శ్రీవేంకట రమణా వారు నిర్మించిన 'బాల నాగమ్మ' (1959) చిత్రంలో అదే పాత్రను పోషించడం విశేషం. అలాగే 'గొల్లభామ' (1947) చిత్రంలో ధరించిన విదూషకుడి పాత్రనే ఇరవై ఏళ్ల తరవాత 'భామా విజయం' (1967) చిత్రంలో తిరిగి పోషించారు.

రేలంగి పోషించిన ఏ పాత్రైనా కథలో ప్రధాన భాగంగా ఉండేదే కానీ, అతికించినట్లు

వుండేది కాదు. 'చెంచులక్ష్మి' చిత్రంలో నారదునిగా 'నీలగగన ఘన శ్యామా దేవా' అనే హరినామ కీర్తన చేస్తూ నటిస్తుంటే ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. రేలంగి కోసం 'సరదా సరదా సిగిరెట్టు ఇది దొరల్ తాగు బల్ సిగిరెట్టు' (సిరి సంపదలు), అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే (కులగోత్రాలు), హరి గోవింద గోవింద (వెలుగు నీడలు), ఇంగ్లీషులోన మ్యారేజి (ఆరాధన), గనగజా తనయం సహృదయం (వాగ్దానం), చెక్కిలి మీద చెయ్యి జేర్చి చిన్నదానా (మాంగల్యబలం), ఆ దేవుడు మనిషిగ పుట్టాలిరా (అంతస్తులు), నీసోకు చూడకుండ నవనీతమ్మో'%శ్రీ% (తోడికోడళ్ళు), భలే చాన్సులే బలే చాన్సులే (ఇల్లరికం) వంటి ఎన్నో సరదా పాటలు ఆరోజుల్లో సినిమాల్లో పెడితే ప్రేక్షకులు ఎంతబాగా ఆదరించారో చెప్పాల్సిన పనే లేదు. రేలంగి నటించిన చివరి సినిమా ఎన్టీఆర్ నటించిన 'నిప్పులాంటి మనిషి.

1970లో భారత ప్రభుత్వం రేలంగికి 'పద్మశ్రీ' అవార్డు ఇచ్చి సత్కరిం చింది. పద్మ పురస్కారం అందు కున్న తొలి హాస్య నటుడు రేలంగి కావడం విశేషం. శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయానికి రేలంగి సెనేట్ సభ్యుడుగా వ్యవహరించారు. ఆంధ్ర నాటక కళాపరిషత్తు, హైదరాబాదు వారు 1955లో రేలంగికి ఘనసత్కారం చేశారు.

తనవద్ద పనిచేసిన డ్రైవరుకు వృద్ధాప్యం వలన కళ్లు కనుపించక పోతే, అతనికి ఒక ఇల్లు కట్టించి నెలనెలా పించను వచ్చేలా కొంత పెద్ద మొత్తాన్ని బ్యాంకులో వేసి ఆదుకున్న మానవతా మూర్తి ఆయన. రేలంగి వృద్ధిలోకి వచ్చాక కష్టాలను, కష్టాలలో ఆదుకున్న మిత్రులను మరచి పోలేదు. తను తిండితిప్పలు లేకుండా అవస్థ పడిన వాడు కనుక, తను భోజనం చేసేటప్పుడు కనీసం పాతిక మందికి భోజనం పెట్టే సదాచారాన్ని పాటించారు.

నాటి అగ్ర కథా నాయకులు రామారావు, నాగేశ్వరరావు కన్నా ముందే చిత్రసీమలో అడుగు పెట్టినవాడు కావడంతో ఇద్దరూ రేలంగిని ఎంతగానో గౌరవించేవారు. వర విక్రయం సినిమాలో భానుమతి నటించ డానికి కారకులు రేలంగి. అలాగే అంజలీదేవి 'గొల్లభామ'లో నటించడానికి ఆమెను పుల్లయ్యకు పరిచయం చేసిన వ్యక్తి రేలంగి.

రేలంగి కాస్టింగ్ ఏజంటుగా పనిచేస్తుండడంతో కృష్ణవేణి, పుష్పవల్లి, హైమవతి, భానుమతి, అంజలీదేవి వంటి నటీమణుల్ని సినిమాల్లో పరిచయం చేసే గొప్ప అవకాశం రేలంగికి దక్కింది. 1910 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని రావులపాలంలో జన్మించి, 65 వ ఏట 1975 సంవత్సరంలో మరణించిన రేలంగి తెలుగు సినిమా మనగలిగినంత కాలం హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

చేనేతకు చేయూత అవసరం

చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య వర్ధంతి సందర్భంగా

భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమ పార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశ్యంతో జాతీయ చేనేత దినోత్స వంను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యర్ర మాద వెంకన్న నేత చేనేత దినోత్సవా నికి సరైన తేదీ కోసం అధ్యయనం చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చింది. మొదటి సారిగా 1905లో బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలోని టౌన్‌హాల్‌లో 1905 ఆగస్టు 7న భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్క రించడంతో పాటూ దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చారు.

భారతీయ చేనేతకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది, ప్రపంచంలో అతి కొద్ది దేశా లకు మాత్రమే ఈ ఘనత ఉంది. పురాతన కాలంనుంచి భారతీయ చేనేత వస్త్రాలు ప్రపంచమంతా ఎగుమతులు చేయబడేవి. భారతదేశంలో అతి ప్రా చీన పరిశ్రమ ఇది. ఒకప్పుడు దేశానికి పేరు, డబ్బు తెచ్చిన, వందల ఏళ్ల క్రితం నుంచీ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిన ఘనత ఈ పరిశ్రమకు ఉంది. శాతవాహనుల కాలంలో ఇక్కడి వస్త్రాలు యూరప్‌కి ఎగుమతి అయిన ఆధారా లున్నాయి. రెండువేల సంవత్సరాల క్రితం హంస' డిజైన్లతో ఉన్న భారతీయ వస్త్రాలు ఈజిప్టు కైరో నగరంలో లభ్యమయాయి.

కాలక్రమేణా బ్రిటిష్ పాలనలో, ఆ తరువాత పారిశ్రామికీకరణలో ఈ రంగం భారీగా దెబ్బతిన్నది. అగ్గిపెట్టెలో పట్టే మస్లిన్ చీరలను నేసిన ఘనచరిత్ర ఉన్న దేశం మనది. తరతరాలుగా చేనేత కుటుం బాలలో వారసత్వ కళగా ఇది కొనసా గుతోంది. కొన్ని కుటుంబ సభ్యులంతా కలిసి మగ్గాల మీద బట్ట నేస్తుండడం మనకు కనిపిస్తుంది. ప్రముఖ చేనేత కేంద్రాలలోని గ్రామాలలో, మొత్తంగా నేతపనిలో నిమగ్నమై ఉంటారు. ఉపాధి విషయంలో వ్యవసాయం తరువాత చేనేతది రెండవ స్థానం, కుటీర పరిశ్ర మల కింద కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తున్నది చేనేత పరిశ్రమ. ప్రత్యక్షం గా, పరోక్షంగా 70లక్షల మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి కల్పిస్తోంది, వీరు మగ్గాల మీద నేసిన వస్త్రాలు, దేశం మొత్తం వస్త్రాల ఉత్పత్తిలో 20% పైగా ఉంటాయి. ప్రపంచ చేనేత వస్త్రాలలో 90% పైగా భారత దేశంలో నేయబ డతాయి. భారత దేశంలో దాదాపు 150 చేనేత కేంద్రాలు ఉన్నాయని

అంచనా. నూలు, కాటన్, సిల్క్, పట్టు, ఇతర సహజంగా ఉపలబ్ధమయ్యే నార, పీచులతో అద్భుతమైన వస్త్రాలు తయారు చేస్తారు చేనేత కళాకారులు.

2008 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా జరుపుతుంది. 2008, ఆగస్టు 7న హైదరాబాదు లోని రవీంద్ర భారతిలో జరిగిన చేనేత దినోత్సవ వేడుకలకు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి రాజశేఖరరెడ్డి హాజరైనారు. 2012, ఏప్రిల్ 6న రవీంద్ర భారతిలో వెంకన్న సారధ్యంలో చేనేత దినోత్సవ చరిత్ర, ఆవశ్యకతను వివరిస్తూ స్వదేశీయం సంగీత నృత్య రూపకం ప్రదర్శించారు. 2012, ఆగస్టు 7న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుండి రాజ్ ఘాట్ వరకు చేనేత వాక్ చేసి జాతీయ స్థాయిలో ఈ దినోత్సవంపై ఆసక్తిని కలిగించారు. 2014లో అదే రాజ్ ఘాట్ లో చేనేత దినోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా వచ్చిన అప్పటి కేంద్ర జౌళీ శాఖ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రధానితో చర్చించి చేనేత దినోత్సవాన్ని అధికారికం చేస్తామని మాటిచ్చారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర ప్రాంత ప్రభుత్వాల అంగీకారంతో 2015, జూలై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారిక గెజిట్ విడుదల చేసింది. 2015,ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో అధికా రికంగా ప్రారంభించారు.

చేనేత పరిశ్రమ నేడు కుంటుపడింది. అనేక లోటుపాట్ల కారణంగా చేనేత కుటుంబా లకి గిట్టుబాటు ధర లభించడం లేదు. ముడి సరుకు అందుబాటులో లేకపోవడం దారం, నూలు, చెట్ల పూల రంగులుబీ కొనుగోలు చేయడానికి ఎంతో దూరాలు వెళ్ళాల్సిరావడంబీ ముడి సరుకు ధరలు పెరుగుదల- కాటన్/నూలు, సిల్క్, జనప ధరలు పెరగడంబీ ఎరువులు పురుగు మం దులు, రసాయనాల ధరలు పెరగడం వల్ల కాటన్ ధరలు విపరీతంగా పెరిగాయి. చేనేత రంగంలో మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు లేకపో వడంబీ ఎన్నో ప్రాంతాల్లో పరిశ్రమ కనీసావ సరాలైన స్థలం, నీళ్ళు, విద్యుత్తు కూడా అందుబాటులో ఉండవు. రంగులు డిజైన్లు క్షణక్షణం మారుతుంటాయి. కొత్త డిజైన్ల కొరత పరిశ్రమను దెబ్బతీస్తోంది. ఇది చేనేత కళాకారులు చేయలేక కాదు, డబ్బు పెట్టేవాళ్ళు రిస్క్' లేకుండా వ్యాపారం చేయాలను కోవడం కారణం. మార్కెట్ల వ్యవస్థ సదుపాయాలు లేకపోవడం. చేనేత పరిశ్రమ ఉత్పత్తులకు %-%పేటెంట్' లేకపోవడం వల్ల రక్షణ లేదు, అన్ని సంప్రదాయ డిజైన్లు అనుకరించి నకళ్ళు చేస్తున్నారు. చేనేత సహకార సంస్థలు రాజకీయ జోక్యం వల్ల, అవినీతి వల్ల నష్టాల పాలయా యి. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలలో సరైన నిధుల కేటాయింపులు లేకపోవడం, చేనేత డిజైన్లు నకలు/ కాపీ చేసి, పవర్లూమ్లులు అవే చేనేత అని చెప్పుకుని చెలామణి అయిపోతున్నాయి. తెలంగాణలో చేనేత రంగంలోని 40 వేల కుటుంబాలకు సంక్షేమ కార్యక్ర మాలు అమల పుతున్నాయి. పోచంపల్లి, ఆలేరు, కనుకుల, శాయంపేట, కమలా పూర్, ఆర్మూర్, వెల్టూర్, వేములవా డలో బ్లాక్ లెవల్ క్లస్టర్లు ఏర్పాటు అయ్యాయి. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు అభివృద్ధికి రూ.15 కోట్లు కేటాయించారు.

లాక్ డౌన్ మరింత ప్రమాదంలోకి తోసింది. చేనేత, మరనేత రంగాలు ఇప్పుడు ఇదే ఇబ్బందుల్లో ఉన్నాయి. లాక్ డౌన్ వల్ల బట్టల వ్యాపారం పూర్తిగా ఆగిపోయిం ది. దీని ప్రభావం నేత కార్మికులపై తీవ్రంగా ఉంది. ప్రస్తుతం నేత కార్మికు లుగా... ఒకరు చేతితో మగ్గంపై నేత నేసే వారు, చేనేత కార్మికులు. రెండో వారు, కరెంటు మెషీన్ల మీద నేతనేసే వారు మరనేత కార్మికులు. లాక్ డౌన్ ఇప్పుడు ఇద్దర్నీ ఇబ్బంది పెడుతోంది. ప్రభుత్వాలు చేనేత రంగానికి తగు ప్రోత్సాహం అందించడంతో పాటు, ప్రతి భారతీయుడు, తాము కొనే వస్త్రాలలో, దుప్పట్లు, తువాళ్ళు, కర్టెన్లు మొదలైన నిత్యం వాడే వస్తువుల్లో, కనీసం 15-20% చేనేత తయారీలు వాడగలిగితే, మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం మన గలుగుతుంది. చేనేత మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు మనుగడ సాగించ గలుగుతాయి. రెండున్నర దశాబ్దాలు చట్టసభలలో సభ్యులుగా ఉండి, చేనేతనే తన ధ్యాసగా శ్వాసగా జీవించి, చేనేత కార్మికుల స్థితి గతుల మెరుగుదలకు ఎన్నో పోరాటాలు చేసిన చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య వర్ధంతి సందర్భంగా చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేసు కోవాలి.

-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595495

రాజ్యాంగ మూల ప్రతి రూపకర్త బిఎన్ రావు

బెనెగల్ నరసింహా రావు భారత దేశంలో దాదాపు తెర మరుగైన వ్యక్తి, కనుమరుగైన పేరు. బి.ఎన్.రావుగా నాడు సుపరిచితులయిన ఆయన భారత రాజ్యాంగం రూపొందిం చిన అసలు వ్యక్తి అని తెలిస్తే ఆశ్చ

రక్తికట్టిస్తున్న రాజకీయం

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల నడుమ పొలిటికల్ గేమ్
- వేగంగా కండువాలు మార్చేస్తున్న లీడర్లు
- స్థానిక సమరానికి సిద్ధమౌతున్న పార్టీలు

"భద్రాచలం కేంద్రంగా రాజకీయం రంగులు మారుతోంది. నాయకులు తమ అవసరాల కోసం వేగంగా కండువాలు మార్చేస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల నడుమ స్టార్ట్ అయిన పొలిటికల్ గేమ్‌ని రాజకీయ పరిశీలకులు, నియోజకవర్గ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు"

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం): భద్రాచలం కేంద్రంగా నాయకులు పొలిటికల్ గేమ్ స్టార్ట్ చేశారు. ఫలితంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నడుమ రాజకీయం రక్తికట్టిస్తోంది. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, లోకల్ ఎలక్షన్స్, ఇసుక ర్యాంపులు లక్ష్యంగా రాజకీయం శరవేగంగా రంగులు మారుతోంది. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో తన బలం (వర్గం) పెంచుకునేలా అడుగులు వేస్తున్నారు. అందుకోసం భద్రాచలం నియోజకవర్గంలో ప్రత్యర్థి పార్టీగా ఉన్న బిఆర్ఎస్‌ని బలహీనపర్చే ప్రయత్నాలు ఆరంభించారు. మండలాల్లో బిఆర్ఎస్ పార్టీకి సమర్థ నాయకత్వం లేకుండా గులాబీ ముఖ్య నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి తమ వెంట తిప్పుకోవడానికి ఎమ్మెల్యే వెంకట్రావు వ్యూహాలు అమలు చేస్తున్నారు. బెల్లం చుట్టూ ఈగలు చేరినట్లు అధికారం చెంతకు నాయకులు పరుగులు తీస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి వచ్చి కాంగ్రెస్‌లో చేరే నాయకుల రాజకీయ భవిష్యత్తు, వారి ఆర్థికాభివృద్ధికి తెల్లం భరోసా ఇస్తుండటంతో గులాబీ నేతలు గోడ దూకుతున్నారు. భద్రాచలంలో ఒకవైపు బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్, మరోవైపు కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు రోజురోజుకి రసవత్తరంగా మారుతోంది.

వలసలను ఆపలేకపోతున్న బిఆర్ఎస్: బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రభావంగా నియోజకవర్గంలో రాజకీయంగా పెనుమార్పులు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులు తెల్లం ఆశీశ్శులతో కాంగ్రెస్‌లో చేరడానికి క్యూ కడుతున్నారు. ఈ వలసలను బిఆర్ఎస్ నాయకత్వం ఆపలేక పోతోంది. ఇదే తీరు కొనసాగితే చూస్తుండగానే బిఆర్ఎస్ ఖాళీ అయి 2014కి ముందు పరిస్థితి వచ్చినా ఆశ్చర్యం కాదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పార్టీ మారిన వెంకట్రావుపై వేటుపడి ఎమ్మెల్యే పదవి కోల్పోతే భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తుందనే ఆశతో ఉన్న బిఆర్ఎస్ నేతలకు హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు షాక్ ఇచ్చింది. ఉప ఎన్నిక వస్తే భద్రాచలం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలవాలనే ఆలోచనతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు భద్రాచలంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. భద్రాద్రి నాయకులను సమన్వయం చేసుకుంటూ ఉప ఎన్నికకు క్యాడర్‌ని సిద్ధం చేశారు. అయితే హైకోర్టు తీర్పు రేగా ఆశలపై నీళ్లు చల్లింది. కోర్టు తీర్పుతో బిఆర్ఎస్ శ్రేణులు నిరాశ నిష్పృహలకు లోనయ్యారు. గ్రామాల్లో పట్టు కలిగిన నేతలు పార్టీ మారుతుండటంతో అదే దారిలో కార్యకర్తలు చేజారే సూచనలు కనిపిస్తున్నాయి.

అధికార పార్టీలో ఆధిపత్య పోరు: అధికార కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్య పోరు మొదలైంది. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, ముఖ్యంగా భద్రాచలం నియోజకవర్గంలో భట్టి, పొంగులేటి, తుమ్మల వర్గాలుగా నాయకులు విడిపోయి పనిచేస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల నడుమ ఆధిపత్య పోరు కొనసాగుతోంది. ఈ ఇద్దరు నాయకులు అవసరాన్ని బట్టి ఒకే వేదికపై అడపాదడపా కలుసుకుంటున్నా ఎడముఖం పెడముఖంగానే ఉంటున్నారు. తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరి పొదెం వీరయ్య సీటుకి ఎసరు పెట్టారని పొదెం అభిమానులు అసంతృప్తితో రగిలిపోతున్నారు. మంత్రి పొంగులేటి అండతో భద్రాచలంలో మేమే నంబర్ వన్ అని తెల్లం వర్గం చెప్పుకుంటోంది. వచ్చే గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఎమ్మెల్యే వర్గీయులకే టిక్కెట్లు వస్తాయని, పార్టీ పదవులు సైతం ఈ నియోజకవర్గంలో తెల్లం సిఫార్స్ చేసిన వారికే దక్కుతాయని వారు ధీమాగా ఉన్నారు. అందుకే తెల్లం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఇది భట్టి, తుమ్మల వర్గీయులకు మింగుడు పడకుండా ఉంది. బిఆర్ఎస్ నాయకుల చేరికలతో భద్రాచలం కాంగ్రెస్ గులాబీమయం అవుతోందని, వలసల కారణంగా ఆది నుంచి కాంగ్రెస్‌లో ఉన్న వారికి గుర్తింపు, పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రాధాన్యత లేకుండా పోతోందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఎదురవుతున్న సమస్యని సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ దృష్టికి తీసుకపోవాలని భట్టి వర్గీయులు సిద్ధమౌతున్నారు. డిశంబర్ మొదటి వారంలో భద్రాచలంలోని అసంతృప్త నేతలు అంతా హైదరాబాద్ టూర్ ఫిక్స్ చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

అర్ధరాత్రి అనుమతుల వెనుక

దర్యాప్తు జరగాలి

- జగన్ -అదానీ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి
- సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల బహిరంగ లేఖ

అమరావతి: మాజీ సీఎం జగన్ అదానీతో చేసు కున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలను రద్దు చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆమె బహిరంగ లేఖ రాశారు. అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారమని.. ఈ అక్రమ ఒప్పందాలతో 25 ఏళ్ల పాటు పాటు ప్రజలపై రూ.లక్షన్నర కోట్ల భారం పడుతుందని అన్నారు. 'విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో గౌతమ్ అదానీ నుంచి రూ.1750 కోట్ల ముడుపులు అందుకున్న జగన్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీబీఐతో లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. ఈ విషయంలో లంచాలు తీసుకున్నట్లు ఇప్పటికే అమెరికాకు చెందిన దర్యాప్తు సంస్థలు నిరూపించాయి. జగన్ ఏపీ పరువును తీశారు. లంచాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. అదానీ దగ్గర నుంచి గుజరాత్ యూనిట్ ధర రూ.1.99 పైసలకు కొంటుంటే, ఏపీ మాత్రం యూనిట్ ధర రూ.2.49 పైసలుగా అగ్రిమెంట్ చేసుకు న్నారు.' అని షర్మిల మండిపడ్డారు. అదానీతో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలు మొత్తం సీఎంవో నుంచే నడిచాయని.. ఈ విషయాన్ని స్వయంగా అప్పటి విద్యుత్ శాఖ మంత్రి ఒప్పుకొన్నట్లు షర్మిల చెప్పారు. 'ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి కూడా ఎలాంటి ప్రజాభిప్రాయం సేకరించకుండా, అదే కంపెనీ ఇతర రాష్ట్రాల్లో చేసుకున్న ఒప్పందాలను పరిశీలించకుండా వెంటనే ఆమోద ముద్ర వేశారు. అర్ధరాత్రి హడావుడిగా చేసిన అనుమ తుల వెనుక దర్యాప్తు జరగాలి. అత్యవసరంగా సోలార్ పవర్‌ను కొనాల్సిన అవసరం ఏమొ చ్చిందో, నిజానిజాలు ఏంటో రాష్ట్ర ప్రజలకు తెలియాలి. అదానీతో ఒప్పందాల రద్దుతో పాటు కంపెనీని తక్షణమే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి. అలాగే 2019 నుంచి 2024 మధ్య అదానీతో జరిగిన ఒప్పందాల మీద పూర్తిగా విచారణ జరగాలి.' అని లేఖలో ప్రస్తావించారు. 'మన దేశం, రాష్ట్రం పరువు తీసేలా అంతర్జాతీయ మార్కె ట్‌లో చర్చల మీద చర్చలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా మీ కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదు. ముడుపుల అంశంలో కనీసం మీరు నోరు విప్పడం లేదు. ఇప్పటికే అమరావతి ఇన్నర్ రింగ్ ప్రాజెక్టుతో పాటూ, రోప్‌వే నిర్మాణం, బీచ్ శాండ్ ఉత్పత్తుల ప్రాజెక్టులు, కొత్తగా సోలార్, హైడ్రో పవర్ ప్రాజెక్టులు అదానీకి కట్టబెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం గారిని డిమాండ్ చేస్తున్నాం. ముడుపుల వ్యవహారంలో అదానీ కంపెనీ చేసే కుట్ర ఏంటో తేటతెల్లం అయ్యింది. అమెరికా దర్యాప్తు సంస్థల ద్వారా అసలు విష యం బయటపడ్డాక మళ్లీ మీరు కూడా ఆ కంపె నీతోనే ముందుకువెళ్తారా లేక రాష్ట్రంలో అదానీ గ్రూప్స్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెడతారా తేల్చుకోవాలి. గంగవరం పోర్టు అదానీకి అమ్మడంపైనా విచారణ జరగాలి. గంగవరం పోర్టు తక్కువ ధరకు కట్టబెట్టడం వెనుక దాగి ఉన్న మర్మ మేంటో కూటమి ప్రభుత్వం బయటపెట్టాలి. 2008న అప్పటి ప్రభుత్వం చేసుకున్న ఒప్పం దం ప్రకారం గంగవరం పోర్ట్ తిరిగి ప్రభుత్వ పరం అయ్యేలా చర్యలు చేపట్టాలి.' అని లేఖలో పేర్కొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచ్
నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్డు, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్-500038.
ఇ-మెయిల్ ఐడి: ubin0556009@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్డు, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్-500038 (తదనంతరం భాతా నార్సింగ్‌పల్లి బ్రాంచ్, మహబూబ్‌నగర్ ప్రాంతం నుండి బదిలీ చేయబడుతుంది) తెలంగాణ** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేదీ: 22.02.2024** ప్రకారము **రుణగ్రహీత(లు): 1. మెస్సర్స్ సరిత ఇండస్ట్రీస్ ప్రతినిధిగా ప్రొప్రైటర్ శ్రీమతి గంటెకంపు సరిత భర్త: జి. గోవింద రాజు, హామీదారులు: 1) శ్రీ బాషపాక హరి కృష్ణ తండ్రి: బాషపాక వెంకయ్య, 2. శ్రీమతి గంటెకంపు లక్ష్మమ్మ భర్త: గంటెకంపు అంజయ్య** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 92,44,593/- (రూపాయలు తొంభై రెండు లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల తొంభై మూడు మాత్రమే)**లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **21 నవంబర్, 2024**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **తేది: 21.02.2024 నాటికి రూ. 92,44,593/- (రూపాయలు తొంభై రెండు లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల తొంభై మూడు మాత్రమే) +** దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చుల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్వాధీనతా నోటీసు తేది: 04.06.2024 ఉపసంహరించబడినది.

స్థిరాస్తుల యొక్క వివరణ

1. శ్రీ బాషపాక హరి కృష్ణ తండ్రి: బాషపాక వెంకయ్యకు చెందిన తెలంగాణ రాష్ట్రం-508001, నల్గొండ టౌన్ మరియు జిల్లా, శాంతి నగర్ వద్ద బ్లాక్ నెం. 11, వార్డు నెం. 5 వద్ద సర్వే నెం. 83/ఎఎలోని నివాస ప్రాంతం నందు ప్లాన్ ప్రకారం మొత్తం ఏరియా 300.0 చ.గ.లు = 250.84 చ.మీ.ల విస్తీర్ణము కలిగిన రెసిడెన్షియల్ ఓపెన్ హౌస్ ప్లాట్ నందు గల డోర్ నెం. 5-11-251/2ఎ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** గంటెకము జ్యోతి @బాషపాక జ్యోతి యొక్క ప్లాటు, **పడమర:** 30'-0" అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల ప్లాటు, **దక్షిణం:** కత్తుల రేణుక యొక్క ప్లాటు.

2. శ్రీ బాషపాక హరి కృష్ణ తండ్రి: బాషపాక వెంకయ్యకు చెందిన తెలంగాణ రాష్ట్రం-508001, నల్గొండ టౌన్ మరియు జిల్లా, పానగల్ రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 1041 & 1042, 1043, 1044 & 1052లలోని నివాస ప్రాంతంలోని మొత్తం ఏరియా 533.22 చ.గ.లు = 445.92 చ.మీ.ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 56 & 57 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 30'-0" అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 68 & 69, **ఉత్తరం:** ప్లాట్ నెం. 55, **దక్షిణం:** 30'-0" వెడల్పు రోడ్డు.

3. శ్రీమతి గంటెకంపు లక్ష్మమ్మ భర్త: గంటెకొంపు అంజయ్యకు చెందిన తెలంగాణ రాష్ట్రం-508001, నల్గొండ టౌన్ మరియు జిల్లా, బొట్టుగూడ (రాజ్ నగర్) వద్ద బ్లాకు నెం. 7, వార్డు నెం. 5లో నివాస ప్రాంతంలోని మొత్తం ఏరియా 64.00 చ.గ.లు = 53.51 చ.మీ.ల విస్తీర్ణములో గల నివాస గృహము, డోర్ నెం. 5-7-250 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** కామన్ లేన్, **పడమర:** 8'-0" భూమి, **ఉత్తరం:** కత్తుల సంజీవ & ఇతరుల యొక్క గృహము, **దక్షిణం:** 20'-0" అడుగుల వెడల్పు రోడ్డు.

ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి,
తేది: 21.11.2024, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచ్
నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, ఎస్.ఆర్. నగర్, మెయిన్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ- 500038.

అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 6(2)/ 8(6)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** సెక్యూర్డ్ క్రెడిటార్ వారు డిమాండ్ నోటీసు జారీచేసి, నిర్ణీత కాలవ్యవధిలోగా బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరడమైనది. మీరు నిర్ణీత కాలవ్యవధిలోగా సదరు నోటీసును పాటించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత ఐబిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తులను అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తుల యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము మరియు బ్యాంక్‌చే వెచ్చించిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తుల అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.

1 **రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) మెస్సర్స్ ఎఫ్ఫార్ట్ డిజైన్స్ ప్రొప్రైటర్: శ్రీ కొండూరు నరసింగ్ రాజు,** నెం.47, హెచ్ఎండిఎ కమర్షియల్ కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్, తెలంగాణ **మరియు శ్రీ కొండూరు నరసింగ్ రాజు తండ్రి శ్రీ బాల స్వామి కొండూరు,** ఇం.నెం. 5-3-22-54, రోడ్ నెం.4, సాయి నగర్ కాలనీ, బోడుప్పల్ గ్రామం, హైదరాబాద్-500092. **హామీదారు/తనఖాదారు: 2) లేట్ శ్రీ కొండూరు బాలస్వామి, తండ్రి శ్రీ కె రాములు,** ఇం.నెం. 5-3-22-54 రోడ్ నెం.4, సాయి నగర్ కాలనీ, బోడుప్పల్ గ్రామం, హైదరాబాద్-500092. **3) మరణించిన శ్రీ కొండూరు బాలస్వామి ఎస్టేట్, ప్రతినిధిగా శ్రీ కొండూరు నరసింగ్ రాజు & ఇతరులు తండ్రి శ్రీ బాల స్వామి కొండూరు,** ఇం.నెం. 5-3-22-54, రోడ్ నెం.4, సాయి నగర్ కాలనీ, బోడుప్పల్ గ్రామం, హైదరాబాద్-500092.
డిమాండ్ నోటీసు తేదీ: 15.04.2024 స్వాధీనత ప్రకటన తేదీ: 11.10.2024
బకాయి మొత్తం: 31-10-2024 నాటికి రూ.31,78,927.74 (రూపాయలు ముప్పై ఒక్క లక్షల డెబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై ఏడు మరియు పైసలు డెబ్బై నాలుగు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు.
ఆస్తుల షెడ్యూల్
రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, బోడుప్పల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం.లు 47/భాగము, 49 & 50/భాగము లలోని 100 చ.గ.లు లేదా 83.6 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.54 (తూర్పు భాగము) యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.53, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.55, పడమర: ప్లాట్ నెం.54 పడమర భాగము.

2 **రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) మెస్సర్స్ జి2 ఎక్స్‌పోర్ట్స్ ప్రొప్రైట్రిక్స్: శ్రీమతి గుబ్బల శ్రీదేవి,** ప్లాట్ నం.101 మలయా 1, జయ భారతి గార్డెన్స్, మూసాపేట్ క్రాస్ రోడ్స్, హైదరాబాద్- 500081. **తనఖాదారు: 2) శ్రీమతి గుబ్బల శ్రీదేవి, భర్త లక్ష్మీనాథ్,** ప్లాట్ నం.783-4ఎ, మనాలి బ్లాక్, హిల్ కౌంటీ, బాచుపల్లి, హైదరాబాద్- 500090. **హామీదారులు: 3) శ్రీ గుబ్బల లక్ష్మీనాథ్, తండ్రి సుబ్రయన్ గుబ్బల,** ప్లాట్ నం.783-4ఎ, మనాలి బ్లాక్, హిల్ కౌంటీ, బాచుపల్లి, హైదరాబాద్-500090.
డిమాండ్ నోటీసు తేదీ: 02.07.2024 స్వాధీనత ప్రకటన తేదీ: 30.09.2024
బకాయి మొత్తం: 31-10-2024 నాటికి రూ.30,82,745.38 (రూపాయలు ముప్పై లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల నలభై ఐదు మరియు పైసలు ముప్పై ఎనిమిది మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు.
ఆస్తుల షెడ్యూల్
శ్రీమతి గుబ్బల శ్రీదేవి భర్త గుబ్బల లక్ష్మీనాథ్‌కి చెంది ఉండి తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, దూబచర్ల గ్రామం, లిల్లీపూర్, శ్రీ వెన్‌సాయి హెల్త్ విలేజ్, సర్వే నెం.లు 114, 115, 127, 128, 129, 130/4, 130/5, 130/6, 130/7, 130/8, 130/9 మరియు 130/10 లలోని ప్లాట్ నెం. 153లో 560 చ.గ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్లాట్ యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: 40'-00" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.152, తూర్పు: 40'-00" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.154.

3 **రుణగ్రహీత / తనఖాదారు పేరు మరియు చిరునామా: మెస్సర్స్ శ్వేత వైన్స్ ప్రతినిధిగా నక్కా సందీప్ గౌడ్,** షాప్ నెం. 1-1-17, వీధి నెం.1, హబ్సిగూడ, ఉప్పల్ మండలం, రంగారెడ్డి జిల్లా., హైదరాబాద్, తెలంగాణ. **నక్కా సందీప్ గౌడ్,** విల్లా నెం. 165, అశోక్ మాన్షన్, కొంపల్లి, సికింద్రాబాద్-500011. **నక్కా పెంటయ్య గౌడ్,** విల్లా నెం.165, అశోక్ మాన్షన్, కొంపల్లి, సికింద్రాబాద్-500011. **నక్కా ప్రభాకర్ గౌడ్,** విల్లా నెం. 165, అశోక్ మాన్షన్, కొంపల్లి, సికింద్రాబాద్-500011. **నక్కా చాముంచేశ్వరి,** విల్లా నెం.165, అశోక్ మాన్షన్, కొంపల్లి, సికింద్రాబాద్-500011.
డిమాండ్ నోటీసు తేదీ: 06-07-2018 స్వాధీనత ప్రకటన తేదీ: 03-05-2019
బకాయి మొత్తం: 30-09-2024 నాటికి రూ. 1,64,33,767.04 (ఒక కోటి అరవై నాలుగు లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల అరవై ఏడు మరియు పైసలు నాలుగు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు.
ఆస్తుల షెడ్యూల్
ఆస్తి 1: ఎన్.చాముంచేశ్వరికి చెంది ఉండి రంగారెడ్డి, అల్వాల్ గ్రామం, శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ, రెడ్డి ఎన్‌క్లేవ్ వద్ద ఉన్న సర్వే నెం.లు 60,61,62 & 63 లలోని 667 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ 136/1 వద్ద ఇం.నెం. 1-7-120/1/1 యొక్క చట్టబద్ధ తనఖా ఎక్స్‌టెన్షన్. **సరిహద్దులు:** తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: పొరుగువారి ఇల్లు, ఉత్తరం: బావి, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు.
ఆస్తి 2: శ్రీ ప్రభాకర్ గౌడ్ మరియు శ్రీ పెంటయ్య గౌడ్ పేరున ఉండి హైదరాబాద్, అల్వాల్, రోడ్ నెం.127, విశ్వం హోమ్స్, ఇం.నెం. ఇ4 లోని 625 చ.గ.లలో 8.68 చ.గ.ల వ్యక్తిగత ఏరియాలో 1/8వ వాటాగా గల భూమి మరియు 156.25 చ.గ.ల విస్తీర్ణము గల డూప్లెక్స్ ఇండిపెండెంట్ హౌస్ యొక్క చట్టబద్ధ తనఖా ఎక్స్‌టెన్షన్. **సరిహద్దులు:** తూర్పు: 33' వెడల్పు రోడ్డు, పడమర: డబ్ల్యు4 లోని డూప్లెక్స్ ఇల్లు (1-4-121/136 భాగము), ఉత్తరం: ప్లాట్ నెం.126లోని ఇల్లు, దక్షిణం: ఇ3 లోని డూప్లెక్స్ ఇల్లు (1-4-121/1/127 భాగము).

తేది: 21.11.2024 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఢిల్లీకి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి: ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్లారు. ఆయన ఎవరితో అయినా సమావేశం అవుతారా లేదా అన్న దానిపై స్పష్టత లేదు. అయితే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఇంట్లో జరగనున్న ఓ శుభకార్యంలో పాల్గొనే అవకాశం ఉంది. ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నారు కాబట్టి అధికారికంగా ప్రకటించలేదని అంటున్నారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కల్యాణ్ రెండో సారి ఢిల్లీ వెళ్తున్నారు. కొద్ది రోజుల కిందట ఆయన ఢిల్లీ వెళ్లి అమిత్ షాతో సమావేశం అయ్యారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం కోసం ఆయనను అమిత్ షా పిలిచినట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత ఇప్పుడు మరోసారి ఢిల్లీ వెళ్తున్నారు. పవన్ కల్యాణ్ ఢిల్లీలో రాజకీయ పరమైన సమావేశాలు జరిపే అవకాశం లేదేని అలాగే.. ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎంగా కేంద్ర మంత్రుల్ని.. కూడా కలిసే అవకాశం లేదని ఈ ఢిల్లీ పర్యటన పూర్తిగా వ్యక్తిగతమైనదేనని జనసేన వర్గాలు చెబుతున్నాయి. పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో ఎన్డీఏకు కీలక మిత్రపక్షంగా వ్యవహరిస్తున్నారు. మహారాష్ట్రలో చురుకుగా ప్రచారం చేయడంతో ఆయన ప్రచారం చేసిన అన్ని ప్రాంతాల్లోనూ అభ్యర్థులు మంచి విజయం సాధించారు. బీజేపీ అగ్రనేతల సూచనల మేరకే పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో ఎక్కువగా హిందూత్వవాదాన్ని వినిపిస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే ఈ విషయంలో స్పష్టత లేదు. ఈ అంశంపై ఆయన ఎప్పుడ

ఎల్ఓసి చెక్కులు అందజేసిన తుమ్మల యుగంధర్



ఖమ్మం, నవంబర్25 (నినాదం న్యూస్)

అనారోగ్యంతో బాధపడుతున్న లోహిత్ కు వైద్య ఖర్చు నిమిత్తం ముందస్తుగా ఎల్ఓసి చెక్కును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంజూరు చేశారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం పరికరబోడు తండాకు చెందిన లోహిత్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భూక్యా లోహిత కి హైదరాబాదులో మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్ చేతుల మీదగా 1,50,000 వేల రూపాయల ఎల్వోసి చెక్కును అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ధరావత్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- ఐకేపీ వీవోఏ జిల్లా జేఏసీ ఎన్నిక

కారేపల్లి నవంబర్ 25 నినాదం న్యూస్:

స్వయం సహాయక సంఘాల మహిళలు అర్థికంగా బలోపేతం చేయటం, వారి చైతన్యం చేయటంలో ముఖ్యభూమిక పోషిస్తున్న వీవోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వీవోఏల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. వీవోఏల జేఏసీ సమావేశం సోమవారం ఖమ్మంలో జరిగింది. ఈసమావేశంలో జేఏసీ నూతన కమిటీ ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా ఏన్కూర్ మండలానికి చెందిన మణి, కార్యదర్శిగా కారేపల్లి మండలానికి చెందిన బానోత్ రాంబాబు, కోశాధికారిగా కామేపల్లి మండలానికి చెందిన ఏ.మాన్‌సింగ్, ఉపాధ్యక్షులుగా రఘునాధపాలెం మండలానికి చెందిన రామారావు, సహాయ కార్యదర్శిగా ఎర్రుపాలెం మండలానికి చెందిన కే.హేమలత ను ఎన్నుకున్నారు. వీవోఏ లపై పని భారం పెరుగుతుందని దానికి అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలని, వీవోఏలపై స్థానిక సీసీ, ఏపీఎంల వేధింపులు ఆపాలని, కారేపల్లి మండలంలో జీవో నెం.58కి విరుద్ధంగా తొలగించిన ఇద్దరు వీవోఏ లను విధులలోకి చేర్చుకోవాలని సమావేశంలో తీర్మానించారు. జేఏసీ ఆధ్వర్యంలో వీవోఏ సమస్యలపై పోరాటాల రూపకల్పన చేయనున్నట్లు నూతన కమిటీ పేర్కొంది.

ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు

కారేపల్లి నవంబర్ 25 నినాదం న్యూస్:

కారేపల్లి మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైనాయి. సింగరేణి మండలంలో వరి కోతలు ఆలస్యంగా ప్రారంభం కావటంతో ఇప్పుడే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యంను తీసుకవస్తున్నారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యంకు మద్దతు ధర క్వింటాకు రూ.2320 తోపాటు బోనస్ క్రింద రూ.500 ఇస్తుండటంతో రైతులు తమ ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకరావటానికి ఆసక్తి చూపుతున్నారు. కారేపల్లిలోని కేంద్రానికి 500 క్వింటాళ్ల ధాన్యం వచ్చినట్లు ఐకేపీ సీసీ బీ.చైతన్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని తెలిపారు. రైతులు తాము పడిరచిన పంటకు మద్దతు ధర, బోనస్‌కు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని, బయట దళారుల తూకం మోసాలకు గురికావద్దని సూచించారు. కారేపల్లి గ్రామ సమాఖ్య నాయకురాలు కఅష్ణవేణి, ఆకౌంటెంజ్, నాగలక్ష్మి, ఏఈఓ మున్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలు త్వరగా పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మం, నవంబర్25(నినాదం న్యూస్)

ప్రజావాణి అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. –ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కూచిపూడి సన తన ఇల్లు వరదల్లో కొట్టుకొని పోయిం దని, తన పేరు సెకండ్ లిస్టులో సీరియల్ నెంబర్ 81లో ఉన్నదని, తనకు ఇంతవరకు ఎటువంటి సహాయం రాలేదని, తనకు సాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. –ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయి గూడెంకు చెందిన కట్ల రమాదేవి తనకు ప్రభుత్వ ఆసుపత్రిలో మూడవ కాన్పు జరిగిందని, బాబుకు బర్త్ సర్టిఫికెట్ జారీ చేయడం లేదని, దీని గురించి చాలా రోజులుగా కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నామని బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారి, ఖమ్మంకు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

–వేంనూరు మండలం కొత్త చౌడవరం గ్రామానికి చెందిన జి.శ్రీను తనకు దివ్యాంగుల కోటాలో చిన్న ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

– కొణిజర్ల మండల కేంద్రానికి చెందిన కొర్లపాటి ధనమ్మ తనకు ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేర చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి

- వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఖమ్మం, నవంబర్ 25 (నినాదం న్యూస్)

ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఖానాపురం హవేలీ నాల్గవ డివిజన్ లో 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి 43 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జి01 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన ప్రతిసారి అన్ని ప్రాంతాల ప్రజల అవసరాల మేరకు పనులు చేస్తున్నామని, ఎటువంటి రాజకీయ వివక్ష లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో మనం అనుకున్న అభివృద్ధి పనులు మొత్తం ఒకే రోజు చేయలేమని, ఒక పని తర్వాత మరోకటి అభివృద్ధి నిధులు సర్దుబాటు చేసుకుంటూ అభివృద్ధి

పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఖమ్మం నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకుని వచ్చి పరిష్కరిస్తానని అన్నారు. మొక్కల పెంపకం వాటి సంరక్షణ, కలెక్టరేట్ వరకు మొక్కలు పెంచి గ్రీనరీగా ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, నాలుగో డివిజన్ లో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెట్టడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని, చాలా మంది గ్రానైట్ ఫ్యాక్టరీలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారని, వారికి ఈ హెల్త్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల సమయంలో మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ఖమ్మం నగరం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారని, ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతతో సకాలంలో చేపట్టేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి అలియాస్ అయ్యప్ప రెడ్డి, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, మునిసిపల్ ఇఇ లు కృష్ణాలాల్, రంజిత్, డిఇ ధరణి కుమార్, ఏఇ యాకూబ్ వలీ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

వైరా, నవంబర్ 25 (నినాదం న్యూస్) :

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తోందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సోమవారం నాడు వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజా సంక్షేమ దిశగా నడుస్తుందన్నారు. ఈనాడు రైతుల కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే క్వింటాకు 500 రూపాయలు బోనస్‌గా ఇస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రైతు ఎప్పుడు కన్నీరు పెట్టకూడదని ఆలోచించి ఆనాడు రాహుల్ గాంధీ ఏదైతే హామీ ఇచ్చారని, ఆ హామీని తూచ తప్పకుండా ఈనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో రైతు పక్షాన పనిచేస్తున్నామని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నాను అన్నారు. ఎన్నడూ లేని విధంగా ఒక్క వైరా నియోజకవర్గంలోనే ఇప్పటికి 7 నుంచి 8 సార్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసి వారి ప్రయాణాన్ని సుఖవంతం చేయడమే కాకుండా వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా రవాణా వ్యవస్థ ఉండదన్నారు. ఇంకో విషయం ఏంటంటే ఈనాడు రైతులు కరెంటు బిల్లు కట్టకుండా మోటర్లు రన్ చేసుకుంటున్నారన్నారు. దానికి కావలసిన కరెంటుని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది అదేవిధంగా ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ని అందించి అదే విధంగా 500 రూపాయల గ్యాస్ సిలిండర్ను కూడా సబ్సిడీలో అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి మార్క్ ఫ్రెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, దొడ్డ పుల్లయ్య, యడ్లపల్లి వీరయ్య చౌదరి, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి, అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, మల్లు రామకృష్ణ, మట్టూరి కృష్ణారావు, పొట్టపల్లి శ్రీను మచ్చ వెంకటేశ్వరరావు (బుజ్జి), రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, చింతనిప్పు మాధవరావు, కట్ల సంతోష్, జవ్వాజి నాగరాజు, మట్టూరి నాగేశ్వరరావు, శీలం నాగిరెడ్డి, సేలం సురేందర్ రెడ్డి, గాంధీ తోటకూర నాగేశ్వరరావు, నర్వనేని గోపాలరావు, సత్తెనపల్లి నరసింహారావు, వైరా ఎమ్మార్వో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి ఏడి కరుణ శ్రీ, ఏవో మంజు ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ వన సమారాధన విజయవంతం

- డీసీసీబీ డైరెక్టర్, మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం, నవంబర్25(నినాదం న్యూస్)

. ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన యాదవ కురుమ బంధువుల మన సమారాధన కార్యక్రమంలో భారీ ఎత్తున వేలాదిగా పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధన్యవాదములు తెలిపినారు. సోమవారం నాడు అఖిలభారత మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేవలం మూడు రోజుల సమయంలోనే ఈ కార్యక్రమం నిర్ణయం తీసుకొని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అయినా కూడా అఖిల భారత యాదవ మహాసభ పిలుపుమేరకు వేలాదిగా కుటుంబాలతో సహా పాల్గొనడం యాదవుల ఐక్యతకు నిదర్శనమని, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్‌తో పాటు కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ యాదవ్, గొర్ల యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొని వారి ప్రసంగాలతో యాదవులకు, కురుమ లకు రాజకీయ చైతన్యం కలగాలని, స్ఫూర్తినింపడం చాలా సంతోషదాయకమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య,పొదిలి సతీష్, బండారు ప్రభాకర్, పొదిలి ఆదినారాయణ, తెల్లబోయిన రమణ చేతుల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

లాభదాయక యూనిట్లకు ప్రణాళికలు చేయాలి : కలెక్టర్

ఖమ్మం, నవంబర్25(నినాదం న్యూస్)

స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా ఆలోచన చేసి, యూనిట్లను లాభదాయకం చేయడానికి చర్చించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, తల్లాడ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటుచేసిన దేవహత్రేయ ఫ్యాన్సీ జనరల్ స్టోర్ ను ప్రారంభించారు. జనరల్ స్టోర్ ప్రోప్రయిటర్ దేవసుధ ని స్టోర్‌లో ఏమేం అందుబాటులో ఉంచారు, ఎంత ఋణం తీసుకున్నారు, ఇదివరకు వ్యాపార అనుభవం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాంతంలో డిమాండ్ ఉన్న వస్తువుల అమ్మకం చేయాలని, వినియోగదారునికి అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అన్నారు. వ్యాపార అభివృద్ధి కి ఇంకనూ చేయాల్సిన పనుల గురించి ఆడిగారు. లాభదాయకంగా స్టోర్ నడిచేలా అధికారులచే అందాల్సిన సహాయ సహకారాలు అందుతాయన్నారు. అనంతరం తల్లాడ మండలం అంజనాపురం గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో కూర్చొని మాట్లాడారు. వెదురుతో చాటలు, బుట్టలు, చేతి విసనకర్ర, అలంకరణ సామాగ్రి తయారీని పరిశీలించారు. మేదరి వృత్తిలో ఉన్నవారి గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమేం వస్తువులు తయారు చేస్తుంది, తయారీకి సమయం, ఖర్చు, ఇంతకు అమ్ముతున్నది, ఎక్కడ అమ్ముతున్నది అడిగి తెలుసుకున్నారు. తయారీకి ఖర్చు కంటే తక్కువ ధరకు అమ్మడం గ్రహించి, మధ్యవర్తులు లేకుండా నేరుగా వినియోగదారులకు అమ్మితే లాభం వస్తుందని, ఇందుకు షెడ్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం టిటిడిసి సమీపంలో ద్వారకా బజార్ త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు, ఇట్టి ఉత్పత్తులను ద్వారకా బజార్ లో నేరుగా అమ్ముకుంటే లాభదాయకంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఖమ్మం బ్రాండ్ ఏర్పాటు చేస్తామని, ఖమ్మం లో ఉత్పత్తులకు మేడ్ ఇన్ ఖమ్మం అని, ఖమ్మం బ్రాండ్ ప్రచారం చేస్తామని కలెక్టర్ అన్నారు. మహిళా శక్తి ద్వారా యూనిట్ల స్థాపనే కాక, స్థాపించిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా ప్రణాళిక చేస్తామన్నారు.మహిళలతో గ్రామాల్లో ఇబ్బందులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే దరఖాస్తులు స్వీకరించి అర్హులకు అందజేస్తామన్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. పాఠశాలలో ఇంకనూ అవసరం అయితే టీచర్లను ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎస్. సన్యాసయ్య, తల్లాడ ఎంపిడివో చంద్రమౌళి, డిపిఎం లు దర్గయ్య, శ్రీనివాస్, గ్రామ దీపిక విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలి

- మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

మహేశ్వరం, నవంబర్ 25 (నినాదం న్యూస్)

మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని ఉదయం 5 గంటలకు మున్సిపల్ కార్మికులతో సమావేశం ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. దత్తు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్-ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరై కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ తుక్కుగూడ మున్సిపల్ కార్మికులందరూ ఐక్యమత్యం కావాలని కార్మికులకు పిలుపునిచారు. మున్సిపల్ కార్మికులందర్నీ పర్మనెంట్ చేయాలన్నారు. పర్మనెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు అమలు చేయాలని అన్నారు. తుక్కుగూడలో రెండు పూటల పని విధానాన్ని రద్దు చేసి ఉదయం 6 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విధులు నిర్వహించే విధంగా అధికారులతో మాట్లాడతామని కార్మికులకు చెప్పారు. కార్మికులు విధులు నిర్వహించిన కూడా జీతాలలో కట్ చేస్తున్నారన్నారు. కార్మికుల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుపోయి కట్ చేసిన జీతాలు ఇప్పిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం 11.06.2021 జీ.ఓ.నెంబర్ 60ను విడుదల చేశారు. తుక్కుగూడ మున్సిపాలిటీలో జీ.ఓ ప్రకారం సూపర్ మేజర్స్ , ఎలక్ట్రిషన్ , డ్రైవర్స్, పంప్ ఆపరేటర్స్ (వాటర్ మెయిన్స్)లకు రూ.19500 వేతనాలు ఇవ్వాలని, అధికారులు ప్రభుత్వం ఇచ్చిన జీ.ఓ.లను కుడా అమలు చేయడం లేదని, ఇప్పటికైనా అధికారులు జీవో నెంబర్ 60ను అమలు చేయాలన్నారు. వంద మంది కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయాలపై కళాజాత

- ఆట పాటలతో అలరించిన కళాకారులు

కారేపల్లి, నవంబర్ 25 (నినాదం న్యూస్) :

రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సోమవారం కారేపల్లిలోని భాగ్యనగర్‌తండా, బాజుమల్లాయి గూడెం, చీమలపాడు గ్రామాల్లో జిలా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి చాపలమడుగు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కళాకారులు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమల్కుట ఆట పాటలతో అలరింరించారు. గ్రామ కూడళ్లలో డప్పు దరువుతో ప్రజలను సమీకరించి ప్రజాసంక్షేమ పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలో టీం లీడర్ చాపల మడుగు కోటేశ్వరరావు, కళాకారులు మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, కొమ్ము రమేష్, మేడ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పునీతులు పౌలు పేతురు దేవాలయ వార్షికోత్సవ మహోత్సవం

ఆళ్లపల్లి నవంబర్ 25 నినాదం న్యూస్

మండల కేంద్రంలోని రోమన్ కతోలిక మిషన్ (ఆర్.సి.యం) పునీతులు పౌలు, పేతురు దేవాలయ 13వ వార్షికోత్సవ మహోత్సవాన్ని సోమవారం రోమన్ కతోలిక మిషన్ చర్చి ఆళ్లపల్లి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికొత్సవ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు చర్చిల్లోని పని చేస్తున్న విచారణ గురువులు హాజరయ్యారు. సీనియర్ గురువు రెవరెండ్ మేడికొండ ఫ్రాన్సిస్, గోవా శౌరయ్యలు దివ్యబలి పూజ సమర్పణ చేశారు. రెవరెండ్ ఫాదర్ జ్వానేస్ పునీత పేతురు, పౌలు దేవాలయ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా క్రైస్తవ భక్తులకు సందేశం అందించారు. పౌలు అనగా చిన్నవాడిగా, పేతురు అనగా బండరాయి, క్రీస్తు ప్రభువు వెంట వారి పరిచర్యల గురించి ప్రేమ, దయ, కారుణ్యం, సహనం, ఓర్పు, పట్టుదల, దేవుని యందు భయభక్తులు కలిగి జీవించాలని, బండపై పునాదుతో కట్టిన గృహం గట్టిగా ఉన్నట్లుగానే ఆ క్రీస్తు ప్రభువు పట్ల భయభక్తులు విశ్వాసం నమ్మిక ఉన్నప్పుడు ఎన్నో దీవెనలు ఆశీర్వాదాలు కలుగుతాయని క్రైస్తవులకు, ప్రజలకు బోధించారు. పునీతుల తరహాలో

సర్వమానవాళి ప్రజలందరూ సన్మార్గంలో నడవాలని నిన్నువలే నీ పొరుగు వారిని ప్రేమించాలని, మోక్ష మార్గానికి వెళ్లాలంటే భూలోకంలో పుణ్యకార్యాలు, అన్నదానాలు, దైవకార్యాలను చేయడం, ఆధ్యాత్మి కంగా, విశ్వాసాలతో, నమ్మకంగా ఆ దేవాది దేవునిపై పూర్తిగా నమ్మిపూజలు, ప్రార్థనలు చేయాలని ప్రసంగిం చారు. విచారణలోని ఆళ్ళపల్లి, మర్కోడు, జిన్నల గూడెం, గుండాల, పలు గ్రామాలలోని ఆర్సియం చర్చి సంఘ విశ్వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పలువురి గురువులను స్థానిక విచారణ గురువు కూరపాటి యాకూబు పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పలు ప్రదేశాల విచారణలో నుండి విచ్చేసిన 14 మంది విచారణ గురువులు స్థానిక గురువు యాకోబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ గురువులు జోజప్ప, మ్యారియో, వినయ్ బాల అనిల్ జే ఆనంద్ ప్రేమ్ జయరాజు, ఆగస్టిన్, శౌరి, సుధాకర్, దీన సేవా సభ డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ చందాల్, దామరిస్, హెచ్ఎం సిస్టర్ మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, ఉపదేశి మధారయ్య, సంఘ నాయకులు కామల్ల రాంబాబు, నాగేశ్వరరావు, రామ్మూర్తి, అంతోని, యువజన నాయకులు మద్దెల నవీన్, జీవన్, జోజీ, బన్నీ, మరియదళం మహిళా నాయకులు పరమ సులోచన, రుక్మిణి, లలిత, అన్నపూర్ణ, రాజి, మంగ, ఏసుమని, జయమ్మ, సునీత, మౌనిక థెరీసా, మౌనిక, విజయలక్ష్మి, రమణ, కమల, కనకలక్ష్మి, పాస్టర్ అశోక్, ఇమ్మానుయేల్, సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ ఏసుపాదం, రెవెన్యూ గిరదవరి రామయ్య, పుష్కరాజు, ప్రవీణ్, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ వివాదాలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలి

- సివిల్ ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని పోలీస్ అధికారుల ఆదేశం
- భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 25 నినాదం న్యూస్
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన 18 మంది నుంచి ఎస్పి పిర్యాదులు స్వీకరించి, వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను అదేశించారు. అలాగే ప్రజల ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. సివిల్ వివాదాలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే సూచించారు. అలాగే శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు.

అయ్యప్ప మాలదారులకు అన్నదానం

చౌటుప్పల్ నవంబర్ 25(నినాదం న్యూస్)
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలికొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మలధారణ స్వాముల నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా సోమవారం బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించిన బొమ్మని నర్సింహ గౌడ్ లక్ష్మమ్మ వారి కుమారుడు బొమ్మని రాజశేఖర్ గౌడ్ శ్వేత వారి మనవడు అద్విక్ గౌడ్ గార్లు అన్నదానం నిర్వహించారు. వారి కుటుంబానికి అష్ట అయిశ్వార్యలు ఆయిరు ఆరోగ్యాలు ప్రసాదించాలి అని అయ్యప్పస్వామి మనసారా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వకులు తొర్పునురి నర్సిహ్మా గౌడ్, సన్నిధానం గురుస్వాములు చెవగొని మహేష్ గౌడ్, ఐతగొని శ్రీను గౌడ్, కళ్లెం నాగరాజు గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, పోల్దాస్ రాజు, మరగొని గణేష్ గౌడ్ చెరకు రాము గౌడ్, ఉప్కుగుల శ్రీశైలం గౌడ్, పబ్బు శ్రీకాంత్ గౌడ్ మేకల అనిల్ మలిగే రవి సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్ జగన్ చెరకు రాకేష్ గౌడ్ మార్గం శేఖర్ ఆప్పిడి శేకర్ రెడ్డి శివ చెవగోని శ్రవణ్ శ్రీకాంత్ గుండు రాజు చింతకింది గణేష్ పాల్గొన్నారు.

శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

చౌటుప్పల్ నవంబర్ 25(నినాదం న్యూస్)
అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణను ముగుదాల రమేష్ గౌడ్ సాహితీ దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ దాత మాట్లాడుతూ అయ్యప్ప మాల వేయడం పూర్వజన్మలు చేసుకున్న పుణ్యఫలం అయ్యప్ప మాల వేసుకున్న వారికి అన్నదానం చేయడం మా అదృష్టం అయ్యప్ప అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండి భక్తి మార్గంలో నడవాలని కోరారు . ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి చింతల సాయిలు పెద్దగోని రమేష్ గౌడ్ సుక్క సుదర్శన్ గుత్తికొండ సుధీర్ కుంటల శశికాంత్ గోషిక రాజేందర్ బోరం రాజశేఖర్ రెడ్డి బొడ్డు రాజేందర్ రెడ్డి మాదాని సంపత్ శ్రీను నరసింహ అనిల్ కుమార్ తూర్పాటి వెంకటేష్ బోరం దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

మహేశ్వరం, నవంబర్ 25 (నినాదం న్యూస్)

యువతి అదృశ్యమైన సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం సింగరేణి కాలనీ నివాసం ఉండే అలివేలు కుటుంబ సభ్యులతో కలిసి రెండవ కూతురు మహేశ్వరి ఈవెంట్స్కుతో జీవనోపాధి కొనసాగిస్తున్నారు. కూతురు మహేశ్వరి (16) డాన్సర్గా పని చేస్తుంది. ఆమె ఈవెంట్స్కు వెళ్లి సాయంత్రం వచ్చేది. ఇంటికి ఈనెల 18న తిరిగి కూతురు రాకపోవడానికి గమనించి ఆమె ఫోన్ నెంబర్లను సంప్రదించగా సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. ఇరుగు, పొరుగున బంధువుల ఇండ్లలో ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లగచర్ల ఘటనలో ... గిరిజన రైతులను బేషరతుగా వదలాలి

- అమాయక గిరిజన రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం
- ఇన్ని రోజులు జరిగిన పంట నష్టానికి పరిహారం ప్రభుత్వం అమాయక గిరిజనులకు ఇవ్వాలి
- అత్యుత్సాహం చూపించిన అధికార యంత్రాంగం మీద ఎస్సీ, ఎస్టీ కేసు లు నమోదు చేయాలి
- బాధ్యులు అయిన పార్టీ నేతలను గుర్తించి కఠిన చర్య తీసుకోవాలి
- లైవ్ రాష్ట్ర సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్



డోర్నకల్ /మరిపెడ నవంబర్ 25(నినాదం న్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో లగచర్ల అనే మంటలో గిరిజన రైతులు పడి కేసుల పాలు అయి సంగారెడ్డి జైలులలో మగ్గుతుంటే ఆ మంటలో కాంగ్రెస్ కుంపటి దగ్గర కొంత మంది లంబాడీ సంఘాల నాయకులు చలి మంట కాచుకుంటే బిఆర్ఎస్ కుంపటి దగ్గర కొంత మంది లంబాడీ సంఘాల నాయకులు చలి మంట కాచుకుంటూ జాతికి ద్రోహం చేస్తున్నారని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ధ్వజం ఎత్తారు. జాతి మీద చిత్త శుద్ధి ఉంటే పార్టీ లకు ప్రభుత్వానికి సింహ స్వప్నం లాగ మారాల్సిన ప్రతి పక్షం పాత్ర పోషించాల్సిన కొన్ని లంబాడీల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీ చెంచా లంబాడీ నేతల కు బానిసత్వం చేస్తూ కాన్షిరాం చెప్పిన చెంచాలకే చెంచాలుగా తయారు అయ్యారాని దుయ్యబట్టారు. ఈ సందర్భముగా కన్షిరాం చెప్పిన మాటలను మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది దేశంలో ఉన్న బహుజన కుల సంఘాలు ఒక చేతి తో అదుక్కొని పబ్బము గడుపుకుంటే తెలంగాణ రాష్ట్రం లో ఉన్న కుల సంఘాలు రెండు చేతులతో ఆదుక్కొని పబ్బము గడుపుకుంటున్నాయి అన్న మాటలను నిజం చేస్తూ లంబాడీ కుల సంఘాల నాయకులు తీరు ఉంది అని ఎద్దేవా చేసారు. కొడంగల్ లంబాడీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది మార్పు కావాలి అని బీజేపీ, తెరాస,కాంగ్రెస్లలో ఏ పార్టీనీ వదలకుండా అన్ని పార్టీలు తిరిగిన ఒక వ్యక్తిత్వం లేని నాయకుడిని గెలిపిస్తే ఆయనే మరల మా లంబాడీలకు హరి గోస పెట్టడాన్ని లంబాడీల ఐక్య వేదిక ద్వారా ఖండిస్తున్నాము అని తెలియ చేసారు. కొడంగల్లో మీ పరిశ్రమకు కావాల్సిన భూమి నీ అంత పెద్ద ఆసామి ఎవరు అంటే వారి భూమి లాక్కోవాలని, లేకుంటే మీ ఊరిలో ఆ పరిశ్రమ పెట్టుకోవాలి అని సూచించారు. ఈ రాష్ట్రం లో ఎవరు అయిన వ్యవసాయం మీద ఆధార పడి ఉన్నారు అంటే అది కేవలం లంబాడీ జాతి కాబట్టి అటువంటి వాటి వారిని ప్రోత్సహించి వ్యవసాయాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. రాష్ట్రం మొత్తం మీద దున్నలేని వారి భూమి నీ లంబాడీ రైతులు దున్నుకుంటారు అని అలా తక్కువ భూములు ఉన్న ఆ రైతులకు భూమి నీ సూచించి ప్రభుత్వమే కౌలుకు తీసుకొని లంబాడీ రైతులకు ఇవ్వాలి అని సూచించారు.

కోలాటా కళాకారులకు అండగా ఉంటా

- డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్

నూతనకల్ నవంబర్ 25 నినాదం న్యూస్
మండల పరిధిలోని కలలు నేర్చుకునే ప్రతి కళాకారుడికి అండగా ఉంటానని డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్ అన్నారు. ఆదివారం రాత్రి బక్కహేమ్లతండ గ్రామపంచాయతీ మానిసింగ్ తండ ఆవాసానికి చెందిన కోలాటాల బృందానికి చీరలు, గజ్జలు, కళాకారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలాటాలు వేసే కళాకారులు కోలాటాలు వేసే కళాకారులు ఓ చేతితో తాడు మరో చేరితో కోలాటమాడుతూ పాటలు పాడుతూ చుట్టూ తిరుగుతుంటే కళాకారుల చేతిలో తాళ్లు జడలుగా అల్లుకునే ప్రదర్శన చాలా కఠినమైన శిక్ష అన్నారు. తండాల్లో నీ ప్రజలు కోలాటాలలు నేర్చుకోవడం చాలా కఠినమైన శిక్షణ అయినా కూడా కలలపై మక్కువతో తండవాసులు ఈ ఆటను నేర్చుకోవడం సంతోషకరమన్నారు. ఆ తండా శ్రీ ఆంజనేయ సేవా సమితి యూత్ అధ్యక్షుడు బాలోజీ మాట్లాడుతూ కోలాటాల నృత్యం తెలుగు జానపదుల జీవితాల్లో పెను వేసుకుపోయిందని ఆయన అన్నారు. అదేవిధంగా పెద్దల్ని పిల్లల్ని అందర్నీ అల్లరించిన కళారూపం కోలాటం నృత్యాలు ప్రతి పల్లెలోని విరామ సమయంలో రాత్రిపూట పొద్దుపోయే వరకు చేస్తూ ఉంటారని ఆయన అన్నారు.

ఈనాటి కార్యక్రమంలో శిక్షకురాలు సంధ్యారాణి, దామోదర్, బాల్సింగ్, జలింధర్, నాగు, శ్రీకాంత్, ప్రకాష్ ,కోలాట బృందం, నాయకులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘనపై మేయర్కు కార్పొరేటర్లు ఫిర్యాదు

అల్వాల్, నవంబర్ 25 (నినాదం న్యూస్)
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ని తన కార్యాలయంలో కలిసిన మల్కాజిగిరి నియోజకవర్గ కార్పొరేటర్లు, ప్రోటోకాల్ ఉల్లంఘన, అధికారుల నిర్లక్ష్యం వంటి అంశాలపై మేయర్కు కార్పొరేటర్లు వినతి పత్రం అందజేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, అధికారులు ప్రోటోకాల్ కు విరుద్ధంగా జరిపిస్తున్నారని, స్థానిక బి.ఆర్.ఎస్ కార్పొరేటర్ల కు తమ డివిజన్లలో ప్రాధాన్యత ఇవ్వకుండా, అధికార పార్టీ నాయకుకు చెబితేనే పనులు జరుగుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి కూడా తెలియజేయకుండా పనులు మొదలుపెడుతున్నారని, అధికార పార్టీ నాయకుల కనుసన్నలలో అధికారులు పనిచేస్తున్నారు. అధికారులు బాహాటంగానే రాజకీయ ఒత్తిడి ఉందని పబ్లిగ్గా ఒప్పుకుంటున్నారని, సదరు అధికారులపై శాఖాపరమైన, క్రమశిక్షణ చర్యలు తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ ప్రకారం సెక్షన్ 153 - 154- 155 ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ప్రోటోకాల్ ఉల్లంఘనకు సంబంధించిన ఆధారాలు అనగా పత్రికలలో వచ్చిన వార్తలను కూడా అందించారు. మేయర్ను కలిసిన వారిలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం కార్పొరేటర్ సబితా, అనిల్, కిషోర్, నెరెడ్ మేట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

- అన్నదాన ప్రభువే.. శరణమయ్యప్ప
- శ్రీ సాయి మార్కెటింగ్ బుక్స్ డిస్ట్రిబ్యూటర్స్ రేసు సునీత సత్తిరెడ్డి



డోర్నకల్ /మరిపెడ నవంబర్ 25(నినాదం న్యూస్)
నియమా నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష..మనిషి ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుంది. మండల కాలం 41 రోజుల పాటు దీక్షలో ఉన్న భక్తుడు.. దీక్ష తర్వాత కూడా దుర్గాణాల ను వదిలి సన్మార్గంలో నడిచేలా చేస్తుంది. అందుకే పరమ పవిత్రమైన అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తుడినే దేవుడిగా భావిస్తుంటారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో రేసు వెంకట్ రెడ్డి నాగమ్మ దంపతుల కుమారుడు కోడలు రేసు సునీత సత్తిరెడ్డి,మనవండ్లు సాయి అన్నిక్ రెడ్డి,యువనిత్ రెడ్డి శ్రీ సాయి మార్కెటింగ్ బుక్స్ డిస్ట్రిబ్యూటర్స్ ఆర్ఎస్ ప్లాజా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప,ఆంజనేయ శివ స్వాములకు అన్నదానం నిర్వహించారు. తమలపాకు పండ్లను అందజేసి ఆశీస్సులు పొందారు. వ్యాపార రంగంపై అయ్యప్ప స్వామి అనుగ్రహం,ఆశీస్సులతో ప్రతి సంవత్సరం స్వాములకు అన్నదానం నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు గోలి శ్రీనివాస్,ఆలయ చైర్మన్ కొంపెల్లి సురేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ అలవాల ఉపేందర్ ప్రజాపతి, కార్యదర్శి దుకుంట్ల వెంకన్న,చెన్నూరు మహేష్,తాడూరి వీరన్న,డ్రిప్ బొల్లం శ్రీనివాస్,వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి. స్వాములు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు ప్రతినిధి, నవంబర్ 25 నినాదం న్యూస్
ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అయితే అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, సిపిఓ ప్రకాష్, డిడి పోచం, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణినీ,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ములుగు ప్రతినిధి, నవంబర్ 25 నినాదం న్యూస్
వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న క్రైస్తవ అభ్యర్తులు, సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సీహెచ్ రవీందర్రెడ్డి తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడు క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ఎంపిక చేయబడిన అర్హులైన క్రైస్తవ అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వంచే గౌరవ సత్కారం పొందుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. సామాజిక సేవారంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా రంగాలలో 10 సంవత్సరాల పైబడి విశేషమైన సేవలు అందించిన క్రైస్తవులు, విద్య, వైద్య సామాజిక సేవా రంగాలలో 30 సంవత్సరాలు దిగువ సేవ చేస్తూ ఉన్న క్రైస్తవ సంస్థలు గౌరవ సత్కారం అందుకొనుటకు అర్హులని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు, సంస్థలు తమ నామినేషన్ నిర్ణీత నమూనాలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారికి తమ దరఖాస్తులను డిసెంబర్ 05లోగా అందించాలన్నారు. నామినేషన్లు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ములుగు జిల్లా కార్యాలయంలో లభిస్తాయని ఆయన తెలిపారు.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

అల్వాల్, నవంబర్ 25 (నినాదం న్యూస్)
ఎంహెచ్ఆర్ కాలనీ సమస్యలపై అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎంహెచ్ఆర్ కాలనీ వాసులు ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, కృష్ణ ముఖ్యంగా జొన్న బండ నుండి మజీద్ వరకు నూతనంగా సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని, స్ట్రీట్ లైట్స్ కల్పించాలని పార్కు అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, రవీందర్ రెడ్డి, వసంతరావు, నవీన్ యాదవ్, ప్రకాష్ రావు, నాగభూషణం రావు పాల్గొన్నారు.ల

రక్తదానంతో అండగా నిలిచిన యువశక్తి ఫౌండేషన్

వికారాబాద్ నవంబర్ 25 (నినాదం న్యూస్)
యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసి అభాగ్యునికి ఆసరాగా నిలిచింది. జిల్లా లోని పరిగి నియోజకవర్గానికి చెందిన నర్సిములు అనారోగ్యంతో మహబూబ్ నగర్ లోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆపరేషన్ కోసం నర్సిములు ఒంట్లో సరిపడా రక్తం లేదని రక్తం ఎక్కించుకోవాలనీ వైద్యులు సూచించడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాగితాల మధును ఆశ్రయించారు. తన బృందం సభ్యుడు రాఘవేందర్ చేత రక్తదానం చేయించి, నర్సిములుకు కావలసిన ఆపరేషన్కు సహకరించారు. దీంతో నర్సిములు కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు

- మెనూ ప్రకారం భోజనం పెట్టండి
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ బ్యూరో, నవంబర్ 25 (నినాదం న్యూస్)
జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాల మేరకు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశిం చారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని వెనుకబడిన తరగతులు, సాంఘిక సంక్షేమ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు అందించే భోజనం అమలు తీరు, ఫుడ్ సేఫ్టీపై రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులతో పాటు ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్న సరఫరాదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా విద్యాసంస్థలకు ఆహార పదార్థాల సరఫరా, విద్యార్థులకు అందిస్తున్న విధానం గురించి సంబంధిత గురుకులాల అధికారులను, ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్న సరఫరాదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాలు పాటించకున్నా, సరైన ఆహార, పదార్థాలను అందించకున్నా సంబంధిత సరఫరాదారులకు ముందుగా నోటీసులను ఇవ్వాలని, వారి పనితీరు బాగా లేకుంటే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలు, గుడ్లు, పండ్లు ఎక్కడ కూడా సరఫరాలో ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు అందే విధంగా చూడాలన్నారు. హాస్టళ్లకు విద్యాసంస్థలకు, ఆహార పదార్థాలు సరఫరా చేసే విషయంలో ప్రణాళికబద్ధంగా వ్యవహరించాల న్నారు. విద్యార్థులకు ఒకే రకమైన పదార్థాలను అందించకుండా మెనూ ప్రకారం ఆహారాన్ని అందించే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

కేంద్ర బృందం రాక

- వచ్చే నెల 3 వరకు జిల్లాలో పర్యటన
- ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించనున్న అధికారులు
- హన్మకొండ కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం

వరంగల్ బ్యూరో, నవంబర్ 25 (నినాదం న్యూస్)
రాష్ట్రంలో అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర మానవాభివృద్ధి వనరుల సంస్థ అధికారుల బృందం జిల్లా పర్యటనకు వచ్చింది. అందులో భాగంగా సోమవారం నుంచి వచ్చే మూడో తేదీ వరకు జిల్లాలో ఎనిమిది మంది కేంద్ర అధికారుల బృందం పర్యటించనుంది. ఈ క్రమంలోనే సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో కేంద్ర అధికారుల బృందం సమావేశమైంది. ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్, తాటికాయల, పెద్ద పెండ్యాల, ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, కామారం, పెంచికల పేట గ్రామాలతోపాటు పరకాల మున్సిపాలిటీని సందర్శించనున్నారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల తీరుతెన్నులను కేంద్ర బృందం పరిశీలించనుంది. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శుభకార్యాలకు హాజరై ఆశీస్సులు అందజేసిన కార్పొరేటర్

కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (నినాదం న్యూస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ శ్రీరాంనగర్ వాస్తవ్యులు మనోహర్ – కస్తూరి కుమారుని వివాహానికి గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రావుల రాజు, సింగారం మల్లేష్, డివిజన్ పాస్టర్ల బృందం పాల్గొన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కూన మహాలక్ష్మి నగర్ భారతీయ జనతా పార్టీ కార్యకర్త చంప నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా మోర్చాఓబీసీ ఉపాధ్యక్షుడు లక్కోజి మురళీకృష్ణ, కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రావి నారాయణరెడ్డి నగర్ మంచినీటి ఇక్కట్లు తొలగించండి

కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (నినాదం న్యూస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రావి నారా రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాతాల గోపాల్ ఆధ్వర్యంలో ఐడిపిఎల్ జలమండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. రావి నారాయణరెడ్డి నగర్‌లో ఉన్న మంచినీటి సమస్యను వివరించి గత నాలుగు నెలల నుండి 10 రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా చేస్తున్నారని కాలనీవాసులు తీవ్రంగా మంచినీటి సమస్యను వివరించారు. అందుకు స్పందించిన జనరల్ మేనేజర్ ప్రతి నాలుగు రోజులకు ఒకసారి మంచినీళ్లు సరఫరా చేయమని అధికారులను ఆదేశించినట్లు గోపాల్ ప్రకటనలో పేర్కొన్నారు. పాల్గొన్న ఉపాధ్యక్షులు బి శ్రీనివాస్, కే పరమేష్, ఆర్గనైజర్ కే హనుమన్న, ఎస్ ప్రసాద్, బిక్షం, కే అనంతమ్మ, లక్ష్మి,నిర్మల, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కమిషన్ మీకోసమే.. అధైర్యపడకండి

- అధికారులపై దాడి సరికాదు
- ఇకనుంచి భయాన్ని వీడండి
- లగచర్ల రోటిబండా తాండ రైతులకు భరోసా
- అరెస్టు లు పహారా ఆపండి పోలీసులకు సూచన
- ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య



కొడంగల్ నవంబర్ 25 (నినాదం న్యూస్)
లగచర్ల ఘటన పూర్వపరాలు తెలుసుకునేందుకు సోమవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య తనబృందంతో కలిసి రోటి బండా తాండ, లగచర్ల రైతుల చెంతకు చేరి అక్కడి పరిస్థితులు, ఘటనా పూర్వపరాలపై ఆరాతీశారు. రైతుల ద్వారా వాస్తవాలు తెలుసుకున్న ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ అధికారులపై దాడి సరికాదన్నారు. ఇక్కడి రైతుల అభిప్రాయం లేకుండా ఒక్క సెంటు భూమి ప్రభుత్వం గానీ ఇతర ఏ ప్రైవేటు వ్యక్తులు కూడా లాక్కోడానికి వీలులేదనీ, రైతులు ఇక నుంచి భయాన్ని వీడి స్వేచ్ఛగా ఉండండనీ,మీ పక్షాన ఎస్సీ ఎస్టీ కమిషన్ పోరాడుతుందనీ భరోసానిచ్చారు. ఇకనుంచి పహారా కాయడం ఆపాలని, అరెస్టులు చేయడం ఆపేరండనీ, ప్రజలకు రక్షణ కలిగించే మీరే భయాన్ని కల్పిస్తే రైతులు ఎలా జీవనం సాగిస్తారనీ, అరెస్టు చేసిన రైతులందరినీ విడిచిపెట్టాలనీ పోలీసు అధికారులకు సూచించారు. కమిషన్ లగచర్లకు వెళ్తుందన్న విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు పరిగి పట్టణంలో కమిషన్ బృందాన్ని కలిసి రైతులకు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించారు.

అరెస్టైన మా బిడ్డలను విడిపించండి సారూ..
-కమిషన్‌తో మహిళలు

రైతులు మాత్రం భూములు ఇచ్చే ప్రసక్తే లేదని, ఈనేల విడిస్తే చావే మార్గం అని ఘంటాపథంగా కమిషన్ ముందర తెలిపారు. ఇందులో ఎవరి ప్రమేయం లేదని, ఏపార్టీ కూడా తమకు నూరిపోసింది కాదన్నారు. అరెస్టైన తమ బిడ్డలను జైలు నుంచి విడిపించి కుటుంబ సభ్యులందరినీ కలపాలని ఆవేదన వ్యక్తంచేశారు.

ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 25 నినాదం న్యూస్
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు ఆయన

తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశిం చారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజా వాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 54 మంది దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 25 నినాదం న్యూస్
ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి మైనింగ్, భూగర్భజలశాఖ, రెవెన్యూ, పంచాయితి, పోలిస్ శాఖల అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో ఇంటి నిర్మాణాల కోసం ఇసుక అవసరమైతే స్థానిక పంచాయితీ సెక్రటరీల ద్వారా రసీదు పొంది ఇసుక తరలించాలని తెలిపారు.

ప్రతి రోజు ఉదయం 6 గంటలనుండి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని, నిర్దేశించిన సమయం తదుపరి రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయితీ కార్యదర్శులు ఇసుక అనుమతులపై రిజిస్టర్ మెయింటెయిన్ చేయాలని పేర్కొన్నారు.
పోలీసు, రెవెన్యూ, మైనింగ్ తదితర శాఖల అధికారు లు తనిఖీలు చేపట్టి అనుమతులు లేని వాహనాలను అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ నారాయణ రావు, మైనింగ్ ఎడి జయరాజ్, భూగర్భజలాలు శాఖ ఎడి శ్రీనివాసరావు, ఆర్డిఓ మంగిలాల్, డిఎస్పీ సంపత్ రావు, తహసీల్దార్లు, సిఐలు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- మిల్లర్లకు కలెక్టర్ సత్య శారద వార్నింగ్
- ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్‌పై కలెక్టరేట్‌లో సమావేశం

వరంగల్ బ్యూరో, నవంబర్ 25 (నినాదం న్యూస్)
ధాన్యం కొనుగోలు, కస్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) విషయంలో జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో 2024– 25 ధాన్యం సేకరణ, రైస్ మిల్లులకు కస్టం మిల్లింగ్ రైస్ కేటాయింపు, అదనపు మిల్లింగ్ చార్జీలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమర్థవంతంగా నిర్వహించుటకు కలెక్టర్ మిలర్లకు పలు సలహాలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో లేదో పరిశీలించిన తర్వాత ఎటువంటి కోత విధించకుండా దిగుమతి చేసుకోవాలన్నారు. ఈ విషయంలో ఏ మిల్లరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అట్టి మిలర్లపై చర్య తీసుకోవటంతో పాటు, భవిష్యత్తులో ఎటువంటి వ్యాపారం చేయకుండా రద్దు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఇంఛార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ ఉమారాణి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

కుల గణన సర్వే డేటా పకడ్బందీగా నమోదు చేయాలి

- జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 25 నినాదం న్యూస్
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలల్లో జరుగుతున్న డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా భద్రత పాటించాలని తెలిపారు. ఏదేని సమాచారం బయటికి వెళ్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సూపర్ వైజర్లు పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నమోదులో ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా నమోదులు చేయాలని సూచించారు. నమోదులు తదుపరి ఎంపిడిఓ కార్యాలయాల్లో భద్రపరచాలని తెలిపారు. సమాచారం బయటకు పోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డేటా ఎంట్రీలో భద్రతా పాస్‌వర్డులను ఉపయోగించడం చాలా ముఖ్యమైన అంశమని ఆయన పేర్కొన్నారు. డేటా ఎంట్రీలు, ఆన్లైన్ సమయంలో సాఫ్ట్‌వేర్ భద్రత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతీ కాలాన్ని సూక్ష్మ పరిశీలన చేస్తూ నమోదు చేయాలని అన్నారు. సూపర్ వైజర్లు, నోడల్ అధికారులు తరచుగా తనిఖీలు చేస్తూ ప్రక్రియ పారదర్శకంగా జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇవన్ని పాటించడం ద్వారా డేటా భద్రతతో పాటు, నమోదు ప్రక్రియలో నాణ్యత ఉంటుందని అన్నారు. నమోదు ప్రక్రియలో కాలాలను పరిశీలించి రోజుకు ఎన్ని ఫారాలు నమోదు చేస్తున్నారని డేటా ఎంట్రీ ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు పేర్లు, ఫోన్ నంబర్లు కూడా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమీక్ష

ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 25 నినాదం న్యూస్
ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నేతృత్వంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, విద్యుత్, మెగా ప్రాజెక్టు అధికారులతో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన 60 వేల మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరాకు ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనలు మేరకు తక్షణమే అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇసుక రవాణా లో వే బిల్స్, ట్రాన్సిట్ ఫారాలు జారీ చేయాలని తెలిపారు. ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపించాలని తెలిపారు. భూ సేకరణ పూర్తి చేసిన ప్రాంతాల్లో వెంటనే పనులను ప్రారంభించాలని ఇరిగేషన్ ఇంజినీర్లను ఆదేశించారు. వచ్చే నెల 5వ తేదీన డ్రై రన్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. డ్రై రన్ నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని, సమన్వయం లోపం లేకుండా కార్యాచరణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం, పనుల ప్రాముఖ్యతను ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచడానికి కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ యాదగిరి, మైనింగ్ ఏడి జయరాజ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్డిఓ మంగిలాల్, మెగా ప్రాజెక్టు ఏజిఎం వైవి రావు, పాషా తదితరులు పాల్గొన్నారు.

17 శాతం తేమ వచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దు

- జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 25 నినాదం న్యూస్
ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎఫ్ఏక్యూ ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు డబ్బులు చెల్లింపు కోసం వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ సందర్శనలో అధికారులు రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించడం, నిర్దేశిత ప్రమాణాలను పాటించడం చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవడం గురించి వివరించారు. 17 శాతం తేమ వచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడితే కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలే భాద్యత ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు పంపాలని, ధాన్యం రవాణా సమాచారం మిల్లర్లుకు ఇవ్వాలని తద్వారా హమాలీలను సిద్ధంగా ఉంచడానికి, దిగుమతులు జాప్యం కాకుండా ఉంటుందని తెలిపారు. రైతులు ధాన్యంతో పాటు బ్యాంక్ పాసు బుక్, పట్టాదారు పాసు బుక్, ఏఈఓ దృవీకరణ, ఆధార్ కార్డు జిరాక్స్ తేవాలని సూచించారు. ధాన్యం రావడం ప్రారంభమైందని అన్ని జాగ్రత్తలతో తగు ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. సన్న, దొడ్డు రకం ధాన్యం బస్తాలు గుర్తు పట్టేందుకు వీలుగా ఎరుపు,ఆకుపచ్చ రంగులు గుర్తులు వేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, పిఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, డైరెక్టర్ పూజారి రాజేందర్, సీఈఓ పుట్ట సురేష్, జూనూతుల రవీందర్ రెడ్డి, వైనాల వెంకటేశ్వర్లు, ఆలూరు మొగిలి, దుర్గం రవి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

-గ్రీవెన్స్ డే లో ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

జగిత్యాల, నవంబర్ 25 (నినాదం న్యూస్): ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు.

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 10 రోజుల జైలు శిక్ష

జగిత్యాల, నవంబర్ 25(నినాదం న్యూస్):
మద్యం సేవించి వాహనా నడిపిన కేసులో ఒకరికి పది రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గంప కరుణాకర్ తీర్పునిచ్చారు.ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల విద్యానగర్ కు చెందిన నజీర్ ఉస్మాన్ షేఖ్ అనే వ్యక్తి మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో కేసు నమోదుచేసి సంబంధిత కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి పది రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకండి తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్.ఐ సూచించారు.

మున్సిపల్ విలీనంను వ్యతిరేకించిన బిఆర్ఎస్

-కొత్తపల్లి మునిసిపల్ చైర్మన్ రుద్ర రాజు

కరీంనగర్, నవంబర్ 25(నినాదం న్యూస్):
కొత్తపల్లి మున్సిపల్ పట్టణ కౌన్సిల్ సాధారణ సమావేశంలో. కొత్తపెల్లి మున్సిపల్ పట్టణాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయటంపై. సుదీర్ఘ చర్చను జరగగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా కొత్తపల్లి పట్టణాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయడానికి వ్యతిరేకిస్తూ తీర్మానించడం అయినది. బిజెపి కౌన్సిలర్లు కొత్తపల్లి పట్టణాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయడానికి సుముఖంగా ఉన్నామని తెలిపారు.దీనితోపాటు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలపనైనది. ఇట్టి సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కమిషనర్ కట్ల వేణుమాధవ్, మరియు కౌన్సిలర్లు. .మున్సిపల్ వైస్ చైర్మన్ జేరిపోతుల అంజలీ. జేరిపోతుల మొండయ్య. మానుపాటి వేణుగోపాల్. గున్నాల విజయ రమేష్. ఎస్ కే నజియా బాబా. స్వర్గం వజ్రా దేవి. గండు రాంబాబు. చింతల సత్యనారాయణ రెడ్డి. వేముల కవిత. మహమ్మద్ ఫక్రుద్దీన్. కట్ల మమతా సుధాకర్. షహనాజ్ మునవ్వర్ ఖాన్ . చెట్పల్లి ప్రభాకర్. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఇట్టి సమావేశానంతరం. బిఆర్ఎస్ కౌన్సిలర్లు కోఆప్షన్ మె0బర్లు. అందరూ కలిసి వెళ్లి లోకల్ బాడీస్ కలెక్టర్ ప్రవుల్ దేశాయ్ ని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

వైద్య సేవలో కొత్త ఒరవడిని సృష్టించాలి

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- దుర్గ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన ప్రణవ్

జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్) :
జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ లో సోమవారం అన్ని హంగులతో ఏర్పాటు చేసిన దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్. పడాల కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భవిష్యత్తులో నూతన ఒరవడికి నాంది పలకాలని ప్రణవ్ అన్నారు. సోమవారం దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన ప్రణవ్ మాట్లాడుతూ, కరీంనగర్ హన్మకొండ లోని ప్రైవేట్ హాస్పిటల్స్ కు దీటుగా అన్ని రకాల వైద్య సేవలతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జమ్మికుంటలో ప్రారంభించడం శుభసూచకమని ప్రణవ్ తెలిపారు. పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వైద్యులు భగవంతుడితో సమానమని దేవుడి తర్వాత ప్రజలు చేతులెత్తి మొక్కేది డాక్టర్లకే అని అలాంటి పవిత్రమైన డాక్టర్ వృత్తికి కళంకం లేకుండా మానవత దృక్పథంతో మెరుగైన వైద్య సేవలు పేద ప్రజలకు అందించాలని ఆయన హాస్పటల్ యాజమాన్యానికి సూచించారు. దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పడాల కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన డాక్టర్ల తో మెరుగైన వైద్య సేవలు అందించడంలో దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని 24 గంటల వైద్య సేవలతో అన్ని రకాల సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులో దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ సేవలు ఉంటాయని ఆయన తెలిపారు. కరీంనగర్ వరంగల్ పట్టణాలకు దీటుగా జమ్మికుంటలో దుర్గా మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభించడం సంతోషంగా ఉందని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దేశిని కోటి పూదరి రేణుక శివకుమార్ గౌడ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

- ఫాం హౌస్ టూ సచివాలయం పరిపాలన కొనసాగుతుంది
- రైతులకు నమ్మకం కలిగించేలా పాలకవర్గం పనిచేయాలి
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
- అట్టహాసంగా మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం

జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్): రైతును రాజుగా చేయడమే తమ ప్రభుత్వ విధానమని,రైతులకు నమ్మకం కలిగించేలా మార్కెట్ కమిటీ పనిచేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోమవారం హుజరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, దేశంలో రైతుల గురించి ఆలోచించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. కాళేశ్వరం నుండి చుక్క నీరు వాడకుండా ఈరోజు తెలంగాణలో పంటలు బాగా పండాయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రకృతి కూడా సహకరిస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ నాయకులు రైస్ మిల్లర్ల తో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూసిందని 20 వేల కోట్ల రూపాయలు రైస్ మిల్లర్ల దగ్గర ఉన్నాయని డిఫాల్టర్ల తో సమస్య సృష్టించాలని చూశారని ఆయన అన్నారు. ప్రభుత్వం రైస్ మిల్లర్లకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని ఆయన సూచించారు. సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని ఎక్కడైనా ఎవరికైనా రాకుండా ఉంటే ఏఈఓ లను సంప్రదించాలని ప్రతి ఇంటికి ఏ ఈ ఓ ల తో సర్వే చేపిస్తామని మంత్రి అన్నారు. 2 లక్షల రూపాయల రుణమాఫీ బాధ్యత ప్రభుత్వాన్ని దేని రైతు భరోసా కూడా పక్కగా ఇస్తాము సబ్ కమిటీ నివేదిక వచ్చిన తర్వాత అసెంబ్లీలో చర్చ అనంతరం రైతు భరోసా అందజేస్తామని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా చేసిన తర్వాత మహారాష్ట్ర ఎన్నికల్లో ఒక్క సీటు కూడా పోటీ చేయలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన 6 గ్యారంటీ లను అమలు చేశామని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో పనిలేని వ్యక్తులతో అనవసరమైన పోస్టులు పెడుతున్నారని ఆయన విమర్శించారు ప్రతి సంవత్సరం 3700 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి ఇస్తుందని ప్రభుత్వ విచ్చిన ఈ అవకాశాన్ని మహిళలకు ఉపయోగించుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకత పాటిస్తున్నామని మొదటి సంవత్సరం 3500 ఇండ్లు ఇవ్వబోతున్నామని రేషన్ కార్డులు కూడా త్వరలోనే అందిస్తామని ఆయన తెలిపారు. కుల గణన సర్వే తర్వాత దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా ఉండబోతుందని ఆయన తెలిపారు. అనంతరం హుజరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం చేత జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రమాణస్వీకారం చేయించారు.

రైతు సంక్షేమం కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమే.

నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని ఆయన అన్నారు.సోమవారం నాడు హుజురాబాద్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇటీవల కేటీఆర్ చేసిన ట్వీట్ పై స్పందించారు ప్రణవ్,తాను ప్రజల పక్షాన పోరాడే వ్యక్తినని సకాలంలో సీఎంఆర్ఏఫ్ చెక్కులు పంచకుండా రీల్స్ చేస్తూ టైంపాస్ చేసే ఎమ్మెల్యేకు పేద ప్రజల కష్టాలు ఏం తెలుసని అన్నారు.ఉపఎన్నిక సమయంలో ఇక్కడ పోటీ చేసి ఓడిపోయిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ చేత చెక్కులను ఎలా పంపిణీ చేశారని ప్రశ్నించారు.తాను ఓడిన పేద ప్రజల పక్షాన ఉంటానని తెలిపారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు తాను అండగా ఉంటారని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం రైతులకు వ్యాపారులకు అనుసంధానంగా పనిచేసే మంచి పేరు తీసుకురావాలని నూతన కమిటీకి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు రైతులు వ్యాపారస్తులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

ప్రైవేట్ ఉపాధ్యాయుల హెల్త్ కార్డుల మంజూరికి కృషి

- నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, నవంబర్ 25(నినాదం న్యూస్):
తన విద్యా సంస్థల్లో నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీతో పాటు వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి .నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం జన్నారం మండల కేంద్రం లో పలువురు పట్టభద్రులను కలిసి.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యారంగంలో అల్ఫోర్స్ సంస్థలను స్థాపించి క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన..తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను దక్కించుకున్నారు.గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను పట్టభద్రులు ఉపాధ్యాయులు నిరుద్యోగులు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఇప్పటికే ఉమ్మడి నాలుగు జిల్లాలు పర్యటించానని అన్ని వర్గాల నుండి తనకు సానుకూలంగా స్పందన వస్తుందని అన్నారు. ప్రస్తుతం తాను ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించినట్టు వెల్లడించారు.. రెండవ దాఫా ఓటరు నమోదు ప్రక్రియ డిసెంబర్ 09 వరకు ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.. ఓటరు నమోదు సులభతరం చేసేందుకు తాను మిస్డ్ కాల్ క్యాంపియన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.. తాము కేటాయించిన 9240021444 నంబర్ కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది నేరుగా వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని అన్నారు.నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి తాను రాజకీయంలోకి వస్తున్నట్టు తెలిపారు. గత కొన్నిసంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్టత సేవలు అందించారు. ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే వేతనం పట్టభద్రుల అభివృద్ధికి నిరుద్యోగ యువత కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారికి తోడ్పడుతానని ఇప్పటికే ప్రకటించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారు తప్పకుండా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి సన్మానం

జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్):
హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గాన్ని సన్మానించిన వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్. సోమవారం హుజరాబాద్ మార్కెట్ యార్డ్ ఆవరణంలో నూతన పాలకవర్గాన్ని వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శంకరపట్నం మండలాధ్యక్షులు బసవయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి,మాజీ ఎంపీటీసీ జీడీ దేవేందర్ చదువు జైపాల్ రెడ్డి, కట్కూరి ఉపేందర్ రెడ్డి, జున్నుతుల మల్లారెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ పాలకవర్గలను ఇటీవల నియమించగా ఈ రోజు హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గూడూరు రాజేశ్వరి- స్వామి రెడ్డి వైస్ చైర్మన్ గా కాచ పూర్ గ్రామానికి చెందిన తిరుపతి నియమించగా వారిని ఈరోజు సన్మానించడం జరిగింది

కోచింగ్ సెంటర్లకు అడ్డాగా మారిన అంబేద్కర్ స్టేడియం

కరీంనగర్, నవంబర్ 25(నినాదం న్యూస్):
కరీంనగర్లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో డీవైఎస్వి శ్రీనివాస్ డబ్బులు తీసుకుని ప్రైవేట్ ఆర్చర్ అకాడమీకి ఉచితంగా అంబేద్కర్ స్టేడియంలో స్థలం కేటాయించి, విద్యుత్ చౌర్యం పాల్పడుతున్న అకాడమీ నిర్వాహకులకు ఆశ్రయం ఇచ్చిన డీవైఎస్ వోను సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శేఖర్ మాట్లాడుతూ, కరీంనగర్ పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో డీవైఎస్ వోగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ తన ఇంటి నెం. 8-2-65/1, భగత్నగర్, కరీంనగర్లో నివాసం ఉంటున్న తన ఇంటి యజమాని కోసం అంబేద్కర్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం వెనుక రెండు నుండి నాలుగు గుంటల స్థలాన్ని ఆర్చరి అకాడమీ కోసం కేటాయించడం దుర్మార్గమని అన్నారు. నగరంలోని వివిధ కోచింగ్ సెంటర్లు అంబేద్కర్ స్టేడియంలో అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్ అడ్డగా చేసుకొని ఇలాంటి రుసుములు చెల్లించకుండా కోచింగ్ లు ఇస్తున్నాయని విమర్శించారు. కోచింగ్ సెంటర్ల వద్ద నుండి డివైయస్ఓ అడ్డగోలుగా డబ్బులు తీసుకొని ఈ వ్యవహారానికి తెరలేపరాని విమర్శించారు. నగరంలోని కోచింగ్ సెంటర్లకు అంబేద్కర్ స్టేడియం అడ్డగా మారడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఏ కోచింగ్ సెంటర్ నుంచి ఎన్ని డబ్బులు అంబేద్కర్ స్టేడియానికి చెల్లిస్తున్నారొ డీవైఎస్ వో ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలనే డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఒక కోచింగ్ సెంటర్ అర్చరి నిర్వహించుకోవడం కోసం అంబేద్కర్ స్టేడియంలో గల ఇండోర్ స్టేడియంకు లైట్లు అమర్చుకునేందుకు తన ఇంటి యజమానికి అనుమతి ఇచ్చి ఇండోర్ స్టేడియానికి లైట్లు ఏర్పాటు చేయించడం వెనుక ఎన్ని డబ్బులు చేతులు మారినయో తెలుపలని అన్నారు. అంతేకాకుండా నగరపాలక సంస్థ వీధి దీపాల నుంచి అక్రమంగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి ఆర్చరి స్థలం వద్ద లైట్లు ఏర్పాటు చేసినవారిపై, కోచింగ్ నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ కి కూడా పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.తన ఇంటి యజమానికి అంబేద్కర్ స్టేడియంలో స్థలం కేటాయించడమే కాకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడి ఆ స్థలం వద్ద కరెంట్ ఏర్పాటు చేసి ఇంటి యజమానికి అంబేద్కర్ స్టేడియాన్ని తాకట్టు పెట్టిన డీవైఎస్ వో శ్రీనివాస్ గౌడ్ ను పై సమగ్ర విచారణ జరిపించి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె. బద్రినేత పాల్గొన్నారు.

విహారయాత్రకు వెళ్లిన పారమిత విద్యార్థులు

కరీంనగర్, నవంబర్ 25(నినాదం న్యూస్):
పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థుల విహారయాత్ర స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన సుమారు 250 మంది పదవతరగతి విద్యార్థులు 5 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్టణం విహారయాత్ర కు వెళ్లారు. ఇందులో భాగంగా విద్యార్థులు కైలాసగిరి,రుషికొండ,ఆర్కే బీచ్, బొర్రా గుహలు,అరకు వ్యాలీ, పద్మపురం గార్డెన్, ట్రైబల్ మ్యుజియం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, సింహాచలం, గాలికొండ వ్యూ పాయింట్, కాఫీ తోటలను సందర్శించారు. విద్యార్థులలో ఒత్తిడిని తగ్గించి, మానసికోల్లాసం నింపడానికి ప్రతీ సంవత్సరం విహారయాత్రలకు పంపిస్తామని, దర్శనీయ ప్రదేశాలను సందర్శించడం విద్యార్థులలో నూతనోత్తేజం పెరిగి చదువు పై మరింత ఆసక్తి కనబరుస్తారని విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, రమణ, వినోద్ రావు హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు,రబీంద్ర పాత్రో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్):
జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యం.డి.సలీం ఇటీవల మక్కా కు పోయి వచ్చిన సందర్భంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ డా బల్మూరి వెంకట్ ని హైదరాబాద్ లోని నారాయణగూడ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మక్క నుండి తీసుకొని వచ్చిన ఎంతో పవిత్రమైన జం జం వాటర్ ఖర్జూర ప్రసాదం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ, ముస్లింలు ఎంతో పవిత్రంగా ఆరాధించే మక్కా మసీదును ఇటీవల దర్శించుకోవడం జరిగిందని అక్కడ నుండి తీసుకొచ్చిన ప్రసాదాన్ని ఎమ్మెల్సీ బలమురి వెంకట్ కి అందించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఎం ఎల్ సి బల్మూర్ వెంకట్ ని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి.సలీం పాషా, ఎగ్గని శ్రీనివాస్, రాష్ట్ర ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్,ఎడ్ల మహేందర్ ఉన్నారు .

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎండిఓ

కరీంనగర్, నవంబర్ 25(నినాదం న్యూస్):
ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో సోమవారం తిమ్మాపూర్ మండలా నికి చెందిన 105 మం ది లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులతోపాటు 20 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, ఉప తహసీల్దార్ కె.లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాలను అందిస్తోందన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆ సాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లబ్ధిదారులకే నేరుగా చెక్కులు అందజేస్తున్నామని, నియోజక వర్గంలో ఎక్కువ మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం సత్వరం అందించే విధంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మార్కెట్ డైరెక్టర్‌లను సన్మానించిన టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి

జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్) :
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గా ఎన్నికైన గడ్డం దీక్షిత్ గౌడ్ మానుపాటి సూర్య దొడ్డ శ్యాం కుమార్ లను సన్మానించిన టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి. ఇటీవల జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని మార్కెటింగ్ శాఖ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. పాలకవర్గంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి దొడ్డ శ్యాం కుమార్ యువ నాయకులు మానుపాటి సూర్య గడ్డం దీక్షిత్ గౌడ్ లను టీపీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి జమ్మికుంట లోని తన నివాసంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ డైరెక్టర్లు రైతులకు వ్యాపారులకు వారధిల పని చేయాలని రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మీకు అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వానికి మీరు మచ్చ లేకుండా పనిచేసే మీ బాధ్యతలను నిర్వర్తించాలని వారికి సూచించారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు.

పొద్దుతిరుగుడు గింజల్లో దాగున్న ఆరోగ్య రహస్యాలు!

మనకు ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే వాటిల్లో పొద్దుతిరుగుడు గింజలకు ఒక మంచి స్థానం ఉంది. పొద్దు తిరుగుడు గింజల్లో క్యాలరీలు, ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, మినరల్స్, ఆరోగ్యకరమైన కొవ్వు, పిండి పదార్థాలు, ఫైబర్ ఉంటాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది. శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల వచ్చే నష్టాలనుండి మన శరీరాన్ని కాపాడుతుంది. పొద్దు తిరుగుడు గింజలతో గుండె ఆరోగ్యం పొద్దుతిరుగుడు విత్తనాలలో బి విటమిన్ సమృద్ధిగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలలో థయామిన్, రిబోఫ్లావిన్, నియాసిన్ ఉంటాయి. ఇవి మన శరీరాన్ని అనేక విధాలుగా రక్షిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలు ముఖ్యంగా మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తనాళాలలో ఉండే చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో పొద్దుతిరుగుడు గింజలు కీలక భూమిక పోషిస్తాయి. "%ూబఅంష్ట్రఅఅవ ఎఱ్ఱుఎఅఅ%: సన్‌ఫ్లైన్ విటమిన్ గురించి మీకు తెలుసా..? ఎప్పుడు, ఎలా లభిస్తుందంటే.." పొద్దు తిరుగుడు గింజలతో యవ్వనంగా పొద్దుతిరుగుడు గింజల్లో విటమిన్ ఈ పుష్కలంగా ఉండడం వల్ల ఇది మన శరీరంలో కోల్పోతున్న కొలాజిన్ ఉత్పత్తికి దోహదం చేసి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పొద్దుతిరుగుడు గింజలను నిత్యం తీసుకుంటే చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. పొద్దుతిరుగుడు గింజల్లో ఉండే ప్రోటీన్, ఫైబర్ కారణంగా మన కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఇది మనను అతిగా తినడం నుండి నివారిస్తుంది. ఫలితంగా మనం ఆరోగ్యకరంగా బరువు తగ్గే అవకాశం కలుగుతుంది. పొద్దు తిరుగుడు గింజలతో ఎముకల ధృడత్వం పొద్దుతిరుగుడు గింజలలో ఉండే విటమిన్ ఈ తోపాటు, యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా మన కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది మనల్ని ఒత్తిడి నుంచి కాపాడుతుంది. పొద్దుతిరుగుడు గింజల్లో మెగ్నీషియం, కాల్షియం, మరియు కాపర్ పుష్కలంగా ఉండడం వల్ల ఇది ఎముకల బలాన్ని పెంచుతుంది. ఎముకలు దృఢంగా ఉండేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థకు, డయాబెటిస్ కంట్రోల్ కు బెస్ట్ ఫుడ్ పొద్దు తిరుగుడు గింజల్లో ఉండే ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ కారణంగా మన మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ఇది మన బ్రెయిన్ ఫంక్షన్ కు ఎంతగానో దోహదం చేస్తుంది. పొద్దుతిరుగుడు గింజల్లో ఉండే డైటరీ ఫైబర్ కారణంగా మన జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. మన జీర్ణ వ్యవస్థకు ఇది ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి.

అవని

చలి పెరుగుతోంది చర్మాన్ని రక్షించుకోండిలా!

నవంబర్ మాసం పూర్తయి డిసెంబర్ మాసం కూడా వస్తోంది. ఇక చలి ఇప్పటికే చంపేస్తుంది. ముందు ముందు డిసెంబర్, జనవరి నెలలలో విపరీతంగా చలి ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఇప్పటికే శీతాకాలం కారణంగా చర్మం పొడి బారటం ప్రధానంగా కనిపిస్తుంది. శీతాకాలంలో చర్మం పొడిబారకుండా ఉండేందుకు ఖచ్చితంగా తగిన జాగ్రత్తలను తీసుకోవాలి .మన వంటింటి చిట్కాలతోనే మన చర్మాన్ని కాపాడుకోవచ్చు. అవేమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చలికాలం చర్మ సంరక్షణా చిట్కాలు శీతాకాలంలో చర్మం పొడిబారి బారకుండా ఉండేందుకు కొబ్బరి నూనెను ఉపయోగించడం మంచిది. కొబ్బరి నూనె పొడిబారిన చర్మానికి కావలసిన తేమను అందించి చర్మం సాఫ్ట్ గా ఉండేలా చేస్తుంది. కొబ్బరి నూనెలో ఉండే ఫ్యాటీ యాసిడ్ చర్మానికి మెరుపును ఇస్తుంది. ఇక శీతాకాలంలో చర్మ సౌందర్యం కోసం, చర్మం తేమగా మృదువుగా ఉండడం కోసం పాలను ఉపయోగిస్తే మంచిది. పాలలో దూది నానబెట్టి ముఖంపైన అద్దితే చర్మం తాజాగా కనిపిస్తుంది. "శరీరంలో యూరిక్ యాసిడ్ పెంచే కూరగాయలు.. ఎక్కువ తిన్నారో..?" ఇంట్లో ఉండే వీటితో చర్మానికి నిగారింపు ఇక శీతాకాలంలో చర్మం పొడిబారి పగిలిపోయి అసహ్యంగా కనిపించకుండా తేనెను అప్లై చేయడం కూడా ఎంతో మంచిది. పొడిబారిన చర్మంలో తేమదనాన్ని సంతరించుకునేలా తేనె బాగా పనిచేస్తుంది. తేనెను ఒక పల్చని పొరలా చర్మంపై అప్లై చేయడం వల్ల మన చర్మం సున్నితత్వాన్ని, నిగారింపును సొంతం చేసుకుంటుంది. శీతాకాలంలో చర్మం తేమ కోసం ఇలా చెయ్యండి ఇక శీతాకాలంలో చర్మాన్ని కాపాడుకునేందుకు కీరదోస చాలా బాగా పనిచేస్తుంది. కీరదోస చర్మాన్ని చల్లగా ఉంచడమే కాకుండా, చర్మం లో తేమని పెంచి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. చాలామంది శీతాకాలంలో చల్లగా ఉండడం వల్ల ఎక్కువగా నీరు తాగరు. దీనివల్ల శరీరం డి హైడ్రేడ్ అయ్యి చర్మం పొడి బారుతుంది. చర్మాన్ని తేమగా ఉంచడానికి ప్రతిరోజు తగినంత నీటిని తప్పనిసరిగా తాగాలి. అలోవెరా జెల్, పెట్రోలియం జెల్లీలతో చర్మం నిగారింపు ఇక శీతాకాలంలో పొడి చర్మం వల్ల కలిగే ఇబ్బందుల నుండి అలోవెరా జెల్ ఉపశమనాన్ని ఇస్తుంది. అలోవెరా జెల్ చర్మాన్ని సహజంగా తేమతో ఉంచి పొడిబారడం నుండి కాపాడుతుంది. శీతాకాలంలో పెట్రోలియం జెల్లీ కూడా చర్మం పొడిబారకుండా రక్షణ నిస్తుంది. ఇక శీతాకాలంలో చర్మం పొడిబారకుండా నిగారింపును సొంతం చేసుకోవాలంటే పైన పేర్కొన్న చిట్కాలను ట్రై చేసి చూడండి.

పురుషులకు ప్రాణసంకటంగా ప్రొస్టేట్ క్యాన్సర్

క్యాన్సర్‌ను చాలా భయంకరమైన రోగంగా భావిస్తారు. కానీ ప్రారంభ దశలో గుర్తించి, సరైన చికిత్స తీసుకోవడం ద్వారా ప్రొస్టేట్ క్యాన్సర్ బారినపడిన చాలామంది పురుషులు దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించగలరు. కుటుంబం కోసం పాటుపడే క్రమంలో మగవారు తమ స్వంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. అదే వారి పాలిట శాపంగా మారుతుంది. సమయానుగుణంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకు ప్రోత్సహిస్తే ఈ తరహా క్యాన్సర్స్ నుంచి తప్పించవచ్చు. సీమెన్ తయారుచేసే చిన్న గ్రంథికి వచ్చే క్యాన్సర్‌ను ప్రొస్టేట్ క్యాన్సర్ గా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా పురుషుల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అత్యంత సాధారణ క్యాన్సర్లలో దీన్ని ఒకటిగా పరిగణిస్తారని గణాంకాలు చెబుతున్నాయి. దాదాపు ప్రతి 8 మంది పురుషుల్లో ఒకరికి వారి జీవితకాలంలో ఈ క్యాన్సర్ నిర్ధారణ



అవుతుంది. ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. 60 శాతం ప్రొస్టేట్ క్యాన్సర్ కేసులు 65 ఏళ్లు పైబడినవారిలో కనుగొనబడ్డాయి. 2020లో 1.4 మిలియన్ కొత్త కేసులు గుర్తించగా, 2040 నాటికి ఈ సంఖ్య 2.9 మిలియన్‌కు పెరగనుందని అంచనా. "ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌ల్లో ఫుడ్ తింటున్నారా? ఎంత డేంజరో తెలుసా?" కానీ ప్రారంభ దశలో ఈ క్యాన్సర్‌ను గుర్తించి, సరైన చికిత్స తీసుకుంటే ఫలితాలు చాలా మెరుగ్గా ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. 80-85 శాతం ప్రొస్టేట్ క్యాన్సర్ కేసులు ప్రారంభ దశలలోనే గుర్తించబడతాయి. అప్పుడే చికిత్స పొందిన పురుషుల్లో చాలా మంది ఐదేళ్ల తర్వాత ఈ వ్యాధి నుంచి విముక్తి పొందుతారు. అనంతరం దాదాపు 95 శాతం మందికి 15 ఏళ్లు జీవించే అవకాశం ఉంది. ప్రొస్టేట్ క్యాన్సర్ కేసులలో 5-10 శాతం వంశపారంపర్యంగా సంక్రమించేవే. తండ్రి లేదా సోదరుడికి ఈ వ్యాధి ఉంటే ఆ వ్యక్తి దీని బారిన పడే అవకాశం రెట్టింపు అవుతుంది. అయితే జన్యు పరీక్షలలో పురోగతి, క్యాన్సర్ గురించి విశ్లేషణ దానిని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. డిసైఫర్ వంటి పరీక్షలు 22 జన్యువుల కార్యకలాపాలను విశ్లేషించి, క్యాన్సర్ ఇతర అవయవాలకు వ్యాపించే అవకాశాన్ని అంచనా వేస్తాయి. తద్వారా పరిస్థితి తీవ్రతరం కాకుండా అడ్డుకునే అవకాశం లభిస్తుంది. తదనుగుణంగా వైద్యుల సలహాలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని క్రమంగా మెరుగుపరచుకోవచ్చు.

ఖాళీ కడుపుతో ఈ ఒక్కజ్యూస్ తాగితే చాలు.. ఫ్యాట్ మొత్తం కరిగిపోవాల్సిందే!

గోధుమ గడ్డి జ్యూస్‌ను ఆరోగ్యానికి మేలునిచ్చే "సూపర్ ఫుడ్"గా భావిస్తారు. ఎందుకంటే ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ జ్యూస్ పలు పోషకాలతో నిండి ఉండటమే కాకుండా, శరీరాన్ని శక్తివంతంగా శుభ్రపరచే సహజ మార్గాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఖాళీ కడుపుతో గోధుమ గడ్డి జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యానికి అనేక లాభాలు కలుగుతాయి. 1. డీటాక్సిఫికేషన్‌లో సహాయపడుతుంది గోధుమ గడ్డి జ్యూస్ అద్భుతమైన డీటాక్సిఫైయింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది లివర్‌ను శుభ్రం చేయడంలో సహాయపడుతుంది, శరీరంలో నిల్వైన హానికరమైన టాక్సిన్లను తొలగిస్తుంది. దీని వలన శరీర శుద్ధి ప్రాసెస్ వేగవంతం అవుతుంది. గోధుమ గడ్డి జ్యూస్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ప్రత్యేకంగా డయాబెటిక్ పేషంట్లకు మేలైన ఆహారంగా భావించబడుతుంది. "కాఫీ తాగడం మానేస్తున్నారా? ఒక్కసారిగా మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!" 2. రక్తం శుభ్రపరుస్తుంది గోధుమ గడ్డి జ్యూస్‌లో అధిక శాతం కలిగిన రక్తాన్ని శుభ్రం చేస్తుంది. ఇది రక్తంలో ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది, అందువల్ల రక్త ప్రవాహం మెరుగవుతుంది. మానసిక ఉల్లాసాన్ని మెరుగుపరచడంలో మరియు ఆందోళన, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే పోషకాలు మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. 3. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది ఈ జ్యూస్ ప్రోబయాటిక్స్ సమృద్ధిగా కలిగి ఉండి జీర్ణశక్తిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది పొట్టలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను పెంచి, ఆమ్లజనక సమస్యలు, గ్యాస్, మరియు కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. 4. రోగనిరోధక శక్తిని పెంచుతుంది గోధుమ గడ్డి జ్యూస్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తక్కువ చేసి, ఇన్ఫెక్షన్లకు ఎదుర్కొనే శక్తిని పెంచుతాయి. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. "కాకరకాయతో కలిపి ఈ ఆహారాలు అస్సలు తినొద్దు.. ఎంత డేంజరంటే?" 5. చర్మ ఆరోగ్యం కోసం గోధుమ గడ్డి జ్యూస్‌లో ఉండే పౌష్టికాలు చర్మానికి ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇది చర్మం మెరిసిపోవడానికి సహాయపడుతుంది. పింపుల్స్, మచ్చలు, మరియు ఇతర చర్మ సమస్యలను తగ్గిస్తుంది. జుట్టు రాలడాన్ని నిరోధిస్తుంది. 6. బరువు తగ్గడంలో సహాయపడుతుంది గోధుమ గడ్డి జ్యూస్ బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఇది మెటబాలిజం వేగాన్ని పెంచుతుంది, శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది, అదే సమయంలో ఫ్యాట్‌ను తొలగిస్తుంది.

మార్కెట్

ఇండ్ల రుణాల వడ్డీపై ఆదాయ పన్ను మినహాయించాలి.. కేంద్రానికి క్రెడాయ్ అప్పీల్..!

అపార్డబుల్ హౌసింగ్ అనే పదానికి నిర్వచనం సవరించాలని కేంద్రాన్ని ప్రముఖ రియాల్టీ డెవలపర్ల సంస్థ కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) కోరింది. రోజురోజుకు అపార్డబుల్ హౌసింగ్‌కు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో ఇండ్ల రుణాలపై వడ్డీ చెల్లింపులకు పన్ను పూర్తిగా మాఫీ చేయాలని కోరింది. ప్రస్తుతం ఆదాయం పన్ను చట్టం కింద ఇంటి రుణాలు తీసుకున్నవారు రుణాలపై రూ.2 లక్షల వడ్డీ చెల్లింపుపై ఆదాయం పన్ను మినహాయింపు లభిస్తుంది. కానీ మొత్తం వడ్డీ చెల్లింపునకు ఆదాయం పన్ను రాయితీ కల్పించాలని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ అభ్యర్థించారు. క్రెడాయ్ 25వ వార్షికోత్సవం సందర్భంగా రూ.45 లక్షల్లోపు అపార్డబుల్ హౌసింగ్ అన్న నిర్వచనాన్ని రూ.75-80 లక్షలకు సవరించాలని కోరారు. అలాగే రూ.75-80 లక్షల్లోపు విలువ గల నిర్మాణంలో ఉన్న ఇండ్ల నిర్మాణాలపై జీఎస్టీ ఒకశాతానికి పరిమితం చేయాలని అభ్యర్థించారు. ఇప్పుడు రూ.45 లక్షల్లోపు విలువ గల ఇండ్ల నిర్మాణంపై జీఎస్టీ ఒక్క శాతం ఉంది. రూ.45 లక్షలపై చిలుకు విలువ గల నిర్మాణంలోని ఇండ్లపై ఐదుశాతం జీఎస్టీ వర్తిస్తుంది. దీనిపై డెవలపర్లు ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ క్లయిమ్ చేసుకునేందుకు నిబంధనలు అనుమతించడం లేదు. 2017లో అపార్డబుల్ హౌసింగ్ అంటే రూ.45 లక్షల్లోపు విలువ గల ఇల్లు అని నిర్ణయించారు. కానీ 2017 నుంచి పెరిగిన వార్షిక ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్నా, ఈ పరిమితిని రూ.75-80 లక్షలకు పెంచాలని బొమన్ ఇరానీ కోరారు.

ఆకర్షణీయ సిబిల్ స్కోర్‌కు ఆరు సూత్రాలు

ఫైనాన్స్‌లో మూడంకెల క్రెడిట్ స్కోర్‌కు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. మన దేశంలో వ్యక్తులు, కంపెనీల రుణ పరపతిని వారివారి రుణ చరిత్రల ఆధారంగా మదింపు చేయడంలో సిబిల్ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ఇండియా) లిమిటెడ్) సమాచారాన్ని ప్రధానంగా రుణదాతలు (బ్యాంకులు, ఇతరత్రా ఆర్థిక సంస్థలు) విశ్వసిస్తున్నారు. 300 నుంచి 900 వరకు క్రెడిట్ స్కోర్లను సిబిల్ ఇస్తున్నది. రుణాలు, క్రెడిట్ కార్డులు తదితర రుణ సదుపాయాల కల్పనలో వ్యక్తులు, సంస్థల అర్హతను నిర్ధారించడంలో ఈ స్కోరే కీలకం. అధిక స్కోర్ రుణగ్రహీతల ఆర్థిక పరిపుష్టికి నిదర్శనంగా నిలుస్తుంది. దీంతో రుణాలు సులభంగా లభిస్తాయి. పైగా తక్కువ వడ్డీరేటుకే దొరుకుతాయి. అలాగే స్కోర్ తగ్గితే రుణ లభ్యత అవకాశాలు కూడా అంతంతమాత్రంగానే ఉంటాయి. వడ్డీరేట్లూ ఎక్కువగానే పడుతాయి. సిబిల్ స్కోర్ 750, అం తకన్నా ఎక్కువగా ఉంటే వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డులను విరివిగా అందుకోవచ్చు. ఒకవేళ స్కోర్ 685 కంటే తక్కువగా ఉంటే బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు రుణాలిచ్చేందుకు వెనుకాడుతాయి. కాబట్టి ఆకర్షణీయ సిబిల్ స్కోర్ కూడా ఆర్థిక లక్ష్యాల్లో ప్రధానమే.

స్కోర్ పెంపునకు మార్గాలు

సకాలంలో చెల్లింపులు

క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే అంశాల్లో సకాలంలో జరిపే చెల్లింపులు కీలకం. తీసుకున్న రుణాలను గడువులోగా చెల్లించడం, వాటి ఈఎంఐలను నిర్ణీత తేదీల్లో మిస్సవ్వకుండా చూసుకోవడం ముఖ్యం. పేమెంట్లలో ఆలస్యం క్రెడిట్ స్కోర్‌ను వేగంగా తగ్గించడమేగాక, డిఫాల్టర్ (ఎగవేతదారు లేదా మొండి బకాయి)గా మార్చే ప్రమాదమూ ఉన్నది. దీనివల్ల భవిష్యత్తులో రుణ సదుపాయాలను అందుకోవడం కష్టమవుతుంది. ముఖ్యంగా గృహ, వాహన రుణాలు పొందడం పెద్ద సమస్యగానే పరిణమిస్తుంది.

పరిమితంగా రుణాలు

రుణాలను పరిమితంగా తీసుకోవడమే ఉత్తమం. మనకున్న రుణ పరిమితిలో దాదాపు 30 శాతాన్ని మాత్రమే వినియోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే క్రెడిట్ స్కోర్ బాగుంటుందని చెప్తున్నారు. సామర్థ్యానికి మించి ఉండే రుణ భారం వల్ల ఇబ్బందులు తప్పవు. కనుక అత్యవసరమైతే తప్ప రుణాల జోలికి వెళ్లకుండా ఉండటమే తెలివైన పని. అంతేగాక కీలకమైన గృహ రుణాల వంటి వాటికి అర్హత అనేది ఉంటుంది. కాబట్టి ప్రతీ చిన్న అవసరానికి అప్పులు చేయకుండా ఉండాలి.

అప్పుల అన్వేషణ వద్దు

కొత్త రుణాల కోసం తరచూ అన్వేషించడం కూడా మన క్రెడిట్ స్కోర్‌ను రిస్కులో పడేస్తుంది. రుణాల కోసం ఎక్కువగా వాకబు చేయడం వల్ల మన ఆర్థిక పరిస్థితి బాగాలేదన్న సంకేతాలు క్రెడిట్ బ్యూరో సంస్థలకు వెళ్తాయి. దీనివల్ల మన క్రెడిట్ స్కోర్ తగ్గిపోతూ ఉంటుంది. కాబట్టి అవసరం ఉన్నా.. లేకున్నా.. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల వద్దకు వెళ్లి రుణాల కోసం ప్రయత్నించకండి. దానివల్ల రుణదాతలు మీ రుణ చరిత్రను పరిశీలిస్తూ ఉంటారు. పదేపదే ఈ పని జరిగితే అది మీకే నష్టం.

పొరపాట్లను సరిచేయాలి

క్రెడిట్ స్కోర్‌ను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలి. అప్పుడప్పుడు మనం తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినప్పటికీ ఆ సమాచారం క్రెడిట్ బ్యూరోకు ఉండదు. దానివల్ల మన క్రెడిట్ స్కోర్ పెరగకుండా ఉంటుంది. అలాంటప్పుడు రుణదాత (బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీ)లను సంప్రదిస్తే ఫలితం ఉంటుంది. ఇక ఇప్పుడు ఆన్‌లైన్‌లో చాలా ఏజెన్సీలు ఉచితంగానే మనకు క్రెడిట్ స్కోర్‌ను తెలియజేస్తున్నాయి. కనుక తరచూ మన స్కోర్‌ను చెక్ చేసుకోవడం ఉత్తమం.

గ్యారంటీలకు దూరంగా..

గ్యారంటీలకు దూరంగా ఉండాలి. మనలో చాలామంది స్నేహితులనో, బంధువులనో, తెలిసినవారు లేదా ఇరుగుపొరుగువారంటూ వారి రుణాలకు పూచికత్తు సంతకాలు చేస్తూ ఉంటాం. కానీ ఇదంత శ్రేయస్కరం కాదని ఆర్థిక నిపుణులు, బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి. ఒకవేళ వారు తీసుకున్న రుణాలను చెల్లించకపోతే ఆ రుణ భారం మీ మీద పడుతుంది. ఆ రిస్కు పెరిగితే ఆటోమేటిగ్గా మీ క్రెడిట్ స్కోర్ సైతం క్షీణిస్తూ పోతుందన్న విషయం మరువద్దు. అందుకే తప్పని పరిస్థితుల్లో తప్ప వీలైనంత వరకు గ్యారంటీలకు దూరంగా ఉండాలి.

సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు

సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు వ్యక్తుల క్రెడిట్ స్కోర్‌ను పెంచడంలో దోహదపడుతాయి. సాధారణ క్రెడిట్ కార్డుల మాదిరి కాకుండా ఈ సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు మీరు చేసే డిపాజిట్ల ఆధారంగా లభిస్తాయి. పరిమిత రుణ చరిత్ర ఉన్నవారు, క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నవారు వీటిని తీసుకొని మెరుగైన స్కోర్‌ను సాధించవచ్చు.

స్టాక్ మార్కెట్‌లో జోష్.. మళ్లీ 80వేలు దాటిన సెన్సెక్స్..

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు లాభాల్లో ముగిశాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో సూచీలు పుంజుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకుపైగా లాభాల్లో మొదలైంది. నిఫ్టీ సైతం 300 పాయింట్లకుపైగా లాభంతో ప్రారంభం కాగా.. చివరి వరకు అదే ఊపును కొనసాగించాయి. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 80,193.47 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 79,765.99 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 80,473.08 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 992.74 పాయింట్లపైగా 80,109.85 వద్ద ముగిసింది. నిఫ్టీ 314.65 పాయింట్ల లాభంతో 24,221.90 వద్ద స్థిరపడింది. దాదాపు 2,541 షేర్లు పురోగమించగా.. 1347 షేర్లు క్షీణించాయి. నిఫ్టీలో ఓఎన్‌జీసీ, బీపీసీఎల్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌బీఐ, ఎల్‌అండ్‌టీ టాప్ గెయినర్స్ నిలువగా.. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, బజాజ్ ఆటో, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.6 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు 2 శాతంపెరిగాయి. ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ, క్యాపిటల్ గూడ్స్, పీఎస్‌యూ బ్యాంక్‌లు 2-4 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఇక సోమవారం డాలర్‌కు రూపాయి 17 పైసలు పెరిగి 84.28 వద్ద ముగిసింది.

పిల్లల విద్య కోసం.. ఇలా పొదుపు చేసేద్దాం..

ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్లు

పిల్లల ఉన్నత విద్య వంటి దీర్ఘకాల లక్ష్యాల కోసం స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు సరైన నిర్ణయమనే చెప్పవచ్చు. మ్యూచువల్ ఫండ్లలో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్) ద్వారా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టవచ్చు.

హైబ్రిడ్ ఫండ్స్..

అటు ఈక్విటీల్లో, ఇటు డెట్ సాధనాల్లో పెట్టుబడులు పెడుతాయి. వీటిలో రిస్క్, రిటర్న్స్ అనేవి సమతూకంగా ఉంటాయి. వివిధ మ్యూచువల్ ఫండ్స్ పిల్లల విద్య కోసం రకరకాల పథకాలను ఆఫర్ చేస్తున్నాయి.

ఈక్విటీలు....

రుణ లేదా బంగారాల్లో పెట్టుబడులు పెడుతాయి. తక్కువ రాబడులను అందించినా.. సురక్షిత పెట్టుబడులుగా వీటిని చెప్పుకోవచ్చు. ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్స్‌తో పోల్చితే వీటిలో రిస్క్ ఉండదు. కచ్చితమైన రాబడులుంటాయి.

విద్యా రుణాలు

ట్యూషన్ ఫీజులు, రోజువారీ జీవన ఖర్చులు, ఇతరత్రా వ్యయాలను ఈ విద్యా రుణాలతో అధిగమించవచ్చు. పిల్లల విద్య పూర్తయిన తర్వాత తిరిగి చెల్లించేలా మారటోరియం పీరియడ్‌కు వీలుంటుంది. అంతేగాక పాత పన్ను విధానం కింద ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80ఈ ద్వారా రుణగ్రహీతలు పన్ను మినహాయింపులనూ అందుకోవచ్చు.

ఒడిదొడుకుల్లోనే పయనం.. ఈ వారం మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలివే

దేశీయ స్టాక్ మార్కెట్లలో తీవ్ర స్థాయిలో ఒడిదొడుకులు కొనసాగుతున్నాయి. గడిచిన నెల 15 రోజులుగా సూచీలు పడుతూలేస్తూనే పయనిస్తున్నాయి. దేశ, విదేశీ ప్రతికూలతల నడుమ మదుపరులు పెట్టుబడుల విషయంలో ఆచితూచి స్పందిస్తున్నారు. అయితే అమ్మకాలు.. లేదంటే కొనుగోళ్లకు పెద్దపీట వేస్తూ పోతున్నారు. ఈ క్రమంలోనే గత వారం సూచీలు పెద్ద ఎత్తున లాభాలను అందుకున్నాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,536.80 పాయింట్లు లేదా 1.98 శాతం ఎగిసి 79,117.11 వద్ద నిలిచింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 374.55 పాయింట్లు లేదా 1.59 శాతం ఎగబాకి 23,907.25 దగ్గర ముగిసింది. ఆ మునుపటి వారం ఇంతకన్నా ఎక్కువ నష్టాలపాలైన సంగతి విదితమే. ఇక ఈ వారం విషయానికొస్తే.. మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలు చాలానే ఉన్నాయి.

తీవ్రరూపం దాల్చుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అమెరికాలో అదానీపై కేసు, క్యూ2 జీడీపీ గణాంకాలు, విదేశీ మదుపరుల పెట్టుబడులు ప్రధానంగా చెప్పుకోవచ్చు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు కూడా ముఖ్యమే. దీంతో ఆటుపోట్లకు ఆస్కారం ఎక్కువగానే ఉన్నది. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,500 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,300 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,300-24,500 మధ్యకు వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేస్తారా?

ఒక కంపెనీ షేర్లను దాని ఈక్విటీలో పాల్గొని మదుపరులు కొనుగోలు చేయవచ్చు. లిస్టెడ్ కంపెనీలైతే వాటి షేర్లు స్టాక్ ఎక్సేంజీల్లో నమోదై ఉంటాయి. దీంతో ఎక్సేంజీల ద్వారా వాటిని కొనవచ్చు. ఇందుకు డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో కూడిన డీమ్యాట్ అకౌంట్, బ్యాంక్ అకౌంట్‌లు అవసరం. అలాగే షేర్ల క్రయవిక్రయాల కోసం బ్రోకర

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు

పెద్దపల్లి రూరల్ నవంబర్ 25 నినాదం న్యూస్: పట్టణంలోని అయ్యప్ప స్వామి కాంప్లెక్స్ వద్ద కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం జరిగాయి.ఈ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా ఎమ్మెల్యే విజయ రమణారావు ఎన్నికయ్యారు.పెద్దపల్లి జిల్లా ప్రెసిడెంట్ గా డి.ధర్మయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శంకర్,వైస్ ప్రెసిడెంట్ గా భూషణ వేణ రమేష్ గౌడ్,బేబీ శ్రీనివాస్,సెక్రటరీగా కరుణాకర్,జాయింట్ సెక్రెటరీ ఎం.డి.షఫీ సలహాదారుడిగా కిష్టయ్య వీరందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా డి. ధర్మయ్య మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు చదువుతోపాటు కబడ్డీ క్రీడ రంగంలో చురుగ్గా పాల్గొనేందుకు కబడ్డీ అసోసియేషన్ ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో బొంకూరి సురేందర్ సన్నీ,తాండ్ర శంకర్,భూషణ వేణ సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

-పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్

-అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉత్తర నక్షత్ర పూజ

సుల్తానాబాద్, నవంబర్ 25 (నినాదం న్యూస్):
అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభి క్షంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మ న్అంతటి అన్నయ్య గౌడ్ కోరారు.సోమవారం సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఉత్తర నక్షత్ర పూజా కార్యక్రమం అ య్యప్ప దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు కార్తీక్,రవీందర్,దత్తాత్రేయ,కార్తీక్ ఆచా ర్యుల సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్ హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ,అయ్యప్ప స్వామి ఉత్త ర నక్షత్ర పూజ యొక్క విశిష్టతను తెలుపుతూ దే వాలయంలో ప్రత్యేక నిర్వహిస్తున్నారని అన్నారు. అలాగే నిత్యాన్నదాన కార్య క్రమంలో స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వా మి దీవెనలు పొందాలని అన్నారు.దేవాలయ అభి వృద్ధిలో దాతలు,భక్తులు భాగస్వాములు కావాల ని కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత గౌరవాధ్యక్షులు శనిగరపు శంకరయ్య, మిట్టపల్లి మురళీధర్ గురుస్వామితో పాటు అయ్యప్ప మా లాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్య లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు పోటీలకు ఎంపికైన గట్టెపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు

-అభినందించిన హెచ్ఎం అన్నపూర్ణ

సుల్తానాబాద్,నవంబర్ 25 (నినాదం న్యూస్) :
రాష్ట్రస్థాయి క్రీడలకు పోటీ లకు గట్టెపల్లి ప్రభుత్వ పాఠ శాల విద్యార్థినీలు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం వి అన్నపూర్ణ తెలిపారు.పెద్దపల్లి జిల్లా అ థ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయిఅథ్లెటిక్స్ పోటీలలోసుల్తానాబాద్ మం డల గట్టేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి నిలు అత్యుత్తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.షాట్ పుట్ 12 సంవత్సరాల బా లికల విభాగంలో జి రమ్య ప్రథమ స్థానంలో నిలి చింది. జావలిన్ త్రో 12 సంవత్సరాల విభాగం లో జోయా నవాజ్ ప్రథమ స్థానంలో నిలువగా,హఫ్సా ఐమాన్ ద్వితీయ స్థానం నిలిచి గౌసియా తృతీ య స్థానంలో నిలిచారు.ఎంపికైన విద్యార్థినీలను పాఠశాల హెచ్ఎం అన్నపూర్ణ,పిడి ప్రణయ్,ఉపా ధ్యాయినీ,ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ళశారదగౌడ్ ను కలిసిన మోకుదెబ్బ నాయకులు

సుల్తానాబాద్, నవంబర్ 25 (నినాదం న్యూస్):
రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదాగౌడ్ ని సోమవారం హైద్రాబాద్ మహిళా కమిషన్ కా ర్యాలయంలో మోకు దెబ్బనాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గీతా కా ర్మిక కుటుంబంలో జన్మించి చైర్మన్ పదవి దక్కడం గౌడ జాతికి ఆదర్శనీయం అన్నారు.తను మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ సహాయ కా ర్యదర్శి ఇళ్ళందుల అంజి బాబు గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్,పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీని వాస్ గౌడ్,జాతీయ బీసీ సంక్షేమ శాఖ ఓదెల మం డల అధ్యక్షులు బండ నిఖిల్ యాదవ్ ,గూడెం మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లాస్వామి,అవుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదు

- **హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్):
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో రైతులకు చేసేది ఏమీ లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను కౌశిక్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎంతసేపు టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసింది అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, ప్రజల సంక్షేమ కోసం అభివృద్ధి కోసం నాడు ప్రభుత్వం తాపత్రయపడిందని గుర్తు చేశారు. అలాగే ఆస్తులు కూడా ఎన్నో నిర్మించిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఉపయోగం లేదు అని మంత్రి పేర్కొనడాన్ని కౌశిక్ ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకుంటే లక్షలాది ఎకరాలకు సాగునీరు ఎలా అందుతుందని ప్రశ్నించారు. 6 గ్యారంటీరా పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. మంత్రి పొన్నం తులం బంగారం, పింఛన్ల పెంపు వంటి వాటి ఊసు ఎందుకు ఎత్తడం లేదని ప్రశ్నించారు. ఏడాది కాంగ్రెస్ పార్టీ నిన్ను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు రాష్ట్రంలో ప్రజలు ప్రభుత్వంపై పోరాటం చేస్తుంటే మంత్రికి కనిపించడం లేదా? అని అన్నారు. అందరూ రైతులకు రుణమాఫీ కాలేదని కొందరికి మాత్రమే జరిగిందని, దీనిపై గతంలో మంత్రి హరీష్ రావు కూడా సవాల్ చేశారని గుర్తు చేశారు. ఆరోగ్యానికి లో పేర్కొన్న రైతు భరోసా ఇక్కడికి పోయిందని ప్రశ్నించారు. యాసంగిలో నీరందక వేలాది ఎకరాల్లో పంటలు నిండిపోయిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కెసిఆర్ హయాంలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి గింజలు కొనుగోలు చేశారని, కరోనా కష్టకాలంలోనూ ధాన్యం కొనుగోలు చేశారని గుర్తు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఎకరంలో కూడా పంట ఎండి పోలేదని 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చారని అన్నారు. రైతులను కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితిని, వ్యవసాయం పరిస్థితిని మార్చింది కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ వల్లే నేడు వ్యవసాయ భూముల ధరలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. శ్రీరామ్ సాగర్ ద్వారా గతంలో ఎప్పుడు నీళ్లు వస్తాయో ఎప్పుడు రావో తెలియని పరిస్థితి ఉండేదని, కానీ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రైతులు 3 పంటలు కూడా కొన్నిచోట్ల పండించారని అన్నారు. సాగునీటికి తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసిన ఘనత విఆర్ఎస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పోయింది అన్న బాధ పొన్నంకు కలుగుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పదేళ్లు ప్రతిపక్షంగా లేదా? కేవలం అబద్దాలతోనే కదా అధికారంలోకి వచ్చారు అని మండిపడ్డారు. ఇక కాంగ్రెస్ అబద్దాలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఆయన అన్నారు. ఇకనైనా మంత్రి పొన్నం తప్పుడు ఆరోపణలు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పాలనకు సమాధి కట్టేందుకు రైతులంతా వెహికలతో ఎదురుచూస్తున్నారని కౌశిక్ అన్నారు.

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల

మంథని టౌన్ నవంబర్ 25 (నినాదం న్యూస్):
వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సూపర్వైజర్లు, సెంటర్ ఇన్చార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లతో సోమవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎఫ్ఎక్యూ నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం, ట్రాన్స్పోర్టు, తదితర వివరాలను సెంటర్ ఇన్చార్జీలు ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని అన్నారు. అంతేగాకుండా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపిఎంఎస్ లో నమోదు చేసి వెంటనే ట్రక్ షీట్ జనరేట్ చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకే వరి ధాన్యం పంపించాలని అన్నారు. కేంద్రాలకు కావాల్సిన గన్నీ సంచులు, మిల్లు అలాట్మెంట్లు కొనుగోళ్లకు అనుగుణంగా సమకూర్చుకోవాలని అన్నారు..వర్ష సూచన ఉన్నందున రైతులను అప్రమత్తం చేయడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు చేసిన సన్న వడ్లు, దొడ్డు వడ్లను ఒకే లారీలో కాకుండా వేర్వేరుగా మిల్లులకు తరలించాలని సూచించారు. సన్న వడ్లకు ఏఈఓల సర్టిఫికేషన్ తప్పనిసరి అన్నారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ జిల్లా సహకార అధికారి శ్రీమాలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆ తదుపరి శ్రీరాంనగర్, పుట్టపాక వరి ధాన్యం కేంద్రాలను జిల్లా సహకార అధికారి శ్రీమాల తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ఏడిఎ అంజలి, సహకార శాఖ సూపరింటెండెంట్ మోరె శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి. నరేష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ప్యాడీ సూపర్వైజర్లు, సెంటర్ ఇన్చార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలతో మెరుగైన సంబంధాలు కలిగి ఉండాలి

- **పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్**
- **పోత్కపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ నిర్వహించిన సిపి**

సుల్తానాబాద్, నవంబర్ 25 (నినాదం న్యూస్):
ప్రజలతో మెరుగైన సంబంధాలు కలిగి ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీ ఎస్ పోలీసులకు సూచించారు. సోమవారం పెద్ద పల్లి సబ్ డివిజన్ పరిధి లోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీ నివాస్ ఐపిఎస్(ఐజి) పెద్ద పల్లి డీసీపీ చేతన ఐ పిఎస్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బా ధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందిం చి విచా రణ చేపట్టి బాధితులు కు న్యాయం జరి గే విధంగాచూడాలి అన్నారు.అనంతరం రికార్డ్స్, పోలీస్ అధికా రులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు,పని తీరు అని అడిగి తెలుసుకు న్నారు.బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమ యం లో రౌడీ షీటర్స్ కేడి లు,డిసి లు,సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్కను తప్ప నిసరిగా తనిఖీ చేయాలన్నారు.గంజాయి మత్తు పదార్థాల సరఫరా,విక్రయం,అక్రమ రవాణా,సేవిం చడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. పో లీస్ స్టేషన్ పరిధి లో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వ హించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదు లు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లా డి పరిష్కరించాలని పేర్కొన్నారు.గంజాయి,మ త్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటి పై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్ప డే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చ ర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు .ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ ,సుల్తా నాబాద్ సీఐ సుబ్బారెడ్డి,ఎస్ఐ అశోక్ రెడ్డి ఉన్నా రు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

-గోదావరిఖని ఏసీపి మడత రమేష్

మంథని నవంబర్ 25 (నినాదం న్యూస్):
విద్యార్థులకు క్రమశిక్షణతో మెలగాలని విద్యతోనే ఏదైనా సాధ్యం అవుతుందని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలిపారు. మంగళవారం ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు గంజాయి, మత్తుపదార్థాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిందన్నారు. ప్రతి నిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, యువత ఫోన్ లో ఫేస్ బుక్ కు ఇంటర్నెట్ కు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్ , సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలన్నారు.యువత చేడు వ్యసనాలకు అలవాటు పడి బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకోవడం జరుగుతుందని విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఎదగాలని తల్లితండ్రుల ఆశలు నెరవేర్చి, అధ్యాపకులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.హాస్టల్ లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలను గదులను పరిశీలించారు. హాస్టల్ పరిసర ప్రాంతంలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడంతో వెంటనే బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో హాస్టల్ పరిసరాలను శుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో మంథని సీఐ రాజు, ముత్తారం ఎస్ఐ నరేష్, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు బాసటగా నిలుస్తున్న గోదావరి అర్బన్ బ్యాంకు

మంథని నవంబర్ 25 (నినాదం న్యూస్):
మంథని పట్టణంలోని గోదావరి అర్బన్ బ్యాంక్ మంథని శాఖ చిరు వ్యాపారానికి బాసటగా నిలుస్తూ సమాజ సేవలో తమవంతు భాధ్యతగా మహిళకి ఎండకి వానకి ఉపయోగపడేలా గొడుగు అందించి వారు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కోరవేణ రమేష్ సిబ్బంది కొత్త గణేష్,జంజర్ల శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు నర్సింహరావు సల్పాల మల్లేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైన వాల్మీకి నందిని స్కూల్ విద్యార్థులు

కరీంనగర్, నవంబర్ 25(నినాదం న్యూస్):
అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్ కు సెలెక్ట్ అయిన వాల్మీకి నందిని హై స్కూల్ విద్యార్థులు టీ 10 టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ కు కరీంనగర్ కు చెందిన వాల్మీకి నందిని హైస్కూల్ నుండి నగవత్ అన్వేష్ నాయక్, ఆల్ రౌండర్ గా మలోత్ రాజేష్ నాయక్,బ్యాట్స్ మాన్ గా బుక్య అజయ్ నాయక్,కిపర్ గా గూగులోత్ ఆకాష్ నాయక్,బౌలర్ గా గూగులోత్ సంజయ్ నాయక్, బ్యాట్స్ మెన్ గా సెలెక్ట్ కావడం జరిగింది దీనికి సంబంధించిన మ్యాచులు లక్నోలో జనవరి 7 నుండి 10 వరకు జరగనున్నాయి.ఇందులో సెలెక్ట్ అయిన విద్యార్థులను వాల్మీకి నదిని హై స్కూల్ కారెస్పాండెంట్ యాదగిరి శేఖర్ రావు,లావణ్య పిఈటీ ,స్థానిక కౌన్సిలర్ అభినందించారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు హరి ప్రసాద్

కరీంనగర్, నవంబర్ 25(నినాదం న్యూస్):
హైదరాబాద్ లో యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, ఈ సందర్భంగా ఎం ఎల్ సి కవిత మాట్లాడారు. యునైటెడ్ ఫ్రంట్ ఎదుగుదలకు పూలె ఆశయాలను కొనసాగించాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొట్టం మహేష్, పోన్నం అనీల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

డిసెంబర్ 4న పెద్దపల్లికి సీఎం రేవంత్ రెడ్డి రాక

-విజయోత్సవ సభకు స్థలాలు పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 25(నినాదం న్యూస్):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పెద్దపల్లి కి రానున్నారు. నిరుద్యోగ యువతతో నిర్వహించే విజయోత్సవ సభలో పాల్గొంటారు. కాగా సభ నిర్వహణ కోసం అనువైన స్థలం ఎంపిక కోసం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవం వేడుకలను డిసెంబర్ 1నుంచి డిసెంబర్ 9 వరకు పండగ వాతావరణం లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని చెప్పారు. గ్రూప్ 4, ఇతర పోటీ పరీక్షలోఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పాలోనే సభకు అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తున్నామన్నారు. జిల్లాలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పెద్ద కల్వలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్ లున్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కమలాపూర్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు
- కీ.శే. తుమ్మేటి సమ్మిరెడ్డి కృషితోనే మార్కెట్ నిర్మాణం
- రైతులకు వ్యాపారులకు వారధిలా పాలకవర్గం పనిచేయాలి
- డైనమిక్ యువ నాయకుడు వొడితల ప్రణవ్
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
- అట్టహాసంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్): రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, కమలాపూర్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన తౌటం ఝాన్సీ రాణి రవీందర్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య డైరెక్టర్లకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ దివంగత నేత తుమ్మేటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన జమ్మికుంట చైర్మన్గా పనిచేస్తూ కమలాపూర్ మార్కెట్ కు వైస్ చైర్మన్ ను అప్పుడు నియమించారని అప్పటినుండి కమలాపూర్ మార్కెట్ కమిటీ ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. నేడు తుమ్మేటి సమ్మిరెడ్డి మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని రైతుల సంక్షేమం మహిళల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రైతుకు గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో అన్ని అమలు చేస్తున్నామని ముఖ్యంగా రైతులకు రైతు భరోసా త్వరలోనే అందిస్తామని సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ అకౌంట్లో జమ చేశామని ఆయన తెలిపారు. రైతు భరోసా అందరికీ వస్తుందని కొండలు గుట్టలు ప్లాట్లకు కాకుండా నిజమైన రైతులకు ఇవ్వాలని సబ్ కమిటీ వేయడం జరిగిందని ఆయన తెలిపారు. సబ్ కమిటీ నివేదిక రాగానే రైతు భరోసా అందిస్తామని 2 లక్షల రైతు రుణమాఫీ చేశామని రానివారికి కుటుంబ నిర్ధారణ జరుగు తుందని ఆయన తెలిపారు. రెండు లక్షల పైన ఉన్నవారికి పైన డబ్బులు కట్టితే రెండు లక్షల వరకు రుణ మాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. రైతు సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని గురుకుల పాఠశాలలో 40% చార్జీలు పెంచామని రైతులకు ఎక్కడ కరెంటు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటు న్నామని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఒకటో తారీకు జీతాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో డైనమిక్ లీడర్ యువ నాయకుడు ప్రణవ్ మీకు అందుబాటులో ఉంటున్నాడని ఏ సమస్య వచ్చినా ఆయన దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రి సూచించారు. పాలకవర్గం రైతులకు వ్యాపా రులకు మధ్య వారధి ల పనిచేయాలని రైతు సంక్షేమం కోసం పాలకవర్గ కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచా ర్జ్ వొడితల ప్రణవ్ పలువురు కాంగ్రెస్ నేతలు రైతులు కార్మికులు మహిళ నేతలు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు వేగవంతంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల, నవంబర్ 25(నినాదం న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, గౌతమ్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తు దారుని సమస్యపై వచ్చే అర్జీలను ఆయా సంబంధిత శాఖల అదికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకుని అర్జీ దారునికి తెలియజేయాలని అన్నారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు

కలెక్టర్ బి. ఎస్ లత, రెవెన్యూ అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి , జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవోలు, మధు సుధన్, ఎన్. శ్రీనివాస్, జివాకర్ , కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, డిఆర్డిఏ రఘు వరణ్ వివిధ సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాన్ని అమలు చేయిండి

కేంద్రమంత్రికి ఆశా వర్కర్ల వినతి : రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి సంజయ్

కరీంనగర్, నవంబర్ 25(నినాదం న్యూస్): తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల(ఆశా) న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రబియా బేగం, దోసపాటి సరితతోపాటు పలువురు నాయకులు బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గత 18 ఏళ్లుగా ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్తలుగా పనిచేస్తూ శిశు మరణాలను తగ్గించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నామని, ప్రభుత్వ పథకాలు అమలు, సర్వే కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ కనీస వేతనం అమలుకాక, ఉద్యోగ భద్రత లేక చాలీచాలనీ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు కూడా లేకపోవడంతో అనారోగ్యం పాలైతే ఆసుపత్రి చికిత్స చేయించుకునేందుకు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. తమ సేవలను రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్లి నెలసరి వేతనం రూ.18 వేలుగా నిర్ణయించి అమలయ్యేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరారు. అట్లాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇప్పించాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతినెలా 4 సెలవులు ఇవ్వాలని కోరారు. లెప్రసీ, టీబీ కార్యక్రమాలు నిర్వహిస్తే తగిన డబ్బులు చెల్లించేలా సర్క్యులర్

ఇప్పించాలని వేడుకున్నారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఆశా వర్కర్ల డిమాండ్లు న్యాయమైనవేనని పేర్కొన్నారు. కనీస వేతనం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్లి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు.

సహకార రంగంలో కేడిసిసి బ్యాంక్‌కు దక్కిన

అరుదైన గౌరవం

- 9 సంవత్సరాలలో 8సార్లు ఉత్తమ బ్యాంకుగా ఎన్నిక
- సహకార బ్యాంకు సేవలు అద్భుతం
- పాలకవర్గాన్ని అభినందించిన చండీఘర్ గవర్నర్

జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గ సభ్యులు చండీఘర్ రాజ్ భవన్ లో హర్యానా గవర్నర్ తెలంగాణ రాష్ట్ర వాస్తవ్యులు బండారు దత్తాత్రేయని మర్యాద పూర్వకంగా కలసి దేశవ్యాప్తంగా ఉన్న సహకార బ్యాంకులలో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కు గత 9 సంవత్సరాలలో 8సార్లు అత్యున్నతమైన ఉత్తమ బ్యాంక్ అవార్డు వచ్చిన విషయాన్ని తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలంగాణకు ఈ గౌరవాన్ని తీసుకువచ్చిన బ్యాంకు అధ్యక్షులు కొండూరు రవీందర్ రావుని, వైస్ చైర్మన్ పింగిలి రమేష్ బ్యాంక్ సీఈవో సత్యనారాయణ రావుని పాలకవర్గ సభ్యులందరినీ అభినందించడం జరిగింది.తదుపరి సభ్యులం దరికి అల్పాహార విందు ఏర్పాటు చేసి గవర్నర్ స్వయంగా వారందరితో కలసి కూర్చుని తిన్నారు. తర్వాత ప్రతి సభ్యుడిని వ్యక్తిగతంగా శాలువాతో సత్కరించి మెమెంటోలను అందించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ, సహకార రంగంలో కరీంనగర్ కేడీసీసీ బ్యాంక్ అందిస్తున్న సేవలు అద్భుతమని ఈ బ్యాంకు కు ఎనిమిది సార్లు అవార్డు వచ్చే విధంగా కష్టపడి పని చేసిన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలంగాణ పేరును దేశ నలుమూలల వినిపించే విధంగా సహకార బ్యాంకు చేస్తున్న కృషిని ఆయన భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పని చేస్తూ బ్యాంకుకు మరింత మంచి పేరు తీసుకురా వాలని ఆయన అనంతరం కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ మాట్లాడుతూ, అందరి సహకారంతోనే బ్యాంకు మొదటి స్థానంలో నిలవడం జరిగిందని బ్యాంకు అభివృద్ధికి సహకరించిన సిబ్బందికి పాలకవర్గానికి డైరెక్టర్లకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఉచ్చిడి మోహన్ రెడ్డి ముప్పాల రాంచందర్ రావు, సింగిరెడ్డి స్వామి రెడ్డి, నరేష్ రెడ్డి, రవీందర్ గౌడ్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, రమేష్ రెడ్డి కమలాకర్ తిరుపతి రెడ్డి,కోటి సాగర్, గోపాలరావు,సి ఏ రమేష్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ హనుమంతరావు పాల్గొన్నారు.

హిందీలో ఎన్‌టీఆర్‌కు రెండో సినిమా

జూనియర్ ఎన్టీఆర్ యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్ వార్ 2తో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా ఈ సినిమా విడుదల కాకముందే తారక్ మరో హిందీ సినిమాకు సంతకం చేశాడన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం యశ్ రాజ్ ఫిలిమ్స్‌తో తారక్ మరో భారీ సినిమా కోసం చర్చలు జరుపుతున్నాడని బీటౌన్ సర్కిల్‌లో ఓ వార్త హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథ తారక్‌కు నచ్చిందట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే 2025 చివరలో ఈ సినిమా లాంచ్ కాబోతుందట. ప్రస్తుతానికి ఆ డైరెక్టర్ ఎవరనేది సస్పెన్స్ నెలకొంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ తరచూ స్టార్ యాక్టర్లలో మూడు సినిమాల ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిసిందే. మరి ఎన్టీఆర్ కూడా ఇలాంటి అగ్రిమెంట్‌కు సంతకం ఏమైనా చేశాడా..? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఏదేమైనా తారక్ త్వరలో హిందీలో రెండో సినిమాకు సైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడన్నది మాత్రం నిజమేనని తాజా వార్తలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఆర్ఆర్ఆర్‌తో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకున్న తారక్ ఇక హిందీలో కూడా తన సత్తా చూపించాలని డిసైడ్ అయినట్టు తాజా న్యూస్ హింట్ ఇచ్చేస్తుంది.

నేనంటే తనకు అస్సలు పడదు : అషికా రంగనాథ్

అందం, అభినయ సామర్థ్యం రెండూ దండిగా ఉన్న కథానాయిక అషికా రంగనాథ్. కలిసొచ్చే అదృష్టం కోసం కళ్లలో దీపాలు పెట్టుకొని మరీ ఎదురు చూస్తున్నది ఈ కన్నడ కస్తూరి. సిద్ధార్థ్‌కి జోడీగా ఈ అందాలభామ నటించిన 'మిస్ యు' సినిమా ఈ నెల 29న విడుదల కానుంది. ఎన్.రాజ శేఖర్ దర్శకత్వంలో సామ్యూల్ నిర్మించిన ఈ చిత్రంపై అషికా ఎంతో ఆశ పెట్టుకున్నది. ఇటీవల ఈ సినిమా గురించి తను మాట్లాడుతూ 'ఇందులో నా పేరు సుబ్బులక్ష్మి. సిద్ధార్థ్ పేరు వాసుదేవ్. నేనంటే తనకు అస్సలు పడదు. కానీ.. అనుకోకుండా నా ప్రేమలో పడిపోతాడు. కారణం ఏంటో తెర పైనే చూడాలి.' అంటూ చెప్పుకొచ్చింది అషికా రంగనాథ్. ఇంకా మాట్లాడుతూ 'నేను ఎలాంటి పాత్రలనైతే ఇష్టపడతానో.. అలాంటి పాత్ర సుబ్బులక్ష్మి. తను ఇన్నోసెంట్. పక్కా ట్రెడిషనల్. ఓ విధంగా ఇది సుబ్బులక్ష్మి కథే. ఇంతటి మంచి పాత్ర ఇచ్చిన దర్శకుడు రాజశేఖర్‌కీ, హీరో సిద్ధార్థ్‌కీ థ్యాంక్స్ చెప్పుకుంటున్నా' అని తెలిపింది అషికా.

అతడెవరో అందరికీ తెలుసు..

టాలీవుడ్‌లో మోస్ట్ క్రేజీయెస్ట్ కాంబోలో టాప్‌లో ఉంటుంది విజయ్ దేవరకొండ -రష్మిక మందన్నా. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ఈ ఇద్దరు ఆఫ్ స్క్రీన్‌లో కూడా సూపర్ బాండింగ్ మెయింటైన్ చేస్తుంటారని తెలిసిందే. ఎప్పటిక ప్పుడు కలిసి కనిపిస్తూ నెట్టింట హాట్ టాపిక్‌గా నిలుస్తుంటారు. ఈ ఇద్దరు రిలేషన్‌షిప్‌లో ఉన్నారని చాలా కాలంగా నెట్టింట చర్చ నడుస్తుంది. అయితే దీనిపై మాత్రం అటు రష్మికకానీ, ఇటు విజయ్ దేవరకొండ కానీ సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ వస్తు న్నారు. అభిమానుల్లో నెలకొన్న డైలామాకు రష్మిక మందన్నా చెక్ పెట్టేసింది. చెన్నైలో జరిగిన పుష్ప 2 వేడుకలో తన రిలే షన్ షిప్ స్టేటస్‌పై ఓపెన్ అయిపోయింది కన్నడ సోయగం. మీకు ఇష్టమైన వ్యక్తి ఎవరు..? అతడు ఇండస్ట్రీ చెందిన వాడేనా..? అని యాంకర్ అని అడిగిన ప్రశ్నకు స్పంది స్తూ.. అతడెవరో అందరికీ తెలుసునని చెప్పింది. రష్మిక సమాధానంతో ఆడిటోరియం అంతా అరుపులు, కేకలతో దద్దరిల్లిపోయింది. విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌షి ప్‌పై చాలా కాలంగా నెలకొన్న సస్పెన్స్‌కు తాజా కామెంట్స్‌తో ఫుల్ స్టాప్ పెట్టేసింది రష్మికమందన్నా. మరోవైపు ఇటీవలే తాను డేటింగ్‌లో ఉన్నానని, ఇప్పుడు తన వయస్సు 35 ఏండ్లు. ఇంకా సింగిల్‌గా ఉండమంటారా..? అందరం ఏదో ఒకటైంలో పెళ్లి చేసుకోవాల్సిందే..అంటూ రిలేషన్‌షిప్ గురించి హింట్ ఇచ్చేశాడు విజయ్ దేవరకొండ. ఈ లెక్కన త్వరలోనే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా పెండ్లిపై క్లారిటీ వచ్చే అవకాశాలు లేకపోలేదంటున్నారు సినీ జనాలు.

భక్తకన్నప్ప రిలీజ్ అప్పుడే...?

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఆయా పాత్రలకు సంబంధించిన లుక్స్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. లార్డ్ శివ అపర భక్తుడు కన్నప్ప చిత్రాన్ని 2025 ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రభాస్-మారుతి కాంబినేషన్‌లో వస్తోన్న రాజాసాబ్ ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ లెక్కన ఏప్రిల్‌లో రెండు సినిమాల మధ్య పోరు ఎలా ఉంటుందనేది ఆసక్తిగా మారింది. కన్నప్పలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

వర్మ ఫోన్ స్విచ్ఛాఫ్

ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది. ముందుగా ఈ కేసులో నవంబర్ 19 (మంగళవారం)న విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపినప్పటికీ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించిన మేరకు నేడు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. రాలేనంటూ లాయర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాడు వర్మ. దీంతో రంగంలోకి దిగిన ఒంగోలు పోలీసులు హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి వెళ్లారు. అయితే వర్మ అక్కడ లేకపో వడంతో పోలీసులు గాలింపు చేపడుతున్నారు. వర్మ ఫోన్ స్విచాఫ్ అని వస్తుందని తెలుస్తోంది. వర్మ తాను కోయంబత్తూరులో ఉన్నట్టు ట్వీట్ చేయగా.. మరోవైపు సోషల్ మీడియాలో అకౌంట్ హ్యాండిల్స్ మాత్రం హైదరాబాద్‌లోనే చూపిస్తున్నాయట. వర్మకు ఓ ప్రముఖ నటుడు తన ఫాంహౌజ్‌లో ఆశ్రయం ఇచ్చినట్టుగా వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ మేరకు శంషాబాద్, షాద్ నగర్ దగ్గర రెండు ఫాంహౌజ్‌లపై ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో వర్మ ఇంతకీ ఎక్కడున్నారో మరి అంటూ నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.

సినిమా నినాదం

లేట్ విషయంలో నేనేం చేయలేను : దేవీశ్రీ ప్రసాద్

సినీ ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్స్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. కొన్ని కాంబోల్లో సినిమా వస్తుందంటే చాలు బాక్సాఫీస్ రికార్డుల గురించే అంతటా చర్చ నడుస్తుంటుంది. అలాంటి జాబితాలో టాప్‌లో ఉంటుంది మైత్రీ మూవీ మేకర్స్-సుకుమార్-దేవీ శ్రీ ప్రసాద్ కాంబినేషన్. ఈ ముగ్గురి కాంపౌండ్ నుంచి వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే పుష్ప 2 ది రూల్ సినిమా విషయంలో మాత్రం వీరి మధ్య మనస్పర్థలు వచ్చాయని టాక్ నెట్టింట వినిపిస్తూనే ఉంది. దీనిక్కారణం ఈ సారి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలో డీఎస్పీతోపాటు మరికొందరు సంగీత దర్శకులకు ఇవ్వడమనేది అంతటా నడుస్తున్న చర్చ. ఈ విషయం నిజమేనని పుష్ప 2 ది రూల్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో మరోసారి తేలిపోయింది. ఈవెంట్‌కు దేవి శ్రీ ప్రసాద్ కాస్త ఆలస్యంగా వచ్చాడు. ఈ విషయాన్ని నిర్మాతల్లో ఒకరైన నవీన్ యేర్నేని డీఎస్పీని అడిగారు. దీంతో స్టేజ్‌పైనే తన సహనాన్ని నవ్వుతూ బయటపెట్టేశాడు దేవీ శ్రీ ప్రసాద్. పాటలు లేటని, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లేటని తనను అంటూనే ఉంటారని,. ఇప్పుడు కూడా ఫంక్షన్‌కు ఆలస్యంగా వచ్చానని ఫీలయ్యారని, ఈ విషయంలో తననేం చేయమంటారని తనదైన స్టైల్‌లో చురకలంటించాడు డీఎస్పీ. ఎవరూ క్రెడిట్ ఇవ్వరని, తీసుకోవాల్సిందేనని, అది పేమెంట్ అయినా, స్క్రీన్‌పై క్రెడిట్ అయినా తప్పదన్నాడు దేవీ శ్రీ ప్రసాద్. టైంకు పాట ఇవ్వలేదు.. టైంకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇవ్వలేదు. టైంకు ప్రోగ్రామ్ రాలేదని ఎక్కువ కంప్లైట్స్ చేస్తూ ఉన్నాయి. మీకు నా మీద ప్రేమ ఉంది. ఆ ప్రేమ ఉన్నప్పుడు కంప్లైంట్స్ కూడా ఉంటాయన్నాడు డీఎస్పీ. పుష్ప 2 డిసెంబర్ 5న విడుదలవుతున్న నేపథ్యంలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పూర్తి కాలేదని.. సుకుమార్ అండ్ టీం అదనంగా ఎస్ థమన్, అజనీష్ లోక్‌నాథ్, శ్యామ్ సీఎస్‌ను తీసుకోవడం డీఎస్పీకి నచ్చలేదని నెటిజన్లు, మూవీ లవర్స్ చర్చించుకుంటున్నారు. మరి సినిమా విడుదల నేపథ్యంలో ఎలాంటి ప్రభావం పడకుండా డీఎస్పీ, నిర్మాతలు రాజీకి వస్తారా..? అనేది చూడాలి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741